ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

సంధ్య థియేటర్ ఘటనలో మరో ఇద్దరు విడుదల 3లో
రాజ్యాంగాన్ని విమర్శించిన సావర్కర్: రాహుల్ గాంధీ 5లో

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 317 పేజీలు: 8+16 వెల: 8.00

## మన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం



### 75 సవరణలు తెచ్చిన కుటుంబ పార్టీ కాంగ్రెస్: లోక్‌సభ ప్రత్యేక చర్చలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశానికి కాంగ్రెస్‌చేసిన నష్టం అంతా ఇంతాకాదని, మాటల్లో చెప్పలేమని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోడీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఇవి దేశం గర్వపడే లక్షణాలని అన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగాప్రయత్నించిందని విమర్శలుచేసారు. దేశాభివృద్ధిలో మహిళలపాత్ర ఎంచలేమని దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారన్నారు. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని, దేశం అభివృద్ధిచెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని, ఈ దేశాన్ని వికసిత్‌భారత్‌గా మార్చాలని, ప్రజలమధ్య ఐకమత్యం, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నదని భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్పవిధానమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత స్వార్థ పరులవల్ల అనేక కష్టాలుపడ్డామని బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారన్నారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు మరికొందరు విషబీజాలు వేసారని ప్రధాని ధ్వజమెత్తారు. వలస కార్మికుల కోసమే ఏ ప్రాంతంలో వారున్నా వారికి రేషన్ >>2

## రాష్ట్రంలో 400 జిసిసి సెంటర్లు

### - మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెం బరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న రోజుల్లో 400 గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల (జిసిసి)ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 220కిపైగా జిసిసిలు ఉండగా సమీప భవిష్యత్తులో వీటిని 400లకు పెంచడం ద్వారా బెంగుళూరును అధిగమించా లని సంకల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాత ఐటి, ఇంజినీరింగ్ సొల్యూ షన్స్ సంస్థ టెక్‌వేర్ హైదరాబాద్‌లోని తమ కంపెనీ విస్తరణ ప్రణాళికలో భాగంగా ఫైనా న్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటుచేసిన అత్యాధునిక గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్(జిడిసి)ను శనివారం మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిజిటల్ రంగంలో సాధికారత సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఇది ఎంతగానో దోహద పడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అంతే కాకుండా నూతన కంపెనీలను ఆకర్షించేందుకు, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిం చేందుకు తోడ్పాటునందిస్తుందన్నారు. >>2

## అన్ని గురుకులాల్లో ఒకే మెనూ

### ఆ పాఠశాలల ప్రతిష్ట తిరిగి తీసుకొద్దాం

### మెస్ ఛార్జీలు 40, కాస్మొటిక్ 200 శాతం పెంచాం

### వారంలో 3 రోజులు కలెక్టర్లు స్కూలు పిల్లలతో భోజనం చేయాలి

### దేశం గర్వించేలా విద్యార్థులకు క్రీడా శిక్షణ

### చిల్కూరు పాఠశాల ఏకరూప భోజన కార్యక్రమంలో సిఎం రేవంత్



శనివారం చిల్కూరు గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**మొయినాబాద్, డిసెంబరు14, ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలలు కోల్పోయిన ప్రతిష్ఠతను తిరిగి తీసుకొద్దామని, తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పూర్తిగా మార్పులు జరుగాల్సిన అవసరం ఉందన్నారు. గత 16ఏళ్ళుగా ఒకే మెస్‌చార్జీలు ఉన్నాయని, గత ప్రభుత్వాలు రాష్ట్రంలో విద్యావ్యవస్దను మార్చేందుకు ప్రయత్నించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2008 నుండి ఏ మాత్రం విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగనే పూర్తిగా మంత్రులతో సమావేశాలు ఏర్పాటుచేసి ఉన్నత అధికారులను పిలిచి ప్రత్యేకంగా చర్చించి ప్రభుత్వ బడుల విద్యార్థుల మెస్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 వందలశాతం పెంచామని, రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో గల సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో జరిగిన ఏకరూప భోజన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅన్నారు. చిల్కూర్ గురుకుల పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఏకభోజన పట్టిక కార్యాక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు, చిల్కూర్ గురుకులవిద్యార్థులు ముఖ్యమంత్రి ముందు తబల, మృదంగాలను కళలను ప్రదర్శించారు. విద్యార్థులు ఐఐటీల్లో ఇతర రంగాల్లో సీట్లు సాధించిన విద్యార్థులను ఆయన ల్యాబాటప్‌లను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ బడుల్లో బీసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ గురుకులాల్లో ఇక ఏకరూప భోజనపట్టిక ఉంటుందని, విద్యార్థులకు మంచి పోషక విలువలున్న ఆహారం అందించి, మంచి విద్యను అందించాలనే ఆకాంక్షతో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్దలో ఇంకా చాల మార్పులు చేయాలని, ఇది ఆరంభం మాత్రమే అని అన్నారు, >>2

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే ఆరంభం

### నిరుపేదలకు ప్రాధాన్యం

### 31తో పూర్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు14:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే మొదలైంది. శనివారం నుంచి మొదలైన ఈ సర్వే, డిసెంబరు 31 వరకు జరగనుంది. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్లు అందుకు సంబంధించి మార్గ దర్శకాలను జారీ చేశారు. రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయనున్నారు. ముఖ్యంగా ప్రతీ 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ఉండనున్నారు. పట్టణాల్లో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్ ఉంటారు. అదే గ్రామాల్లో అయితే గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది వివరాలు సేకరించనున్నారు. ఒకరోజు ముందుగానే సర్వేగురించి గ్రామాలు, వార్డులకు సమాచారం ఇచ్చారు. దీనికి సంబంధించి పత్రాలను >>2

## ముఖ్యమంత్రితో పివి సింధు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు14:** భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు తన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న సింధు... తన వివాహానికి రావాల్సిందిగా సిఎం రేవంత్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వానపత్రిక అందించారు. ఈ సందర్భంగా సింధుకు సిఎం అభినందనలు తెలిపారు. వీరి వివాహం ఈనెల 22న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లోని ప్యాలెస్‌లో జరగనుండగా, ఆ తర్వాత 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. కాగా, శనివారం కుటుంబ సభ్యుల నడుమ ఎంగేజ్‌మెంట్ నిర్వహించారు.

## రాజకీయ, అధికార నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం

### - సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు14:** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ అనుకూలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరి ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారని పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. శనివారం జరిగిన గ్లోబల్ మాదిగ డే-2024 కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వారం రోజుల్లో ఎస్సీ వర్గీకరణపై షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియచేస్తామని పేర్కొ న్నారు. రాజకీయ, అధికార నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. చరిత్రలో తొలిసారి ఓయూ వీసీగా మాదిగను నియమించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎన్నికల సమయంలో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక స్పష్టమైన ప్రకటన చేశారని. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా తెలియజేసామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించేలా దామోదర రాజనర్సింహగారి నేతృత్వంలో న్యాయవాదులను నియమించామన్నారు. సుప్రీం కోర్టులోతీర్పు దానంతట అదే రాలేదు.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీల పాత్ర పోషించిందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదికగా మేం స్పష్టంగా ప్రకటించామని తెలిపారు. తెలంగాణ సమస్యలా ఎస్సీ రిజర్వేషన్ల సమస్య జఠిలం అయిందని, కానీ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయం వాదనలో బలంఉంది.. మాదిగలకు న్యాయం చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం



శనివారం భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు శ్రీధర్‌బాబు, రాజనర్సింహ

### రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలు చేశాం

### ప్రతి పేదవానికి వ్యవసాయ భూమి ఇచ్చిన ఘనత ఇందిరాగాంధీదే

### భూపాలపల్లి సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, రాజనర్సింహ

**భూపాలపల్లి, డిసెంబరు 14, ప్రభాతవార్త:** విద్య, వైద్య ఆరోగ్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శనివారం రేగొండ మండలం భాగిర్తిపేటలో బుద్ధారంనుండి కొడవటంచ వరకు 50 కోట్లతో నిర్మించనున్న రహదారిపనులకు, 130 కోట్లతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు, 10 కోట్లతో నిర్మించిన ఆయుష్ భవనం ప్రారంభోత్సవం, జిల్లా కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి 2 ఇంక్లైన్ వరకు 4 కోట్లతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరన్ ఖరే, కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వైద్యులు, సిబ్బంది కొరత ఉందని 130 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల, హాస్టల్ భవనానికి శంకుస్థాపన దానికితోడు నర్సింగ్‌కళాశాల ఈ ప్రాంతానికి మంజూరు చేసామని తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వమే బాధ్యత తీసుకుని వైద్య విద్యను ప్రోత్సహించడానికి ఒకమంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం మూడు అంశాలు నమ్ముతుందని ఒకటి విద్య రెండవది వైద్యం మూడోది మహిళా సాధికారితకు అత్యంత ప్రాధాన్యత >>2

## నేటి నుంచి గ్రూప్-2 పరీక్షలు

### 1368 కేంద్రాల్లో నిర్వహణ

### 783 పోస్టులకు 5.51 లక్షల మంది దరఖాస్తు

### మార్చిలోపు అన్ని గ్రూప్స్ ఫలితాలు

### జనవరిలో కమిషన్ యాక్షన్ ప్లాన్ ప్రకటిస్తాం

### మీడియాతో టిజిపిఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం



**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** గ్రూప్-2పై ఉన్న కేసులన్నీ తొలగిపోయాయని.. నేడు(ఆదివారం), రేపు (సోమవారం) రాష్ట్రంలో గ్రూప్-2 పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్సీ) ఛైర్మన్ బుర్రా వెంకటేశంతెలిపారు. పరీక్షలకోసం రాష్ట్రంలో1368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు ఛైర్మన్ స్పష్టం చేశారు. ఈ నెల 18, 19న రెండు రోజుల పాటు దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించి యుపిఎస్సీ, ఎస్ఎస్‌సీలు చేపడుతున్న నియామకాల పనితీరును పరిశీలించి.. జనవరిలో కమిషన్ యాక్షన్ ప్లాన్‌ను ప్రకటిస్తామని తెలిపారు. తెలంగాణ టిజిపిఎస్సీ ద్వారా జరిపే నియామకాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ)కి ధీటుగా చేపడతామని బుర్రా వెంకటేశం తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుర్రా వెంకటేశం కమిషన్ సభ్యులు రాంమోహన్ రావుతో కలిసి శనివారం మీడియాకి తెలిపారు.

గ్రూప్-2కి రాష్ట్రంలోని 5.51 లక్షల మంది నిరుద్యోగులు దరాఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 2022లో నోటిఫికేషన్‌ను జారీ చేసినట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఎలాంటి అడ్డంకులు లేవని.. పరీక్షల నిర్వహణకు 1368 సెంటర్ లను ఏర్పాటు చేశామని.. పరీక్షల >>2



## చట్టాన్ని గౌరవిస్తా..

### అరెస్టు, జైలుపై ఏమీ మాట్లాడను..

### సంధ్య థియేటర్ ఘటనలో నా ప్రమేయం ఏదీ లేదు

### ఆ మహిళ కుటుంబాన్ని ఆదుకుంటా

### చంచల్‌గూడ జైలునుంచి విడుదలైన అనంతరం మీడియాతో అల్లు అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ వద్ద పుష్ప సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం అరెస్టయిన టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. ఉదయం 6.40 గంటలకు అల్లుఅర్జున్‌ను జైలు అధికారులు విడుదల చేయగా జైలు బయట అల్లు అర్జున్ అభిమానులు, సినీ ప్రముఖులు వేచివుండగా బన్నీ మాత్రం రెండవ గేట్ నుంచి తన తండ్రి అల్లు అరవింద్ కారులో నేరుగా జూబ్లీ హిల్స్‌లోగల గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కొంతసేపు వుండి బెయిలు ప్రక్రియకు సంబంధించినవిషయాలను న్యాయవాదులతో మాట్లాడి అనంతరం ఇంటికి వచ్చారు. తన ఇంటి వద్ద మీడియాతో మాట్లాడిన అల్లు అర్జున్ తన అరెస్టు తరువాత తనపై ప్రేమ చూపిన అభిమానులకు ధన్యవాదాలు చెబుతున్నానని తెలిపారు. సంధ్య థియేటర్ >>2

## రైతుల 'ఢిల్లీ ఛలో' ఆందోళన ఉద్రిక్తం

### 16న పంజాబ్ బయట ట్రాక్టర్ల ర్యాలీ

### 18న రైల్ రోకో

5లో

## మూడు నెలలైనా.. జీతాలు రావా?

### జిఎడి కోర్టులో ఎఇఇల జీతాల వివాదం

### చేతులెత్తేసిన ఫైనాన్స్, ఇరిగేషన్ కార్యదర్శులు



**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖలో నూతనంగా నియామకమైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల(ఎఇఇ)తో గత రెండు నెలలుగా పనిచేయించుకుని.. జీతాలు చెల్లించడానికి మల్టీజోనల్ సిస్టమ్ అంటూ పేచిపెట్టి జిఎడి కోర్టులోకి నెట్టివేసింది. మల్టీజోనల్ విషయాన్ని మధ్యలోకి తీసుకొచ్చి ఇరిగేషన్, ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శులు తప్పుకోవాలని చూస్తుండటంతో.. జీతాలు రాని ఉద్యోగులు అనిశ్చితికి గురవుతున్నారు. ఉద్యోగంలో చేరి మూడోనెలలు గడుస్తున్నా మొదటి జీతం తీసుకోని పరిస్థితి నెలకొంది. జీతాలు చెల్లింపు విషయంలో నీటిపారుదల శాఖ, ఫైనాన్స్‌శాఖలు ఉదాసీనంగా వ్యవహరించడంతో యువ ఇంజనీర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మల్టిజోనల్‌కు భిన్నంగా గజ్వేల్ సిఇ పరిధిలో 41మంది ఎఇఇలు, కరీంనగర్ పరిధిలో 11మంది, కామారెడ్డి సిఇ పరిధిలో 12మందికి పోస్టింగ్ ఇచ్చారు.

అంతేకాకుండా ఖమ్మం సిఇ పరిధిలో ముగ్గురు, రామగుండం సిఇ పరిధిలో ఇద్దరు, నిజామాబాద్ సిఇ పరిధిలో 12 మంది, వరంగల్ సిఇ పరిధిలో ఏడుగురు ఎఇఇలు, నల్లగొండ పరిధిలో ఇద్దరు, ములుగుపరిధిలో 5 మంది , ఆదిలాబాద్‌లో ఒక ఎఇఇ, కొత్తగూడం పరిధిలో 7 మంది, మిగితా జోన్ సిఇల పరిధిలో మరికొంత మంది ఎఇఇలకు జోనల్ సిస్టమ్‌కు భిన్నంగా పోస్టింగ్ ఇచ్చారు. ఆయా జిల్లాల పే అండ్ అకౌంట్స్ అధికారులు జోనల్ వ్యవస్థకు భిన్నంగా నూతనంగా నియామకమైన ఎఇఇలకు జీతాల విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ క్లారిఫికేషన్ కోసం రాష్ట్రస్థాయి అధికారి పేఅండ్ అకౌంట్ డైరెక్టర్ పణిభూషణ్ శర్మకి లేఖలురాశారు. సదరు అధికారి పరిష్కారం చూపక పోగా ఫైనాన్స్ డిపార్టుమెంట్‌కు ఫైల్‌పెట్టి జీతాలు నిలివేయడంతో.. కొత్తగా నియామకమైన యువ ఇంజనీర్లు తీవ్రంగా ఇబ్బంది పడతున్నారు. కొత్తగాఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరి వూరుగాని వూరులో అద్దెకు ఉంటున్న యువ ఇంజనీర్ల జీతాలు చెల్లించకుండా ఉన్నతాధికారులుకూడా మీనమేషాలు లెక్కిస్తున్నారు. నీటిపారుదలశాఖ ప్రధాన కార్యదర్శికి ఇఎన్‌సి అడ్మిన్ జీతాలవిషయంలో నిర్ణయంతీసుకోవాలని కోరుతూ ఫైల్‌పెట్టగా సదరు ప్రధాన కార్య >>7



శనివారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి తన వివాహానికి రావాలని ఆహ్వానించిన పివి సింధు

# నేటి నుంచి గ్రూప్-2 పరీక్షలు

>> కోసం 49,843 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 75 వేల మంది పరీక్ష నిర్వహణలో భాగస్వామ్యం అవుతారని బుర్రా వెంకటేశం తెలిపారు. ఇప్పటి వరకు 75 శాతం మంది హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకున్నారు.... అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని.. నిరుద్యోగులు విశ్వాసంతో, ధైర్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఎవరి ఓఎంఆర్ షీట్ వారికే ఉంటుందని అభ్యర్థులు తమకు కేటాయించిన ఓఎంఆర్ షీట్‌ను పక్కాగా చెక్ చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ తప్పనిసరి అని.. బయోమెట్రిక్ లేకుండా పరీక్ష రాసేందుకు వీలు లేదని చెప్పిన ఆయన.. ఏదయినా పరిస్థితిలో బయోమెట్రిక్ లేకుండా పరీక్ష రాసినా అది వ్యాలీడ్ కాదని స్పష్టం చేశారు. 783 పోస్టులకు నిర్వహిస్తున్న పరీక్షకు ఒక్కొక్క ఉద్యోగానికి కనీసం 70 మంది పోటీ పడుతున్నారన్నారు. గ్రూప్2 పోస్టుల భర్తీకి గతంలో 2015 నుంచి 2019 వరకు టైం పట్టిందని.. కానీ ఈసారి తక్కువ సమయంలోనే భర్తీ చేస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు, ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ చేసేందుకు 58 కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. అభ్యర్థులకు తప్పు అందులో ఏ ప్రశ్నలు ఉన్నాయో ఎవరికీ తెలియదని స్పష్టం చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన కోసం ఈ నెల 18, 19 తేదీల్లో కమిషన్ సభ్యులు అంతా కలిసి ఢిల్లీకి వెళ్తున్నామని బుర్ర వెంకటేశం చెప్పారు. 18న ఉదయం యూపీఎస్సీ కార్యాలయంలో గైడ్ లైన్ తీసుకుంటామని, 19న స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సి) కమిషన్ ఆఫీసుకు, సాయంత్రం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఛైర్మన్‌తో భేటీ అవుతామన్నారు. పారదర్శకంగా పరీక్షల నిర్వహణ కోసం అధ్యయనం చేసేందుకు వెళుతున్నట్లు తెలిపారు. జనవరి నాటికి ప్రభుత్వానికి దీనిపై నివేదిక అందజేస్తామని.. తర్వాత రిక్రూట్ మెంట్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతామన్నారు. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, యూపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు తెలంగాణకు వర్తించనున్నాయని.. వచ్చే జనవరిలో వారు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇకపై పోటీ పరీక్షల్లో ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలు ఉన్న వాటిని 6 నుంచి 9 నెలల్లో ప్రక్రియ పూర్తిచేస్తామని.. కేవలం పరీక్ష నిర్వహణ ఉన్న వాటిని 6 నెలల్లోపు పూర్తి చేస్తామని తెలిపారు. మార్చి నాటికి రాష్ట్రంలో జరిగిన గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేస్తామని తెలిపారు. టిజిపిఎస్సీ పోస్టుల నియామకం కోసం సిలబస్ మాత్రమే ఇస్తుందని ఏ పుస్తకాలు చదవాలన్నది తాము చెప్పమని.. అది అభ్యర్థుల ఇష్టమన్నారు. కొత్త నోటిఫికేషన్లను జాబ్ క్యాలెండర్ ప్రకారం చూసి జనవరి నాటికి కొత్త నోటిఫికేషన్‌పై స్పష్టత ఇస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో కమిషన్ ప్రకటించిన తేదీల్లో క్లాష్ అయితే 5 వేలమంది రాసే పరీక్ష కోసం 5 లక్షల మంది అభ్యర్థుల జీవితాలను ఇరకాటంలో పెట్టలేమన్నారు. టిజిపిఎస్సీ చిన్నసంస్థ అని.. రాష్ట్రస్థాయిలో అన్ని నియామకాలు చేపట్టే సంస్థ అన్నారు.

# రాష్ట్రంలో 400 జిసిసి సెంటర్లు

>> హైదరాబాద్‌తో పాటు ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలకు సైతం ఐటి కంపెనీలను విస్తరించడం ద్వారా రాష్ట్ర సమతుల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు, ఇందులో టెక్‌వేవ్ ఏర్పాటుచేసిన జిడిపి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిపై పెట్టుబడి పెట్టడం ద్వారా సమగ్ర, సుస్థిర, సమతులాభివృద్ధితో పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. అమెరికాలోని హ్యూస్టన్‌లో ప్రధాన కార్యాలయం కగిలివున్న టెక్‌వేవ్ హంగరీ, యూకే, దక్షిణాఫ్రికా, భారత్ తదితర 11దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నదన్నారు. కంపెనీకి చెందిన హైదరాబాద్‌లో కార్యాలయంలో ప్రస్తుతం 2,400మంది, అలాగే ఖమ్మంలో మరో 500మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

# అన్ని గురుకులాల్లో ఒకే మెనూ

>> ఈ సంవత్సరం 21 వేల కోట్లు విద్యావ్యవస్థ పై కేటాయించామని, విద్యార్థులపై ఖర్చుపెడుతున్న డబ్బులు ఇది కర్చు కాదని, విద్యార్థులపై పెట్టుబడి అని అన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యావ్యవస్థ దేశం గర్వించేలా తీర్చి దిద్దాలనే విద్యాశాఖను ఏవరికి ఇవ్వలేదని, నావద్దే పెట్టుకొని నేను ప్రత్యేకంగా విద్యావ్యవస్థ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నానన్నారు. ఉపముఖ్యమంత్రి బట్టి, కొంతమంది మంత్రులతో, సంబంధిత అధికారులతో చర్చలు జరిపి ఇంకా మార్పులు తెస్తామన్నారు. రాష్ట్రంలో 26వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే 23 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 33లక్షల మంది చదువుతున్నారని, ప్రభుత్వ బడుల్లో చదువు చెప్పేటువంటి ఉపధ్యాయులకంటే ప్రైవేట్ పాఠశాలల్లో ఏమైన ఎక్కువ ప్రామాణికం కలిగి ఉన్నారా ప్రభుత్వ విద్యాసంస్థలకు ఐఎఎస్‌లు, ప్రత్యేక ఉన్నత అధికారుల ఉన్నప్పటికి ఎందుకు ప్రభుత్వ పాఠశాలల్లోకి ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతున్నారు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివేవారికంటే ప్రైవేట్ సంస్థలో చదివే వారికి ఎక్కువ తెలివి ఉంటుందని బలంగా ప్రజల్లోకి వెళ్లిందన్నారు. నాడు పీవినర్సింహరావు మెట్టమెదటిగా సారిగా 1971 లో రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించి ఉమ్మడి రాష్ట్రంలో విద్యార్థులకు అవకాశం ఇస్తే అక్కడ చదివిన విద్యార్థులు ఈ రోజు రాష్ట్రంలో ఐఎఎస్‌లుగా, ఐపిఎస్‌లుగా, ఉన్నత స్థాయిల్లో వారు ఉన్నారని గుర్తుచేశారు. నిరుపేదలు వారి పిల్లలను వారు చదివించలేకనో, పిల్లలమీద ప్రేమలేకనో ప్రభుత్వ బడులకు పంపరని, శ్రీమంతుడికి వారి పిల్లలమీద ఎంత ప్రేమ ఉంటుందో, ఒక్క రోజు కూలీచేసేవారికి కూడ వారి పిల్లలపై అంతే ప్రేమ ఉంటుంది, వారు ప్రభుత్వంపై నమ్మకం ఉంచి వారి పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలకు పంపుతున్నారని వారిని నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని, ఎప్పటికప్పుడు ఐఎస్‌లు, ఐపిఎస్‌లు, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, అందుబాటులో ఉన్న అధికారులు గురుకుల పాఠశాలలకు వెళ్లి పిల్లలతో భోజనాలు చేసి వారి సాదక బాదలు చూడాలని, ఆదేశించారు.

విద్యార్థులు, ఐఐటీ, ఎంబిబిఎస్‌లు సాధించినవారు స్థిరపడుతున్నారు, ప్రతి సంవత్సరం 10వేల మంది ఇంజనీరింగ్ పూర్తిచేస్తే కేవలం వేయి మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని, ప్రభుత్వ సంస్థలో చదువుకున్నవారికి అది ఏ డిగ్రీ అయిన వారికి వారి చదువలకు తగ్గాట్టుగా వారికి స్కిల్ డవలప్‌మెంట్ యూనివర్సిటిలను స్థాపించామని, టాటా కంపెనీలతో టైయప్‌చేసుకొని వారికి అందులోనే స్కిల్‌డవలప్‌మెంట్ ట్రైనింగ్‌లో కూడ వారికి జీతాలు ఇచ్చేటట్లుగా అదే సంస్థల్లో వారికి ఉద్యోగాలు పోందేటట్లుగా విద్యావ్యస్థల్లో మార్పును ప్రారంభించామన్నారు. అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్స్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి 2400 కోట్ల రూపాయలను టాటా కంపెని కర్చు పెడుతుందని, అందులో రాష్ట్ర ప్రభుత్వం మూడువందల కోట్టు పెడితే మిగితా టాటా కంపెని పెట్టుబడి పెడుతుందని, స్కిల్ యూనివర్సిటిలో కర్పోరెట్ కంపేనిలకు సంబందించిన సిఇఒలు, వంద శాతం సక్సెస్ రేటు ఉన్న కంపెనీలు భాగస్వాములై వారు రాసిన ప్రస్తుతం ప్రపంచం పోటి పడుతున్న అత్తదునిక టెక్నాలజి తెలంగాణ యువతకు నేర్పెందుకు, వారికి బంగారు బవిష్యత్ ఇవ్వడానికి యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు, రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరంలో యంగ్ ఇండియా స్కిల్ యేనివర్సిటి 60 ఎకరాల్లో ప్రారంభించి అందులో డిప్లమా, ఇంజనీరింగ్ లాంటి కోర్సులు చేసినవారికి అదే కంపేనిల్లో ఉద్యోగాలు పోందేల అభివృద్ధి చేస్తున్నామన్నారు. మొన్న ప్రపంచ ఒలింపిక్స్‌లో 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశానికి ఎన్ని మోడల్స్ వచ్చాయని, ప్రశ్నిస్తు నేను సౌత్ కొరియాకు వెల్లానని ఆ దేశం మన హైద్రాబాద్ నగరం అంత ఉంటుంది, ఆ దేశానికి ఒలంపిక్స్‌లో సగానికి పైగా ఆ దేశానికే వచ్చాయని, ప్రపంచంలో అన్ని దేశాలు క్రీడల్లో మోడల్స్ సాధిస్తుంటే భారతదేశం వారిని చూస్తు ఉండి పోయిందని, కాని వచ్చే ఒలింపిక్స్‌లో తెలంగాణ రాష్ట్రం నుండి కచ్చితంగా బంగారు పథకాలు సాధించే క్రీడాకారులను తయారు చేస్తామని, వారికి ప్రత్యేకంగా క్రీడా యూనివర్సిటీలను ఏర్పాటుచేస్తామని, వారికి ప్రత్యేకంగా బడ్జెట్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. మనదేశానికి మోడల్స్ తెచ్చిన వారికి కచ్చితంగా ఉన్నతమైన స్థానం ఆర్థికంగా సపోర్ట్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. చిల్కూర్ గురుకుల పాఠశాలను వారికి ఇక్కడ క్షేత్రస్థాయిలో ఏ వసతులు కావాలో పూర్తిగా గురుకులాల ప్రిన్సిపల్ సెక్రెటరి శ్రీధర్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు.

గతంలో ప్రభుత్వాలు వెంట వెంటనే బిల్లులు మంజూరు చెయకపోవడం బడ్జెట్‌లేక కొంత ఉన్నదాంట్లో సరిపెట్టిన రోజులు ఇక పోవాలని, ఆయన అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 80 ఎకరాల్లో 120 నుండి 150 కోట్ల పెట్టుబడి పెట్టి ఒక్క అద్భుతంగా కార్పోరేట్ విద్యావ్యవస్థలకు దీటుగా అందరు కలిసి ఒకే దగ్గర చదువుకునే విధంగా మౌలిక వసతులు కల్పించే విధంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కలెక్టర్లు, ఐపిఎస్‌లు, ఉన్నత అధికారులు విద్యార్థులతో వారంలో ముడు రోజులు భోజనాలు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటే, విద్యార్థులకు ఎంతో ఇన్స్‌పెర్‌గా ఉంటుందన్నారు, నేనుకూడ మంత్రులకు, ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటే పాఠశాలలను సందర్శించాలని, నేనుకూడ అందుబాటులో ఉన్న పాఠశాలలను సందర్శిస్తానన్నారు, గత సంవత్సరంలో దేశంలో ఉన్న ఐఐటీ, యూనివర్సిటిల్లో, ఎంబిబిఎస్‌లలో సీట్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యాక్రమంలో ఎమెల్సీ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గురుకులాల ప్రిన్సిపల్ సెక్రెటరి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల శ్రీధర్ ఐఎఎస్, గ్రంథలయ్య ఛైర్మెన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డి, సెక్రెటరి డా.అలుగు వర్షిని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు,




పేపర్ లీక్ ఆరోపణలపై బీహార్ సిఎం నితీష్ కుమార్‌కు వ్యతిరేకంగా శనివారం పాట్నాలో ఆందోళన జరిపిన కాంగ్రెస్ కార్యకర్తలు

# లబ్ధిదారుల సర్వే ఆరంభం

>> రెడీ చేయాలని ఇప్పటికే తెలిపారు. ఇక కలెక్టర్లు, హౌసింగ్ శాఖ పీడీలు దిగువస్థాయికి వెళ్లి యాప్‌లో వివరాల నమోదు తీరును గమనిస్తున్నారు. ఇళ్ల కేటాయింపులో తొలుత వికలాంగులకు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కార్మికులు, ఆదివాసీలకు ప్రాధాన్యత ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇక దరఖాస్తుదారుడు ఉన్న సొంత ఇల్లు లేదా అద్దె ఇంటి ఫోటోలు తీసి అందులో యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. దీనికితోడు వారికున్న స్థలాల వివరాలు సేకరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఆలోచన. అసలైన లబ్ధిదారులను న్యాయం జరిగేలా కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఏడాదికి నాలుగున్నర లక్షల మంది ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది.

# మహిళా సాధికారతే లక్ష్యం

>> ఇస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 5 లక్షల సరిపోవని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఆరోగ్య ఇబ్బందులు ఉన్న పది లక్షల వరకు ఒక ఖర్చు పెట్టుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి పేదవానికి ఐదు లక్షల రూపాయలతో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఎన్ హెచ్ హైవే మీద ప్రమాదాల నివారణకు ప్రజలను కాపాడుకునేందుకు అంబులెన్స్ మంజూరు చేశామని, పలిమేల, గోరికొత్తపల్లికి అంబులెన్స్ కావాలని ఎమ్మెల్యే కోరారని మంజూరు చేస్తామని తెలిపారు.

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్య, వైద్యాన్ని రెండు కళ్ళుగా భావించి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు 203 వైద్య, సిబ్బంది పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మృత దేహాలు భద్రపరిచేందుకు ఏసీ గదిని మంజూరు చేయాలని సూచించారని మంజూరు చేస్తామన్నారు. చిట్యాల మండలం పరిసర మండలాల ప్రజలు వస్తున్నారని అట్టి ఆసుపత్రిలో 15 మంది సిబ్బందికి ముగ్గురు సిబ్బంది ఉన్నారని మిగిలిన ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. రేగొండ నుంచి ఘనపురానికి భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గోరుకొత్తపల్లి మండలానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయాలని శాసన సభ్యులు కోరారని, మంజూరు చేస్తామని అన్నారు.

గోరికొత్తపల్లి మండలం కొత్తగా ఏర్పడిందని ఆ మండలానికి 108 అంబులెన్సును మంజూరు చేస్తామన్నారు. నర్సింగ్ కళాశాలకు మంజూరు చేశారని నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి 26 కోట్లు మంజూరు చేశారని జిల్లా ప్రజలందరూ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నూతన కళాశాలకు అవసరమైనటువంటి సౌకర్యాలు ఫర్నిచర్ మంజూరు చేయాలని కోరారు. 130 కోట్లతో మెడికల్ భవనానికి, 15 కోట్లతో నిర్మించిన ఆయుష్ భవనం ప్రారంభోత్సవం, అంబేద్కర్ సెంటర్ నుండి 2 ఇన్ క్లైన్ వరకు 4 కోట్లతో సైడ్ నిర్మాణం కోట్లతో చేపట్టిన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి పైన నాలుగు అంతస్తుల నిర్మాణ పలుకు శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు బంధువు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 14/12/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 476091
2nd Prize Rs.7000/- 46085
3rd Prize Rs.3500/-
10773 19690 28285 36775 50412
52271 63780 69524 84413 89528
4th Prize Rs.200/-
1311 1323 2046 2197 3608
4021 5090 6328 7140 9796
5th Prize Rs.100/-
1898 1962 2296 3071 3105
4459 5140 6251 6272 8386
6th Prize Rs.50/-
0031 2177 3369 4654 6316 8526
0073 2362 3380 4677 6393 8546
0080 2391 3432 4815 6419 8727
0135 2415 3486 4856 6587 8736
0221 2462 3533 4916 6669 8839
0406 2477 3534 5235 6704 8953
0544 2518 3673 5263 6759 8956
0625 2603 3697 5333 6871 8984
1066 2618 3743 5337 6873 9082
1354 2838 3899 5394 7497 9408
1396 2911 3915 5558 7974 9435
1494 2992 4012 5767 8026 9750
1531 3134 4256 5896 8297 9813
1679 3174 4289 5921 8412 9895
1772 3189 4337 5981 8433 9901
1887 3191 4533 6011 8442
1980 3214 4597 6026 8465

**SINGAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 038730
2nd Prize Rs.7000/- 58571
3rd Prize Rs.3500/-
01738 02190 11435 29414 29482
34732 39283 46462 62736 91374
4th Prize Rs.200/-
0957 3137 3345 5396 5581
6090 6911 8760 8780 9693
5th Prize Rs.100/-
0177 1398 2979 4432 4808
5498 6020 6813 7387 7571
6th Prize Rs.50/-
0110 2015 3903 5696 7218 8843
0385 2391 4170 5887 7224 8944
0400 2759 4207 6088 7279 8980
0423 2762 4473 6106 7425 9027
0535 2782 4728 6171 7690 9083
0594 2938 4836 6212 7700 9274
1044 2956 4860 6278 7705 9282
1183 3347 4894 6759 7902 9290
1364 3382 4960 6789 7966 9372
1377 3395 4999 7005 8170 9453
1669 3429 5088 7048 8319 9490
1716 3619 5165 7051 8399 9590
1742 3702 5438 7101 8541 9711
1769 3740 5495 7158 8553 9729
1905 3771 5551 7182 8633 9805
1929 3824 5562 7184 8686
1969 3840 5610 7215 8697

**KUIL SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 344767
2nd Prize Rs.7000/- 82997
3rd Prize Rs.3500/-
20018 30361 38058 58240 67445
74900 79433 79618 79905 90664
4th Prize Rs.200/-
2699 3578 3841 4268 4747
7522 8269 8590 8596 9197
5th Prize Rs.100/-
1316 3053 3902 5450 5648
5949 6383 6646 8862 9167
6th Prize Rs.50/-
0280 1923 3374 4996 6318 8680
0376 2041 3431 5163 6457 8814
0614 2212 3458 5165 6538 8905
0632 2339 3556 5185 6630 8936
0777 2353 3701 5426 6664 9053
0801 2363 3713 5480 6861 9064
0812 2554 3804 5570 6904 9157
0854 2621 3897 5650 6939 9372
0961 2700 3951 5716 7040 9502
1060 2717 4028 5808 7381 9532
1163 2794 4138 5811 7514 9579
1234 2830 4152 5816 7774 9580
1235 2870 4163 5822 7901 9680
1432 2991 4391 5905 7953 9686
1450 3105 4576 5946 8094 9890
1508 3138 4992 5986 8258
1748 3263 4995 6189 8588

**ROSA SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 682180
2nd Prize Rs.7000/- 17056
3rd Prize Rs.3500/-
17488 37445 37656 57228 57473
62619 64426 71310 87818 90440
4th Prize Rs.200/-
1471 3462 4187 5029 5635
5977 7091 8396 9044 9657
5th Prize Rs.100/-
0321 1257 1527 1561 1651
6829 8273 8804 9180 9366
6th Prize Rs.50/-
0005 1861 3645 5123 7209 8576
0033 1952 3677 5153 7231 8581
0291 2081 3776 5215 7262 8602
0422 2115 3827 5376 7298 8796
0430 2278 3836 5752 7337 8908
0817 2325 3929 5895 7428 8989
0957 2329 3941 5904 7490 9093
1122 2609 4062 5931 7638 9099
1261 2615 4110 6239 7748 9139
1369 2685 4190 6283 7806 9253
1417 2751 4298 6437 7893 9257
1467 3072 4572 6480 8192 9335
1730 3111 4619 6678 8259 9528
1749 3116 4859 6685 8264 9743
1756 3229 4932 6777 8307 9866
1819 3272 4973 7190 8445
1848 3310 5061 7201 8534

**KUMARAN SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 722622
2nd Prize Rs.7000/- 76265
3rd Prize Rs.3500/-
08636 09120 21452 49244 57539
58221 61194 62874 82859 97045
4th Prize Rs.200/-
0627 4065 4792 5427 5960
7022 7611 8539 8743 9618
5th Prize Rs.100/-
0584 5072 5858 6735 7432
7549 8287 8365 9041 9809
6th Prize Rs.50/-
0042 1845 4252 5485 7138 8862
0178 2022 4293 5507 7423 8876
0359 2047 4309 5588 7445 8879
0558 2250 4472 5667 7489 9158
0617 2352 4477 5748 7493 9197
0697 2460 4490 6058 7739 9213
0715 2559 4570 6104 7898 9284
0718 2765 4672 6134 8016 9365
0783 2802 4765 6153 8045 9721
0861 2871 4785 6368 8244 9753
0878 2924 4821 6374 8490 9755
1235 3196 4929 6755 8528 9813
1315 3458 4941 6850 8532 9896
1320 3845 4950 6944 8537 9933
1400 3891 5140 7002 8691 9984
1634 4031 5227 7011 8744
1658 4134 5263 7085 8783

**VISHNU SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 332225
2nd Prize Rs.7000/- 53384
3rd Prize Rs.3500/-
14377 16995 17975 23105 29285
48020 73501 86544 97010 98520
4th Prize Rs.200/-
0371 0842 1968 2507 2815
3211 4376 4894 5363 6017
5th Prize Rs.100/-
0126 3754 3784 4788 6907
7272 7396 8590 9054 9328
6th Prize Rs.50/-
0474 2378 3725 5205 7196 8366
0937 2390 3843 5239 7199 8420
1050 2528 4167 5351 7214 8440
1115 2630 4317 5427 7313 8533
1141 2638 4387 5518 7315 8558
1259 2647 4393 5524 7357 8708
1273 2708 4397 5544 7403 8944
1503 2922 4406 5659 7407 9108
1669 2923 4560 5880 7506 9164
1678 3177 4585 5977 7596 9438
1846 3260 4637 6156 7860 9490
2006 3334 4657 6205 7871 9823
2019 3377 4799 6308 7976 9865
2052 3487 4849 6316 8193 9950
2053 3494 5026 6489 8214 9972
2062 3667 5043 6817 8290
2252 3696 5151 7112 8303

## THE GOVERNMENT OF BODOLAND
Results of 14/12/2024
M.R.P. ₹.2/-

**DEAR SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 255240
2nd Prize Rs.7000/- 59601
3rd Prize Rs.3500/-
20875 40257 53694 53992 73051
77794 78711 87372 95698 97359
4th Prize Rs.200/-
0146 0619 1859 2549 4492
4608 5128 6646 6839 8385
5th Prize Rs.100/-
0405 0734 0735 1826 1958
2884 6598 8456 8864 9851
6th Prize Rs.50/-
0120 2398 3949 5658 6979 8395
0310 2554 3953 5792 7024 8497
0326 2559 3981 5882 7041 8756
0484 2664 4083 5883 7183 8890
1114 2934 4119 5939 7198 9003
1183 2972 4180 5955 7515 9157
1285 3005 4188 6047 7605 9179
1365 3022 4646 6082 7720 9294
1511 3094 4770 6189 7752 9354
1751 3260 4771 6209 7897 9477
1758 3265 4772 6390 7977 9500
1925 3309 4782 6404 7993 9519
1957 3353 4851 6434 8114 9607
2039 3373 5082 6562 8260 9631
2289 3623 5308 6573 8318 9680
2300 3685 5333 6826 8383
2362 3816 5399 6894 8384

**THANGAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 458465
2nd Prize Rs.7000/- 04723
3rd Prize Rs.3500/-
11061 18389 19449 26701 31468
67086 71174 77642 85427 99111
4th Prize Rs.200/-
1009 1385 1539 3800 4532
5245 6201 6288 6517 9969
5th Prize Rs.100/-
0114 0205 0938 1319 3868
6055 6090 6422 7549 8052
6th Prize Rs.50/-
0097 1948 4017 5634 7102 8964
0171 2020 4023 5761 7149 9016
0333 2081 4437 5779 7380 9030
0416 2130 4501 5879 7415 9031
0574 2255 4514 6022 7688 9201
0685 2322 4750 6078 7748 9247
0783 2598 4777 6130 7784 9263
0928 2794 4800 6148 7875 9291
0952 2804 5023 6199 8096 9305
0976 2810 5105 6254 8318 9454
0996 3356 5183 6336 8328 9583
1233 3514 5230 6352 8431 9590
1390 3685 5443 6500 8496 9611
1441 3688 5529 6521 8500 9648
1683 3765 5536 6583 8831 9787
1776 3904 5583 6664 8839
1832 3992 5595 6960 8956

**ABBLE SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 889847
2nd Prize Rs.7000/- 98066
3rd Prize Rs.3500/-
00620 10854 15688 16582 30982
58227 79180 79244 83440 94948
4th Prize Rs.200/-
3687 3871 4206 5010 5852
6808 7021 8152 9313 9618
5th Prize Rs.100/-
2815 5214 6805 7129 7153
7182 7535 7651 8260 9284
6th Prize Rs.50/-
0234 1835 3608 5142 6943 8938
0287 1848 3727 5222 7131 8943
0345 1961 3771 5384 7205 8987
0362 2022 3814 5400 7453 9113
0533 2394 3930 5415 7498 9137
0586 2508 4070 5527 7515 9148
0598 2614 4071 5669 7664 9256
0901 2698 4107 5787 7875 9260
0945 2812 4403 6105 7959 9385
1309 3025 4491 6135 8222 9485
1310 3066 4589 6184 8311 9500
1315 3195 4609 6185 8408 9657
1416 3362 4660 6302 8489 9698
1424 3406 4725 6467 8773 9884
1462 3526 4804 6539 8809 9963
1719 3547 4831 6664 8822
1766 3567 5123 6736 8849

**NALLANERAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 615796
2nd Prize Rs.7000/- 61807
3rd Prize Rs.3500/-
10776 20187 21345 21600 58020
58244 63927 70694 78999 88321
4th Prize Rs.200/-
0161 0343 0464 1196 2050
2674 2915 3073 4697 8884
5th Prize Rs.100/-
0450 1585 1938 2274 3404
5654 5987 6932 7362 8104
6th Prize Rs.50/-
0024 1636 3816 5364 7254 8494
0075 1749 4094 5394 7277 8669
0241 1831 4209 5627 7297 8681
0280 1867 4252 5893 7405 8796
0445 1901 4284 5950 7433 9098
0469 2031 4342 5999 7686 9198
0662 2454 4383 6248 7754 9237
0666 2511 4677 6333 7769 9300
0751 2557 4715 6467 7827 9403
0829 2925 4934 6494 7828 9443
0852 2939 4968 6576 7864 9581
0874 2961 5023 6605 7896 9743
1025 3339 5043 6840 7897 9885
1032 3358 5215 6846 8117 9913
1178 3388 5217 7010 8366 9946
1267 3473 5272 7052 8368
1388 3504 5357 7244 8479

**SWARNALAXMI SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 532807
2nd Prize Rs.7000/- 87289
3rd Prize Rs.3500/-
19578 21325 21744 32610 43280
54396 65284 76489 87920 98834
4th Prize Rs.200/-
0328 0803 1508 3208 4437
5931 9169 9461 9818 9927
5th Prize Rs.100/-
1339 3354 3760 4211 4648
5608 6163 6274 6620 7624
6th Prize Rs.50/-
0032 1547 3301 4486 6165 7935
0227 1630 3326 4893 6816 7951
0329 1821 3332 5025 6935 8109
0645 1882 3337 5104 6961 8135
0699 2217 3411 5230 6975 8315
0703 2292 3414 5326 7154 8461
0783 2403 3469 5348 7193 8520
0835 2405 3589 5524 7382 9043
0865 2414 3910 5537 7400 9048
0866 2430 4055 5625 7463 9053
1060 2496 4073 5636 7512 9149
1107 2499 4074 5709 7625 9314
1284 2597 4118 5825 7638 9384
1354 2719 4207 5910 7766 9649
1371 2775 4344 5993 7802 9828
1455 2895 4383 6051 7905
1472 3247 4461 6134 7928

**LION SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 831110
2nd Prize Rs.7000/- 64830
3rd Prize Rs.3500/-
18220 18851 29717 31571 42665
53487 64465 75434 86941 97456
4th Prize Rs.200/-
1188 1750 3841 3961 4649
6180 6707 7674 7680 8580
5th Prize Rs.100/-
0049 2002 3541 3564 4231
6450 7815 8249 9366 9657
6th Prize Rs.50/-
0013 1606 4220 5537 7587 9059
0014 1695 4299 5799 7735 9114
0082 2259 4318 5885 7832 9185
0303 2369 4331 5930 7878 9210
0424 2452 4345 5941 7914 9219
0431 2714 4369 5962 7943 9303
0574 2877 4437 6002 7975 9416
0591 2978 4504 6101 7999 9492
0669 3348 4651 6203 8055 9532
0670 3354 4662 6231 8492 9602
0848 3379 4680 6331 8579 9619
0885 3634 4706 6488 8697 9631
1102 3699 4774 7092 8890 9660
1160 3778 5047 7356 8934 9709
1295 3816 5118 7362 8961 9836
1301 4075 5223 7413 8984
1557 4103 5373 7553 9058

# ప్రపంచానికే ఆదర్శం

>> అందే విధంగా వన్‌నేషన్ వన్ రేషన్‌కార్డు విధానం తెచ్చామన్నారు. ఆయుష్మాన్ కార్డుద్వారా ఉచిత వైద్యచికిత్స అందిస్తున్నామని, డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నామని, మన రాజ్యాంగం అన్ని భాషలనున గౌరవించిందని రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామని మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుందని అన్నారు. మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు రాజ్యాంగ నిర్మాతల కృషిని నిర్వీర్యంచేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని, భిన్నత్వంలో ఏకత్వభావనను ఆపార్టీ అర్థంచేసుకోలేదని, రాజ్యాంగశక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయని, మా పరిపాలనచూసి ప్రజలుమూడుసార్లు మాకు అధికారం ఇచ్చారన్నారు. ఎన్నికష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారన్నారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేకవిధాల నష్టం కలిగించిందని, 1947 నుంచి 1952వరకూ ఎన్నికైన ప్రభుత్వం మనకులేదని ఆసమయంలో ఆకుటుంబం దేశానికి ఎంతోనష్టంచేసిందన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీచేసేందుకు అనేకవిధాలుగా ప్రయత్నించారని, రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలురాసారని, ఆయన తప్పుచేస్తున్నాని అప్పటి స్పీకర్ రాజేంద్రప్రసాద్‌చెప్పారన్నారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదని, రాజ్యాంగస్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు కుట్రలుచేసారన్నారు. కాంగ్రెస్ పెద్దలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలుచేసారని అత్యవసరపరిస్థితిని విధించి ప్రజల హక్కులు హరించారన్నారు. వేలాదిమందిని జైళ్లకు తరలించారని, కోర్టులనోరు,పత్రికల గొంతు నొక్కేశారని, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకోసం అనేక కుట్రలు పన్నారని, నెహ్రూ ఇందిర రాజీవ్‌ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసారని మోడీ ధ్వజమెత్తారు. కీలకనిర్ణయాలుతీసుకునేది పార్టీ అధ్యక్షురాలు అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారని, అదే కాంగ్రెస్ పాలన తీరుకు నిదర్శనమని మోడీ విమర్శలతో కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో దాడిచేసారు.

# చట్టాన్ని గౌరవిస్తా..

>> వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టవశాత్తూ జరిగిందేనని ఆయన మరోసారి తెలిపారు. ఇందులో తన ప్రమేయం లేదని, అయితే తాను చట్టాన్ని గౌరవిస్తానని ఆయన చెప్పారు. తన అరెస్టు, జైలుకు తరలింపు విషయంలో తాను ఏమీ మాట్లాడదనని బన్నీ తెలిపారు. ఈ విషయంలో చాలా మాట్లాడాలని వున్నా పరిధులకు లోబడి వుంటున్నానని ఆయన తెలిపారు. తాను 20 ఏళ్లుగా సంధ్య థియేటర్‌కు సినిమాలు చూసేందుకు వెళుతున్నానని, ఇప్పటివరకు 30 సార్లు థియేటర్‌కు వెళ్లివుంటానని ఆయన అన్నారు. ఇటువంటి దుర్ఘటన ఎన్నడూ జరలేదని ఆయన తెలిపారు. ఈ ఘటనలో మరణించిన మహిళ కుటుంబాన్ని తాను వ్యక్తి గతంగా కలిసి పరామర్శిస్తానని, మాట ఇచ్చినట్లు సహాయం చేస్తానని ఆయన వెల్లడించారు. మరోవైపు అల్లు అర్జున్‌కు పరామర్శలు కొనసాగాయి. బాలకృష్ణ స్వయంగా ఫోన్‌చేసి అల్లు అర్జున్‌ను పరామర్శించారు. ప్రముఖ దర్శకులు, నిర్మాతలు దగ్గుబాటి సురేష్ బాబు, దిల్ రాజు, బివిఎస్ఎ ప్రసాద్, సంగీత దర్శకుడు తమన్ అల్లు అర్జున్ ఇంటికి వచ్చి ఆయనను కలిసి పరామర్శించారు. ఎపికి చెందిన మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్‌లు కూడా అల్లు అర్జున్‌ను కలిసి పరామర్శించారు. వీరితో పాటు చిరంజీవి సతీమణి బన్నికి స్వయాన మేనత్త అయిన సురేఖ కూడా అల్లు అర్జున్‌ను కలిసి పరామర్శించారు.

**చంచల్‌గూడ జైలు నుంచి విడుదల ఆలస్యం కావడం వెనుక...**

ఇదిలావుండగా చంచల్‌గూడ జైలు నుంచి అల్లు అర్జున్ విడుదల కావడం ఆలస్యం అయ్యేందుకు బెయిల్ ఉత్తర్వులు జైలు అధికారులకు ఆలస్యంగా అందడం కారణంగా హోం శాఖ చెబుతోంది. అల్లు అర్జున్‌ను శుక్రవారం మధ్యాహ్నం చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి, వైద్య పరీక్షల తరువాత నాంపల్లి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నిర్మల అల్లు అర్జున్‌కు రెండు వారాల రిమాండు విధించడం విదితమే. దీని తరువాత అల్లు అర్జున్‌ను నేరుగా చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా అల్లు అర్జున్ జైలులోకి వెళ్లిన కొన్ని నిమిషాలకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఒకవేళ అల్లు అర్జున్ జైలు లోపలికి వెళ్లక ముందే మధ్యంతర బెయిల్ లభించివుంటే ఆయన అప్పుడే విడుదలయ్యేవాడని న్యాయవాదులు చెబుతున్నారు. జైలు లోపలికి వెళ్లిన తరువాత రిమాండు ప్రక్రియ మొదలైన అనంతరం ఆయనకు మధ్యంతర బెయిల్ రావడం వల్ల విడుదల ఆలస్యం అయ్యిందని వారంటున్నారు. అయినప్పటికీ బెయిల్ పత్రాలు రాత్రి తొమ్మిది గంటలలోపు వచ్చే అవకాశాలున్నాయనే సమాచారంతో అల్లు అర్జున్‌ను జైలు లోపలికి పంపకుండా జైలు సూపరింటెండెంట్ కార్యాలయంలో కూర్చునేందుకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో హైకోర్టు మధ్యంతక ఉత్తర్వులు వెంటనే చంచల్‌గూడ జైలు అధికారులకు అందేలా చేయాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు ముమ్మర ప్రయత్నాలు చేసినా రాత్రి పదిన్నర గంటల తరువాతే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల కాపీలు జైలు అధికారులకు ఇవ్వగలిగారు. అయితే ఇంతలోపు గడువు ముగియడంతో అల్లు అర్జున్‌ను మంజీర స్పెషల్ క్లాస్ 1 బ్యారక్‌లో విడిది ఏర్పాటు చేసి శుక్రవారం రాత్రి జైలులోనే వుండేందుకు బస కల్పించారు. దీంతో అప్పటి వరకు జైలు బయట వున్న అల్లు అరవింద్ సహా పలువురు సినీ ప్రముఖులు ఇంటికి వెళ్లిపోయారు.

## వారం - వర్జ్యం

తేది : 15-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి మ.2.32
మృగశిర రా.2.19
వర్జ్యం : ఉ.9.08-10.37
దు.సా.4.11-4.55
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.00-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. విందు, వినోదాలు.

**వృషభం :** ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. సోదరుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** ఆదాయవ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

**కర్కాటకం :** మీ అంచనాలు ఫలిస్తాయి. కృషి వ్యర్థము కాదు అన్న సంగతి కొన్ని సంఘటనలు వలన ఋజువు అవుతుంది.

**సింహం:** ప్రతిష్ఠకు పోకుండా చర్చలతో సమస్యలను పరిష్కరించుకుంటారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి మీ విషయంలో పనిచేయదు. చర్చలు ఫలిస్తాయి.

**తుల :** మానసిక ప్రశాంతతకు గాను యోగా వంటి వాటిపైన దృష్టిని సారిస్తారు.

**వృశ్చికం:** గతంలో ఒదులుకున్న అవకాశాలను తిరిగి దక్కించుకునే యోచనలు చేస్తారు.

**ధనుస్సు:** వివిధ రకముల వృత్తుల వారు వ్యాపారులకు వ్యక్తిగత నైపుణ్యములను నిరూపించుకొంటారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరుతాయి. బంధువుల నుండి మాట సహాయం పొందుతారు.

**మీనం :** సంఘసేవా కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## బిఆర్ఎస్ గురుకులబాటతో ప్రభుత్వంలో చలనం: మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 14:** బీఆర్ఎస్ గురుకుల బాటతో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎట్టకేలకు చలనం వచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు గురుకులా పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం తీరును విమర్శిస్తూ శనివారంనాడు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలు అధిరోహిస్తే.. ఏడాది కాంగ్రెస్ పాలనలో విద్యార్థులను ఆసుపత్రి మెట్లు ఎక్కించారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సామాన్య విద్యార్థులు, తల్లిదండ్రుల్లో భయాందోళనలు కలిగాయని, సంక్షేమ పాఠశాలలను సంక్షోభంగా మార్చి భయాందోళనకు గురి చేశారని ఆరోపించారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారని వ్యాఖ్యానించారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి అని పేర్కొన్నారు. 'కెమెరాల ముందు హంగామా చేయడం కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి.. ఎట్లుండే తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ' అని కేటీఆర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## మహిళపై చిరుత దాడి

**ఆదిలాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** ఆదిలాబాద్ జిల్లాలో జనావాసాల్లో పులుల సంచారం కొనసాగుతూనే ఉంది. పులుల నుంచి ముప్పు ఉండటంతో స్థానికులు ఆందోళనకు గురౌతున్నారు. తాజాగా బజార్ హత్నూరా మండలంలో చిరుతపులి దాడి జరిగింది. ఓ మహిళపై చిరుత దాడి చేయడంతో ఆమె ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. చిరుతపులి దాడి సమయంలో మహిళ గట్టిగా కేకలు వేయడంతో గ్రామస్తులు అక్కడకు చేరుకున్నారు. గ్రామస్తులను చూసి చిరుత భయపడి పారిపోయింది.



ఈ ఘటన తర్వాత గ్రామస్థులందరూ భయాందోళనకు గురౌతున్నారు. అటవీ ప్రాంతం సమీపంలో ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతుండటంతో వారికీ నిద్రపట్టడం లేదు. గ్రామస్తులు ఈ సమస్యను ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చర్యలు తీసుకుని చిరుతను పట్టుకోవాలని కోరుతున్నారు. అటవీ శాఖ అధికారులు గ్రామస్తులకు కొన్ని సూచనలు చేశారు. ఒంటరిగా బయట తిరుగవద్దని, రాత్రి సమయంలో తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి వెళ్లేటప్పుడు కర్ర లేదా ఆయుధాన్ని వెంట తీసుకెళ్లాలని సూచించారు. పులల జాడ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సర్కారు సంకల్పం

### భూసేకరణ ప్రారంభించాలని మార్కింగ్ వేసిన అధికారులు

### మాజీమంత్రి జానారెడ్డి, బాలకృష్ణ నివాసాల వద్ద కూడా..

### ఎలా ముందుకుపోవాలో తలలు పట్టుకుంటున్న అధికార యంత్రాంగం

**హైదరాబాద్ (పంజగుట్ట), డిసెంబరు 14, ప్రభాత వార్త:** హైదరాబాద్ నగరంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతంలో వాహనదారులు ప్రాణసంకటంగా మారిన ప్రధాన రహదారి విస్తరణకు పూనుంది. ముఖ్యంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్ ఫార్మేటివ్ ప్రాజెక్ట్ కింద 1090 కోట్లతో 8 స్టీల్ బ్రిడ్జులు, ఆరు అండర్ ఎపాస్‌ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసి వారం రోజుల్లో టెండర్లు పిలిచేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్లు నిర్మాణానికి అవసరమైన పిల్లర్లు వేయాల్సిన ప్రాంతాల్లో భూపరీక్షలు జరిపి ఆయా ప్రాంతాలను గుర్తించిన అధికారులు మార్కింగ్ ప్రక్రియ చేపట్టారు. గత వారం రోజులుగా ముమ్మరంగా ఈ పనులు జరుగుతున్నాయి. బంజారాహిల్స్ రోడ్డునంబర్ 12 లో ఉన్న మాజీమంత్రి జానారెడ్డి ఇంటికి సంబంధించిన కాంపౌండ్ వాల్‌తో పాటు జూబ్లీహిల్స్ రోడ్డునంబర్ 45 లోని సినీ హీరో, ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ ఇంటిభాగంలో కొంతమేర భూసేకరణ కింద పోతుందని అధికారులు అంటున్నారు. ఈ విషయంలో మార్కింగ్ వేయడానికి వెళ్ళిన వారిపై జానారెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. వీరే కాక ఈ మార్గంలో భూసేకరణ చేయాలంటే పలువురు సినీ రంగానికి చెందిన ప్రముఖులతో పాటు ఆర్థికంగా బలవంతులు, రాజకీయ నేతలు కూడా ఉన్నారని, దీంతో భూసేకరణ క్లిష్టతరంగా మారనుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కేబీఆర్ పార్క్ చుట్టూ రహదారి విస్తరణ చేపట్టాల్సి ఉన్నది. టీడీపీ కార్యాలయం పక్కన మినహా చుట్టూ రోడ్డును విస్తరించనున్నారు. ప్రస్తుతం వంద అడుగుల మేర ఉన్న ఈ రోడ్డును 120 అడుగులకు విస్తరించనున్నారు. జానారెడ్డితో పాటు బాలకృష్ణ సైతం తన స్థలంలో భూసేకరణను వ్యతిరేకిస్తున్నట్లు అనధికారిక సమాచారం. కేబీఆర్ పార్క్ చుట్టూ మార్కింగ్ వేయడానికి అధికారులు పట్టుదలగా ఉన్నారు. బాలక్రిష్ణ ఇంటి దగ్గర నుండి భారతీయ విద్యా భవన్ వద్ద వరకు భూసేకరణ క్లిష్టతరంగా మారుతుందని అధికారులు అంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఇక్కడ తలపెట్టిన నిర్మాణాలను, పనులను వెంటనే ప్రారంభించాలని పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తుంది. అటు అధికారులు కానీ, ఇటు నేతలుకానీ అధికారికంగా నోరు మెదపలేదు.

## సామ్రాజ్యవాద యుద్ధ సంస్కృతిపై ఐక్యఉద్యమం అవసరం

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పిలుపు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 14 ప్రభాతవార్త:** అరుణోదయ సంస్కృతిక సమాఖ్య 50 వసంతాల సభలు శనివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు నుండి ప్రజాకలల ప్రదర్శనలతో ఎర్రజెండాల రెపరెపలతో ఘనంగా ప్రారంభమై డప్పు, డోలు, గుసాడి మర్ఫా, కోలాటం, జెముడికా, ఒగ్గుడోలు, శారద గాండ్లు తదితర సాంప్రదాయ నృత్యాలతో ఉదయించే సూర్యుని గుర్తు గల అరుణోదయ జండాలతో అత్యంత ఆకర్షణీయంగా సాగింది. అరుణోదయ ఉభయ రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ కార్యదర్శి మల్సూర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బోయ సుంకులు, సుధాకర్ తదితరులతో పాటు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జయదీర్ తిరుమలరావు ప్రొ. నాగేశ్వరరావు, ఆచార్య కట్టా భగవంత రెడ్డి ప్రొ. కొల్లాపురం విమల, ప్రొఫెసర్ మనోజ, తెలంగాణ, ఏపీ రైతు కూలీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కర్నాకుల వీరాంజనేయులు పటోళ్ల నాగిరెడ్డి, శివీజూ (స్త్రీ విముక్తి) సుజ్ఞానమ్మ అరుణ, శిదీళిగి (విజృంభన) నాయకులు అల్లూరి విజయ్, ఎ.పి. సతీష్ తదితరులు ర్యాలీ వెంట నడిచారు. అరుణోదయ పూర్వ నాయకులు అంబిక, ప్రొఫెసర్ వినయ్‌బాబు తదితరులు హాజర య్యారు.

ర్యాలీ అనంతరం సీనియర్ అరుణోదయ నాయకులు కానూరి సహచరులు బోయ సుంకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులతోపాటు విమలక్క ముఖ్యఅతిథి జ్ఞాన అలోసియస్, ప్రారంభో ఉప న్యాసకులు కే.శ్రీనివాస్ తదితరులను పోతుల రమేష్ వేదిక మీదికి ఆహ్వానించారు. అలాగే ముంబై, కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రజాసాంస్కృతిక సంఘాలకు చెందిన అనేకమంది సౌహార్ద ప్రతినిధులు హాజరయ్యారు.



కార్యక్రమంలో పాల్గొన్న గాయనీ విమలక్క, జ్ఞాన అలోసియస్, కె.శ్రీనివాస్ తదితరులు



శనివారం ఉదయం జైలు నుంచి విడుదలైన అనంతరం తల్లిదండ్రుల వద్దకు వచ్చిన అల్లు అర్జున్

## అల్లు అర్జున్ అరెస్టు.. విడుదల.. ఇలా

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టు తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా సినీ వర్గాలో సంచలనం రేపింది. కాగా ఈ అరెస్టుకు సంబంధించి ఎప్పటికప్పుడు జరిగిన వివరాలు ఇలావున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలు. చిక్కడపల్లి పోలీసులు జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు. అక్కడ కొంతసేపు మాట్లాడిన తరువాత అర్జున్‌ను కారులో తమ వెంట పోలీసు స్టేషన్ కు తరలించారు. ఆ సమయంలో అల్లు అరవింద్ వస్తానని పోలీసుల కారు ఎక్కేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలు. అల్లు అరవింద్, అల్లు శిరీష్, నిర్మాత దిల్ రాజు మరికొందరు సినీ ప్రముఖులు చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు వచ్చారు. మధ్యాహ్నం. రెండు గంటలు. విశ్వంభర సినిమా షూటింగ్ రద్దు చేసుకుని మెగాస్టార్ చిరంజీవి తన సతీమణి సురేఖతో కలిసి హుటాహుటిన అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్నారు. కొద్దిసేపటికి నాగబాబు కూడా వచ్చారు. మధ్యాహ్నం. 2.00 గంటలు. అల్లు అర్జున్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు. 2.50 గంటలు. అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు పూర్తి. మధ్యాహ్నం 3.20 గంటలు నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్ తరలింపు. మధ్యాహ్నం 3.40 గంటలు విచారణలో భాగంగా నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌ను నిందితుడుగా తేల్చి రెండు వారాల రిమాండు విధించింది. సాయంత్రం 4.20 గంటలు. అల్లు అర్జున్‌ను నాంపల్లి కోర్టు నుంచి చంచల్‌గూడకు తరలించే ప్రక్రియ మొదలు. సాయంత్రం 5.00 గంటలు. చంచల్‌గూడ జైలుకు అల్లు అర్జున్ తరలింపు. సాయంత్రం 5.30 గంటలు. అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు. రాత్రి ఏడు గంటలు. అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు చంచల్‌గూడ జైలుకు వెళ్లారు. రాత్రి 10.30 గంటలు. మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల ప్రతిని అల్లు అర్జున్ తరపు న్యాయవాది చంచల్‌గూడ జైలు అధికారులకు అందజేశారు. రాత్రి 11 గంటలు. అల్లు అర్జున్ బెయిల్ ప్రక్రియ ఆలస్యం అవడంతో శుక్రవారం రాత్రి విడుదల చేయబోమని, శనివారం ఉదయం విడుదల చేస్తామని జైలు అధికారుల ప్రకటన. శనివారం ఉ. 6.40గంటలు. అల్లు అర్జున్ చంచల్ గూడ జైలునుంచి విడుదల. తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి కారు లో నేరుగా జూబ్లీహిల్స్‌లోని గీతాఆర్ట్స్ కార్యాలయంలో వెళ్లారు. అక్కడ గంటకుపైగా గడిపాక నేరుగా ఇంటికివచ్చిన బన్నీ. ఉ. 11 గంటలు..అల్లు అర్జున్‌ను పరామర్శించేందుకు సినీప్రముఖులు ఆయన ఇంటికి వచ్చారు.

## ఉద్యమం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** ఉద్యమం సమయం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తామని




రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు, తెలంగాణ అస్థిత్వం తదితర అంశాలపై జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అధ్యక్షతన వహించగా సమావేశానికి దేశపతి శ్రీనివాస్, మాజీ ప్రభుత్వ సలహాదారు రమణాచారి, వకుళాభరణం కృష్ణమోహన్ రావు, జూలూరి గౌరీ శంకర్, ఆయాచితం శ్రీధర్, తేలు విజయ, దేవీప్రసాద్, కవులు, కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మన సంస్కృతిపై దాడి జరుగుతుంటే ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ తల్లిపై ప్రేమ లేదని.. కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి రూపం మార్చారన్నారు. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజాన్ని చూసినట్లుంటుందని.. అందరం కలిస్తేనే అందమైన సమాజం అవుతుందన్న సందేశం ఇచ్చేది బతుకమ్మ అని.. అలాంటి బతుకమ్మ తెలంగాణ తల్లి చేతిలో లేకపోతే తెలంగాణ సమాజంలో స్నేహశీలత, సుహృద్భావం ఎలా కనిపిస్తుంది ? అంటూ ప్రశ్నించారు. మన అస్థిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదని.. కానీ, అలాంటి ప్రయత్నాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అవసరం మనకు ఉందన్నారు. ఉనికి, సంస్కృతిపై దాడి జరుగుతుంటే మాట్లాడకపోతే చరిత్ర మనల్ని క్షమించదన్నారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ పునర్నిర్మాణంలో రేవంత్ రెడ్డి ఎక్కడా లేరని తెలంగాణ పునర్నిర్మాణ సమయంలో రేవంత్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేశారన్నారు. ఉద్యమకాలంలో ఉద్యమకారులపై తుపాకీ ఎక్కిపెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని కవిత గుర్తు చేశారు. తాము ఉద్యమ సమయంలో నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తామని.. ఒక చేతిలో జొన్నకర్ర, మరొక చేతిలో బతుకమ్మ ధరించిన తెలంగాణ తల్లి వైభవంపై పద్యాలు, కవితలు రచించి పుస్తకాలు జాగృతి తరఫున వెలువరించనున్నట్లు పేర్కొన్నారు.

## భూతగాదాల్లో వ్యక్తి దారుణ హత్య

### సోదరుడు, అతని కుటుంబసభ్యులే హత్యకు కారణం

### తండ్రీకొడుకుల కళ్లలో కారంకొట్టి దారుణం

### సంఘటన స్థలంలో డాగ్‌స్క్వాడ్‌తో గాలింపు

**కాటారం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** భూమి తగాదాల్లో అన్నను తమ్ముడు అతని కుటుంబసభ్యులు హత్య చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరాంపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మారపాక సారయ్య అతని తమ్ముడు సమ్మయ్య, మరో తమ్ముని భార్య మారుపాక లక్ష్మిలకు గత కొంతకాలంగా భూమి విషయంలో గొడవలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ భూమికి సంబంధించి 8 నెలల క్రితం గ్రామానికి చెందిన పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించినట్లు తెలిపారు. వారి వాటాలు పంచుకున్న అనంతరం మిగిలిన 5 గుంటల భూమిని సారయ్యకు ఇవ్వవలసిందిగా పెద్దమనుషులు నిర్ధారించారు. ఇట్టి భూమి గురించి శుక్రవారం అతని తమ్ముడైన సమ్మయ్యను, మరో తమ్ముని భార్య లక్ష్మిని తనకు ఇవ్వవలసిన 5 గుంటల భూమి ఇవ్వాలని కోరాడు. అయితే వారు గతంలో నిర్ణయించిన పెద్ద మనుషుల తీర్మానానికి ఒప్పుకోకపోగా భూమి ఇవ్వనంటే ఇవ్వమని తెగేసి చెప్పినట్లు పేర్కొన్నారు. కాగా అదే పెద్ద మనుషులను పిలిచి పంచాయతీ జరిపిస్తామని చెప్పి సారయ్య అక్కడి నుండి తన నివాసం ఉంటున్న భూపాలపల్లికి వెళ్లి పోయాడు. కాగా శనివారం ఉదయం తిరిగి సారయ్య తన కొడుకు శ్రీరామ్‌తోపాటు వచ్చి దేవరాంపల్లి గ్రామంలో తన కులపెద్ద మనుషులతో పంచాయతీ నిర్వహించగా వాళ్ళ గతంలో ఇచ్చిన తీర్మానం ఒప్పుకోలేదు. అయితే ఇట్టి విషయాన్ని వాళ్ల భార్య అంకమ్మకు మరియు చిన్న కొడుకు అంజికి తెలియజేసి పోలీస్‌స్టేషన్ పోయి ఫిర్యాదు చేద్దామని చెప్పి వారిని రమ్మని చెప్పినట్లు తెలిపారు. దేవరాంపల్లి బస్టాండ్‌కు వెళ్లి వస్తున్న క్రమంలో గంధం సమ్మయ్య ఖాళీ స్థలం వరకు వచ్చేసరికి మారుపాక సమ్మయ్య, సమ్మయ్య కొడుకు అంజి, మారుపాక కిరణ్ అనువారు గొడ్డలి, ఇనుప సుత్తి, ఇనుపరాడ్డుతో మారుపాక లక్ష్మి, మారుపాక స్వప్న అనువారు చేతిలో కారంపొడి పట్టుకొని ఒక్కసారిగా కళ్లలో కారంపొడి కొట్టి విచక్షణ రహితంగా సారయ్య, అతని కొడుకు శ్రీరామ్‌పై దాడి చేశారు. వారివెంట తెచ్చుకున్న గొడ్డలి సుత్తి రాడ్లతో సారయ్యపై దాడి చేయగా సారయ్య రక్తం మడుగులో పడి కొట్టుకుంటున్న సారయ్యను చూసి కొడుకు శ్రీరామ్ కళ్లలో కారంపొడి పడినప్పటికీ అక్కడి నుండి తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి డాగ్‌స్క్వాడ్ చేరుకొని ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు.



సారయ్య(ఫైల్)

అదే సమయానికి అక్కడికి చేరిన సారయ్య భార్య అంకమ్మ, చిన్న కొడుకు అంజి, గ్రామస్థుల సహాయంతో రక్తం మడుగులో ఉన్న సారయ్యను మహదేవపూర్ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే మారుపాక సారయ్య మృతి చెందినట్లు తెలిపారు. మారుపాక సారయ్య పెద్ద కొడుకైన శ్రీరామ్ ఫిర్యాదు మేరకు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ కేసు నమోదు చేసుకొని, కాటారం సిఐ ఈ.నాగార్జున రావు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## సంక్షేమ హాస్టల్ పిల్లలకు కొత్త మెనూ

### రెండుసార్లు మటన్, నాలుగుసార్లు చికెన్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూ ప్రారంభకానుంది. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు రుచికరమైన భోజనం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కొత్త మెనూను అందించాలని నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా కొత్త మెనూ ఈ రోజు నుంచే అమలు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇటీవల వసతి గృహాల్లో పౌష్టికార లోపం వల్ల విద్యార్థులు తీవ్ర అస్వస్థతలకు గురైన ఘటనలు చాలానే జరిగాయి. దీంతో అలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు విద్యార్థులకు పౌష్టికారం అందించాలని ఉద్దేశంతో కొత్త మెనూను ప్రారంభిస్తోంది. నెలకు రెండు సార్లు లంచ్‌లో మటన్, నాలుగు సార్లు చికెన్ పెట్టనున్నారు. ఇక మిగతా రోజుల్లో ఉడికించిన కోడి గుడ్డు, కిచిడీ, ఇడ్లీ, వడ, పూరి, బోండా, పులిహోరాతో పాటు రాగి జావ, పాలు వంటివి ఇవ్వనున్నారు. ఇక బ్రేక్ సమయాల్లో ఏదైన పండుతో పాటు పెసర్లు, బటానీలు, మిల్లెట్ బిస్కెట్లు ఇవ్వనున్నారు. ఇలా ఒక్కో వారానికి ఒక్కో మెనూ ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇప్పటి వరకు ప్రభుత్వ హాస్టళ్లలో కేవలం చికెన్ మాత్రమే పెడుతున్నారు. కానీ ఇకపై నెలలో మొదటి, మూడో ఆదివారం మధ్యాహ్నం సమయంలో విద్యార్థులకు బగారా రైస్, మటన్ కర్రీ పెట్టనున్నారు. నెలలో మొదటి, మూడో బుధవారంతో పాటు రెండు, నాలుగో ఆదివారం బగారా రైస్ తో పాటు చికెన్ కర్రీ వడ్డించనున్నారు.

## రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** ఇకపై రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. ఈ ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు, నాణ్యతకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శనివారం ఆయన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధిస్తున్న గనులను, ఏరియాలను ఆయన అభినందిస్తూ, అదే సమయంలో వెనుకబడి ఉన్న ఏరియాలు ఇప్పుడు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాల సాధన, నాణ్యతే కాకుండా, కార్మికుల రక్షణకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యత తగ్గినట్లయితే వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏరియాలో పై అధికారులనుంచి కిందిస్థాయి వరకు దీనిపై ప్రత్యేకశ్రద్ధ చూపించాలని ఆదేశించారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మరో ఇద్దరు విడుదల

**హైదరాబాద్, (చిక్కడపల్లి) డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన తొమ్మిది మందిలో మరో ఇద్దరు బెయిల్‌పై శనివారం నాడు విడుదలయ్యారు. ఈ కేసులో టాలీవుడ్ హీరో అల్లుఅర్జున్ సహా 9 మంది అరెస్టవడం తెలిసిందే. ఇందులో అల్లు అర్జున్‌కు హైకోర్టు శుక్రవారం సాయంత్రం మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన శనివారం ఉదయం విడుదలయ్యారు. అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సమయంలోనే ఇదే కేసులో అరెస్టయిన కలిగిన పెద్దరాం రెడ్డి(70), చిన్నరాంరెడ్డి (వీరిద్దరు సంధ్య థియేటర్ భాగ స్వాములు)లను విడుదల చేయాలని హైకోర్టు ఆదేశించడం తెలిసిందే. దీంతో వీరిద్దరి బెయిల్ ప్రక్రియ కూడా అల్లు అర్జున్ బెయిల్‌తో పాటే సాగింది. దీంతో ఉదయం ఆరు గంటల 40 నిమిషా లకు అల్లు అర్జున్‌తో పాటు పెద్ద రాంరెడ్డి, చిన్న రాంరెడ్డిలు విడుదల య్యారు. ఈ కేసులో సందీప్ (సంధ్య థియుటర్ భాగ స్వామి), నాగరాజు (మేనేజర్), గంధం విజయ్‌చందర్ (లోయర్ బాల్కానీ మేనేజర్)తో పాటు ఉద్యోగులు పర్వేజ్, వినయ్ కు మార్, మేనేజర్ పంతోష్‌లు చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు.

## ఐటి కారిడార్‌లో టిప్పర్ బీభత్సం

### అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనానికి ఢీ..

### సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి, మరొకరికి తీవ్రగాయాలు



ప్రమాదంలో మృతిచెందిన చల్లా లోహిత్(ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 14, ప్రభాతవార్త:** గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో అర్ధరాత్రి ఓ టిప్పర్ బీభత్సం సృష్టించింది. అతి వేగంగా దూసుకు వచ్చిన ఓ టిప్పర్ ముందున్న ద్విచక్ర వాహాన్ని ఢీకొట్టి, దానిపైకి ఎక్కించాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం మీద ఉన్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, మరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఖమ్మం జిల్లా బయ్యారం పరిధిలోని ఉప్పలపాడు లక్ష్మీనరసింహాపురంకు చెందిన చల్లా లోహిత్(24) ఉద్యోగం నిమిత్తం నగరానికి వచ్చి గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. తన సోదరుడు చల్లా నవనీత్‌తో కలిసి గౌలిదొడ్డిలోని జగన్‌రెడ్డి మెన్స్ పిజి హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా లోహిత్ శనివారం తెల్లవారు జామున 1 గంట ప్రాంతంలో తన ద్విచక్రవాహనం (టిజి15సి 0419) మీద తన స్నేహితుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి నుంచి నగరానికి వచ్చి బిహెచ్ఈఎల్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న రావిపూడి సాయిమహేష్‌బాబు (24)తో కలిసి వస్తున్నాడు. వీరు ద్విచక్రవాహనం మీద ఐటి కారిడార్ పరిధిలోని అన్వయ కన్వెన్షన్ సెంటర్ వైపు నుంచి గౌలిదొడ్డి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో మార్గమద్యలో యుఎస్ కాన్సులేట్ రహదారి సమీపంలో వీరు వస్తున్న ద్విచక్రవాహానాన్ని వెనుక నుంచి అతివేగంగా, నిర్లక్ష్యగా దూసుకువచ్చిన టిప్పర్ (టిఎస్12యుఎ 7591) ఢీకొట్టింది. టిప్పర్ అతివేగంగా ఉండడం, టిప్పర్ డ్రైవర్ వద్దే అశోక్ నిర్లక్ష్యంగా టిప్పర్ నడుపడంతో బైక్‌ను ఢీకొట్టిన తరువాత కంట్రోల్ కాకపోవడంతో బైక్ మీదకు ఎక్కింది. ఈ ప్రమాదంలో ద్వివక్రవాహనం మీద ఉన్న లోహిత్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ మీద ఉన్న మరో యువకుడు సాయి మహేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు వెంటనే సంఘటనా స్థలికి చేరుకొని తీవ్ర గాయాలైన సాయి మహేశ్‌ను చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు మృతుడి సోదరుడు నవనీత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన సాయిమహేశ్ పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

## పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి

### శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్‌డైట్ అమలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, బ్యూరో డిసెంబరు 14, ప్రభాతవార్త :** పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదా2పురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలభై శాతం కాస్మొటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకున్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు. ఖర్చు పెట్టె ప్రతి రూపాయి పేదవారికి చెందే విధంగా అధికారులు సహకరించాలని, పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీలు సద్వినియోగం చేయాలని మంత్రి అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వంత పిల్లలా చూసుకోవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ. 5 కోట్లతో జి ప్లస్ 3 గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్ ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని, సుందరీకరణ, జనరేటర్, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక స్థోమత లేని పేదలు ఎందరో తమ కన్న బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తారు. ప్రభుత్వమైతే, పేద విద్యార్థులకు మంచివిద్య అందించడానికి అండగా ఉంటూ ఉచితవిద్య, వసతి భోజనం అందిస్తూ వారివిద్యా వికాసానికి తోడ్పాటును, బాల బాలికలకు కార్పొరేట్ స్థాయివిద్యనూ అందిస్తున్నామని చెబుతున్నారు. కానీ ఆ మాటలు ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం, ఆహారం కల్తీ జరగడం, ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థత, హాస్టల్లోకి విష, వన్యప్రాణులు రాక భయాందోళనలు, చివరకు రాజకీయాలతోనేడు సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లు కొట్టుమిట్టాడుతున్నాయి. హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించకపోతే హాస్టల్ అంటే ధడేల్ అనే పరిస్థితి ఉంది. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ సమస్యలు రావడానికిప్రధాన కారణం ప్రభుత్వాలు మెస్‌చార్జీలు పెంచకపోవడం, ఒకవేళ నాలుగైదేళ్లకు పెంచినా అరకొరగా పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపోవడం, మరోపక్క అవినీతికి పాల్పడడం వంటి చోటు చేసుకుంటున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు మాత్రంకొండెక్కాయి. మెనూ ప్రకారం భోజనం ఉంటుంది. కానీ వండే వంటలకు సంబంధించి కొన్నినాసిరకం వస్తువుల వినియోగిస్తున్నారు. కూరగాయలు కుళ్లిపోయి రావడం జరుగుతోంది. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో కూడా అధికారులు, పాలకులు నిర్లక్ష్యంచేయడంవల్ల విద్యార్థులుఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గదుల్లో ఫ్యాన్లు, సరిపడ లైట్లుకూడా లేవు. పురుగులు, అపరి శుభ్రంగా మారిన టాయిలెట్లతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. మంచిసలహాలు, సూచనలుఇవ్వాల్సిననప్రతిపక్షాలు గురుకులాలు, హాస్టళ్లను

# సంక్షేమ గురుకులాలను పట్టించుకునేదెవరు?

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో సంక్షేమ గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. మౌలిక సదుపాయాలు లేక, ఆలనా పాలన లేక హాస్టళ్లు అస్తవ్యస్తంగా మారి విద్యార్థుల పాలిట శాపాలుగా పరిణమిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు దాదాపు 1000కి పైగా ఉండగా ఇందులో ఐదు సొసైటీల విద్యార్థులు మూడు లక్షల పైననే ఉన్నారు. గత కొన్నేళ్లుగా పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 500లకు పైగా మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అధ్వాన్న పరిస్థితికి అద్దం పడుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సమీకృత సంక్షేమ హాస్టళ్లు 2000 పైన ఉన్నాయి. ఇందులో పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు 497, ప్రీమెట్రిక్ హాస్టళ్లు 1523 ఉన్నాయి. అన్నిహాస్టళ్లలో కలిపి 3 లక్షల 50 వేలకు పైబడి విద్యార్థులు ఉంటున్నారు. వాస్తవానికి వేసవిసెలవుల్లో దాదాపు నెలన్నర పాటు వసతి గృహాలన్నీ మూసి ఉన్నా తిరిగి తెరిచే నాటికి వాటిని చక్కదిద్దాల్సిన సంక్షేమశాఖలు ఏమాత్రం పట్టించుకోకపోవడం సమస్యగా మారింది. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, సాధారణ గురుకులాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించింది. అపరిశుభ్ర వాతావరణం, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు లేకపోవడం, వాతావరణ మార్పులు, నాసిరకం, అపరిశుభ్ర ఆహారంతో ఫుట్ పాయిజనింగ్, జ్వరాలు, వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే మెస్ చార్జీలతో కనీస ప్రమాణాల మేరకు పౌష్టికాహారం పెట్టే పరిస్థితి లేకుండాపోతోంది. చాలామంది విద్యార్థుల్లో రక్తహీనత సమస్య తలెత్తుతోంది. అనారోగ్యానికి గురయ్యే విద్యార్థుల చికిత్సకు వెల్‌నెస్ గదులు ఏర్పాటు కాలేదు. పలు గురుకులాల్లో ప్రాథమిక వైద్యం కూడా అందడం లేదు. ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యార్థులకు అనారోగ్య సమస్యలొస్తే వెంటనే సహాయం, సూచనలు చేసేందుకు ఏర్పాటైన పనేషియా హెల్త్ కమాండ్ సెంటర్ ఏడాది కాలంగా పనిచేయడం లేదు. కొత్త కేంద్రం ఏర్పాటు కూడా నత్తనడకగా సాగుతోంది. యేటా ఒక్కో గురుకులంలో దాదాపు 6వేలమంది వరకూ జ్వరాల బారిన పడుతున్నారు. మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా వందలాది సంఖ్యలోహాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఒకే భవనంలో రెండు మూడు హాస్టళ్లు ఉన్న పరిస్థితి. కొన్ని పక్కా హాస్టల్స్ శిథిలావస్థకు చేరుకోవడం, పెచ్చులూడిపోవడం, చుట్టూ ప్రహరీ లేకపోవడంతో సంక్షేమ హాస్టళ్ళ, గురుకులాల విద్యార్థులు బాధలు భరించలేక సమస్యల పరిష్కారం కోసం నేడు రోడ్డు ఎక్కి తీవ్ర ఆగ్రహ నిరసనలు తెలియజేస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వాలు సంక్షేమ హాస్టళ్ళ,



గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి, నిధులు కేటాయించి, ఎప్పటికప్పుడు మెస్‌చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించి ఉంటే ఉంటే విద్యార్థులకు ఇన్ని ఇబ్బందులు ఉండకపోవు. ప్రధానంగా పేద పిల్లలకు వసతికల్పించే సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టిస్తుంది. గత ప్రభుత్వపాలనలో42మంది గురుకుల విద్యార్థులుపాముకాట్లు, ఇతర వాటితో మరణించినా, ప్రస్తుత ప్రభుత్వ హాయంలో 36మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 500లకు పైగా మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం సంక్షేమ హాస్టళ్ల అధ్వాన్న పరిస్థితికి అద్దంపడుతుంది. అందులో ఇద్దరు విద్యార్థులు జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలోమృతి చెందారు. సూర్యాపేట బీసీ గురుకులంలో జులై 16న ఐదో తరగతి బాలికకు జ్వరం వచ్చింది. పరిస్థితి విషమించడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆ బాలిక చనిపోయింది. ములుగు ఎస్సీ గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థిని అగస్టు 9న భవనం పైనుంచి దూకి ఆత్మ హత్యా యత్నానికి పాల్పడింది. జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ గురుకుల కళాశాలలో 15రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో చనిపోగా, మరోనలుగురు అస్వస్థతకు గురైయారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 12మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీటిని గుర్తించిన గురుకుల సిబ్బంది హుటాహుటిన వారిని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. భువనగిరి జిల్లా గురుకుల పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న ప్రశాంత్ (13)అనే విద్యార్థి మరణించడం సంచలనంఅయింది. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో అక్టోబరు 31వ తేదీ దీపావళి రోజున ఫుడ్ పాయిజన్ జరిగింది. మొదట 30 మంది విద్యార్థినులు తదుపరి మరో రెండు రోజుల్లో ఇంకో 30 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతలకు గురయ్యారు. ఇద్దరు విద్యార్థుల మృతికి కారణమైన పెద్దాపూర్ గురుకులంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం ఉన్నప్పటికి కనీస సౌకర్యాలు లేక పిల్లలు పట్టించుకునే వారు కానరాక దుర్భర పరిస్థితిల్లో పిల్లలు చదువుకునే దుస్థితినెలకొంది. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గురుకులం అపరిశుభ్రమైన వాతావరణంలో బెడ్స్ లేక నేలపై బుక్కులు, నిత్యావసర వస్తువుల మధ్యన కాలం వెల్లదీసే పరిస్థితులు నెలకొన్నాయి. కరెంట్ ఉన్నా ఫ్యాన్‌లుండవు. డైనింగ్ హాల్ ఉన్నా మెను ప్రకారం భోజనం పెట్టరు. గ్రౌండ్ ఉన్నా ఆడుకునేలా పరిసరాలు అనుకూలంగా లేని పరిస్థితులు ఉన్నాయి. ఇదే పరిస్థితులు రాష్ట్రంలోని వందలాది గురుకులాలు, హాస్టళ్లలో ఇదే దుస్థితి నెలకొంది. రాష్ట్రంలోని పలు గురుకులాల్లో అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడం, పారిశుధ్య లోపాలు తదిర కారణాలతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మరోపక్క రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ గురుకులాలకు అక్టోబరులో తాళాలు పడ్డాయి. అద్దె చెల్లించలేదని గురుకులాలకు భవనాల యజమానులు తాళలు వేశారు. తొమ్మిది నెలలుగా సంక్షేమ శాఖల అధికారులు అద్దె చెల్లించనందుకు గాను నిరసనగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలు, వసతి గృహాల విధులకు అంతరాయం కలిగించారు. దీంతో దసరా సెలవుల తర్వాత స్కూళ్లకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయట పడిగాపులు కాయల్సి వచ్చింది. భూపాలపల్లి, హుజూర్‌నగర్, భువనగిరి, వరంగల్, తాండూరు, బెల్లంపల్లి, తుంగతుర్తి తదితర ప్రాంతాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలు, వసతి గృహాలకు తాళాలు వేసి అద్దె చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలోని గురుకుల సొసైటీలన్నింటికీ ఇటీవల ప్రభుత్వం ఖరారు చేసిన పని వేళలు జైలు మాన్యువల్ కన్నా దారుణంగా ఉన్నాయి. జైల్లో ఖైదీలకు వర్తింపజేసేట్టు విద్యార్థులకు టైం టేబుల్ అమలు చేయటం వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం 5 గంటలకే నిద్రలేపి రాత్రి 9 గంటల వరకు విశ్రాంతి లేకుండా, వ్యక్తిగత సమయం ఇవ్వకుండా చేయటంతో విద్యార్థులు అలసిపోతున్నారు. దాంతో తరగతి గదుల్లో క్లాసులు జరుగుతుండగానే నిద్ర వచ్చేస్తున్నది. అటు పాఠాలు కూడా బుర్రకు ఎక్కడం లేదు. ప్రభుత్వం మార్చిన పనివేళలతో విద్యార్థులు విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు సమస్యలతో సతమతమవుతుంటే మొన్నటివరకు ప్రభుత్వాన్ని నడిపి ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ ఆద్యాయన కమిటీ వేసింది. పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఇటీవల ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కమిటీ వేశారు. నాలుగైదు రోజుల్లో 20 నుంచి 30 సంక్షేమ హాస్టళ్లు గురుకుల పాఠశాలను కమిటీ సందర్శించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని బిఆర్ఎస్ ప్రకటించింది. ఇదే సమయంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్షమే ఇందుకు కార ణమని కౌంటర్ ఎటాక్ ఇస్తోంది. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌కు ప్రతిపక్షమే వ్యూహాత్మకంగా ప్లాన్ చేసిందని ఆరోపణలు చేస్తోంది. ఈ సంఘటనల్లో ప్రవీణ్‌కుమార్ పాత్రపై విమర్శలు ఎక్కుపెడుతోంది. ఇలా అధికార, ప్రతిపక్షాలు గురుకులాలు, హాస్టళ్లలోని అసలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేయకుండా ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ రాజకీయాలకు పాల్పడటం సరికాదు. ●

పశ్చిమ బెంగాల్

ఏ ముహూర్తాన ' ఇండియా కూటమి' ప్రారంభమైనదో కానీ, మొదటి నుంచి బుడిబుడి అడుగులతోనే నడుస్తోంది. ఆ అడుగులు ఇప్పుడు మరింతగా తడబడుతున్నట్లుగా కనిపిస్తోంది. కూటమిలో తాజాగా సంభవిస్తున్న పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే దానిలోని పార్టీలన్నీచెరో పక్కకు లాగుతున్నట్లే అనిపిస్తుంది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించినంతగా సీట్లు సాధించకపోవడంతో ఇక ఆ పార్టీకి లేచే సత్తాలేదనే అభిప్రాయానికి కూటమిలోని పార్టీలన్నీ వచ్చినట్లుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ నుంచి పగ్గాలు తప్పిస్తే అవి ఎవరి చేతికివ్వాలనే మీమాంస అందరిలో అధికమవుతోంది. కొందరు ఇప్పటికే వేలును మమతా బెనర్జీవైపు చూపడం ఆరంభించారు. 'నాయకత్వం' అనేసరికి ఆమెలోనూ ఆశలు చిగురిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు 'ఒకవేళ ఇండియా కూటమి అధికారంలోకి వచ్చినా మేము ప్రభుత్వంలో చేరకుండా బయటి నుంచే మద్దతు ఇస్తా'మన్న మమత ఓ నలుగురు సీనియర్ నేతలు తనకు మద్దతు పలికేసరికి ప్లేటుమార్చి 'కూటమి నాయకత్వం స్వీకరించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు' అంటూ ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లోటిఎంసి ప్రభుత్వం దృఢంగా ఉన్నట్లే తమిళనాడులోని డిఎంకె కూడా అంతే దృఢత్వంతో ఉంది. నిజానికి కాంగ్రెస్ కూడా కొన్నిచోట్ల మంచి ఫలితాలే సాధించింది. ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చి వయనాడ్ నుండి ఘనవిజయం సాధించడంతో ఆ పార్టీ మరింత జోష్‌తో కనిపిస్తోంది. ఈ పరిస్థితిలో కూటమి నాయకత్వం నుంచి కాంగ్రెస్‌ను తప్పించి మరోపార్టీకి అప్పగించాలని కొందరు నేతలుభావించడంతో వ్యూహరచన సక్రమంగానే ఉన్నదా? అనే అనుమానం కూడా వినిపిస్తోంది. కూటమిలోని మరో ప్రధాన పార్టీ అయిన ఆప్ మొదటి నుంచి అంటీముట్టకుండా కొనసాగుతోంది. మరో రెండు నెలల్లో జరగనున్న ఢిల్లీ ఎన్నికల్లో తాను ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించడమేగాక, ఇప్పటికే రెండు జాబితాలను కూడా విడుదల చేసింది. ఒంటరిగా పోటీచేయాలనే అభిప్రాయం కూటమిలోని మరికొన్ని పార్టీలకు కూడా ఉంది.

# కొత్త దారి చూపు

**ఎ.వి.వి ప్రసాద్**

నెలన్నర క్రితం జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ అతి తక్కువ ఫలితాలు సాధించడం ఇప్పుడా పార్టీకి జీవన్మరణ సమస్యగా మారింది. అక్కడి 'అఘాడి' కూటమిలోని ఉద్ధవ్ శివసేనకు 20సీట్లురాగా, కాంగ్రెస్‌కు 16మాత్రమేవచ్చాయి. అదే సమయంలో షిండే శివసేనకు 57 సీట్లు లభించాయి. ఈ అంకెలప్రకారం చూస్తే కాంగ్రెస్ పరిస్థితి ఎంత బలహీనంగా మారింతో అర్థమవుతుంది. కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుకు వెళ్లకపోతే తమకు మరిన్ని సీట్లు లభించేవని ఉద్ధవ్ శివసేన ప్రకటించిందంటే ప్రాంతీయంగా కూడా కాంగ్రెస్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్నదో అర్థమవుతుంది. మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కూడా ఈ రెండు పార్టీలు సాధించలేకపోయాయి. మొత్తం 288 అసెంబ్లీ సీట్లలో 10 శాతం అంటే 29 సీట్లు వస్తేనే ప్రతిపక్ష హోదా దక్కుతుంది. కానీ కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేనకు వేర్వేరుగా అన్ని సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష నాయకత్వం ఆ రెండుపార్టీలకు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. అందుకే కాంగ్రెస్‌తో చేయి కలపడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదనే అభిప్రాయానికి శివసేన వచ్చినట్లుగాకనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో కాంగ్రెస్ సారథ్యంలోని మహావికాస్ అఘాడీ (ఎంవిఎస్)నుంచి వైదొలగుతున్నట్లు సమాజ్‌వాది పార్టీప్రకటించింది. గతవారం సంభవించిన ఈపరిణామంతో ఇండియా కూటమి గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లయింది. అదానీ వ్యవహారంపై పార్లమెంటులో చర్చకు ఇండియా కూటమి చేస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో సమాజ్‌వాది, తృణమూల్ కాంగ్రెస్ పాల్గొనడం లేదు. మరికొన్ని అంశాల్లో కూడా భాగస్వాముల మధ్య ఏకాభిప్రాయం కనిపించడం లేదు. 2023 జూన్‌లో 17 పార్టీలతో ఇండియా కూటమి ఏర్పాటైంది. బిజెపిని వ్యతిరేకించడమే ఏకసూత్ర ప్రణాళికతో ఈ పక్షాలన్నీ కలిసినా, మళ్లీ ఏపార్టీ విధానం ఆ పార్టీకి ఉంది. వాటిలో కొన్ని పార్టీలు సందర్భానుగుణంగా వ్యవహరిస్తూ అవసరమైతే ప్రభుత్వానికిపరోక్ష మద్దతుఇచ్చిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలోని అన్ని పార్టీలను ఒకే తరహాలో కూడగట్టుకొని వెళ్లడం కాంగ్రెస్‌కు కూడా కష్టంగానే ఉంది. కాంగ్రెస్‌అధ్యక్షతతోపాటు కూటమికి చైర్‌పర్సన్‌గా ఉన్న మల్లికార్జున్ ఖర్గే ఇటీవల ఈతలనొప్పితో సతమతమవుతూ కూటమి నాయకత్వం తీసుకోవలసిందిగా రాహుల్ గాంధీని కోరినట్లు తెలుస్తోంది. కానీ రాహుల్ అందుకు ముందుకు వస్తే, ఆయన కంటె తామే అధికులమనే అభిప్రాయంతో మమత వంటి నేతలు కనిపిస్తున్నారు. అందుకే కూటమినాయకత్వం స్వీకరించడానికి తాను సిద్ధమేనంటూ గతవారం మమత ఒక ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. కూటమి ఏర్పాటులో తొలుత ప్రధాన పాత్ర వహించిన జెడి(యు) అధినేత, బీహార్ సిఎం నితీశ్‌కుమార్ తర్వాత బిజెపిలో చేరిపోవడంతో కాంగ్రెస్ తర్వాత కూటమిలోని పెద్ద పార్టీలుగా టిఎంసి, డిఎంకెలు నిలిచాయి. జాతీయ స్థాయి నాయకురాలిగా చెలామణి కావాలనే కాంక్ష అమితంగానే ఉన్న మమత ఇదే అవకాశంగా ముందుకు రావడంతో కాంగ్రెస్ పరిస్థితి డోలాయమానంగా తయారైంది. ఉద్ధవ్ శివసేన, శరద్‌పవార్, సమాజ్‌వాది పార్టీలు బహిరంగంగానే మమతకు మద్దతు ప్రకటించడంతో ఇక నాయకత్వ మార్పు తప్పదనే అంతాభావిస్తున్నారు. తాజాగా లాలూ యాదవ్ నాయకత్వంలో ఆర్‌జెడి కూడా మమతకే జై కొడుతోంది. నిజానికి లాలూ రాహుల గాంధీకి, కాంగ్రెస్‌కు చాలా సన్నిహితుడైనా ఇప్పుడిలా ఆయన కూడా ప్లేటు మార్చడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ పరిస్థితిలో అన్ని పార్టీలు ఒక్కొ క్కటిగా దూరమవడాన్ని కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకొనకపోతే చివరికి పూర్తి ఒంటరిగా మిగలవలసి వస్తుంది. ●



మమతా బెనర్జీ

దక్షిణకొరియా

ఆసియా ఖండంలోని రెండు కీలక ద్వీపకల్పదేశాలు ఎప్పుడూ ఉప్పు నిప్పుగా కొనసాగుతుంటాయన్నది తెలిసిందే. ఆ రెండుదేశాలు ఒకప్పుడు అంటే 1945కి ముందు ఒకే దేశంగా ఉన్నప్పటికీ ఆ తర్వాత రెండుగా చీలిపోయాయి. ఒకదేశానికి నియంత అధ్యక్షుడుగా కొనసాగుతుంటే మరో దేశానికి నిత్యం పదవీ గండం, అభిశంసన తీర్మానాలతో కొనసాగే అధ్యక్షులు ఉన్నారు. అవే ఉత్తరకొరియా, దక్షిణకొరియా దేశాలు. తూర్పు ఆసియా దేశాలుగా పేరున్న ఈ రెండు దేశాల్లో దక్షిణకొరియా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. అదేమిటంటే ఆ దేశ అధ్యక్షుడు యూన్‌సక్ ఇయోల్‌పై రెండుసార్లు పదవీచ్యుతి అభిశంసన తీర్మానాలు. హఠాత్తుగా మార్షల్‌లాను విధించిన మూన్‌సుక్ 24 గంటలు గడవకముందే ఉపసంహరించుకున్నారు. అధికారంలోని పీపుల్స్ పవర్ పార్టీకి పార్లమెంటులో మెజార్టీ లేకపోవడం, దిగువసభలో డెమొక్రటిక్‌పార్టీకే ఆధిక్యత ఎక్కువ ఉండటంతో పాలనపై పట్టుసాగించాలనుకున్న యూన్‌సుక్‌కు వీలుకాలేదు. చివరకు దేశప్రజలకు క్షమాపణలు చెప్పి మార్షల్‌లాను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. సైనిక పాలన విధించడానికి ప్రధానంగా యూన్‌సుక్ ఇయోల్ దేశంలోని ప్రతిపక్షాలు ఉత్తరకొరియా కిమ్‌జాంగ్ ఉన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తు న్నాయని, దేశభద్రతకు ముప్పువాటిల్లనున్నదన్న వాదనతో సైనిక చట్టాలను అమలుకు తెచ్చారు. దేశ పార్లమెంటులో వీగిపోవడంతో వెనక్కుతగ్గాల్సి వచ్చింది. అసలు దక్షిణకొరియాలో పాలకులు అందరూ ఏదో విధంగా పదవీగండం తెచ్చుకున్నవారే. క్రూరత్వం కొంత, కుంభకోణాలు మరికొన్ని అధ్యక్షులను పదవీచ్యుతికి గురిచేసాయి. 2013 నుంచి అధ్యక్షస్థానంలో ఉన్న పార్క్ గ్యూన్ హై పదవీచ్యుతికి గురయ్యారు. రాజ్యాంగఅత్యున్నత కోర్టు ఆమెను పదవినుంచి దిగిపోవాలని, పదవికి అనర్హురాలని, జైలు శిక్ష విధించింది. మాజీ నియంత పార్క్‌చంగ్‌హీ కుమార్తె అయినగున్‌హై శాంసంగ్‌తోపాటు మరికొన్ని కార్పొరేట్ సంస్థల నుంచి మిలియన్ల డాలర్ల ముడుపులు స్వీకరించారన్నది ప్రధాన అభియోగం. రహస్యపత్రాలను బహిర్గతం చేయడం, ఏకపక్షంగా వ్యవహరించడం వ్యతిరేకించినవారిని డిస్మి స్ చేయడం,

# అధ్యక్షులకు పదవీగండం ఆనవాయితీ!

**గన్ని మోహన్**

కొన్ని కీలకపాలసీలను బ్లాక్‌లిస్ట్‌లోపెట్టడం వంటి చర్యలతో ఆమె జైలుశిక్షకుతలొగ్గాల్సి వచ్చింది. 20ఏళ్ల జైలు, భారీ జరిమానాలు కూడా కోర్టు విధించింది. ఆ తర్వాత అధ్యక్షుడుగా వచ్చిన మూన్‌జాయ్ ఇన్‌ఆమెకు క్షమాభిక్ష ప్రసాదించడంతో జైలుజీవితం నుంచి విముక్తిపొందారు. ప్రస్తుత అధ్యక్షుడు మూన్‌సుక్ ఇయోల్ సియోల్ ఆనాడు ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించారు. పార్క్‌గ్యూన్‌హై విడుదలలో కీలక పాత్ర పోషించారు. అంతకు ముందు లీమ్యూంగ్ బాక్ 2018లో 15ఏళ్ల జైలు శిక్షకు గురయ్యారు. కేవలం అవినీతి ఆరోపణల పైనే ఆయన జైలుకు పోయారు. శాంసంగ్ నుంచి భారీ ముడుపులు స్వీకరించినందుకే ఆయనకు జైలుశిక్షపడింది.



యూన్‌సుక్ ఇయోల్

అప్పటి ఛైర్మన్ లీకున్‌హీ కూడా పన్నుల ఎగవేతకు సంబంధించి జైలుశిక్ష అనుభవించారు. ఇక మాజీ అధ్యక్షుడు మ్యూంగ్‌బాక్‌ను ప్రస్తుత అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ 2022లో క్షమాభిక్ష ప్రసాదించారు. రోహ్‌మ్యూహ్యూన్ 2008లో తనకుతానుగానే ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన భార్యకు ఒకకార్పొరేట్ పాదరక్షలకంపెనీ యజమాని మిలియన్ డాలర్ల లంచం ఇచ్చారన్న అభియోగం ఆయనపై రుజువైంది. ఆయన మేనకోడళ్లలో ఒకరి భర్తకు ఐదు మిలియన్ డాలర్లు ముడుపులు ఇచ్చారన్నది ప్రధాన ఆరోపణ. ఇక 1987లోఅయితే మిలిటరీ స్ట్రాంగ్‌మాన్‌గా ప్రసిద్ధిపొందిన చెన్‌దూహ్వాన్ తనంత తానుగానే పదవి నుంచి దిగిపోయారు. భారీఎత్తున నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తడం, ఆయన నియంతృత్వంపై వ్యతిరేక ఉద్యమం పతాకస్థాయికి రావడంతో పదవి నుంచి వైదొలిగారు. తన అనుయాయుడు రోహ్‌తే వూకు పదవిని అప్పగించారు. 1979లో మిలిటరీ తిరుగుబాటుతో అధికారంలోకి వచ్చి పాలించిన వీరిద్దరికీ కూడా జైలుశిక్ష తప్పలేదు. 1996లోవీరిద్దరికీ అవినీతి, ఆశ్రితపక్షపాతం అభియోగాలపై జైలుశిక్ష విధించారు. వీరిలో రోహ్‌తే వూకు 22.5 ఏళ్లజైలు శిక్షపడింది. ఆ తర్వాత 17ఏళ్లకు తగ్గించారు. ఇకమిలిటరీ నియంతచన్‌కు మరణశిక్ష పడితే తర్వాత జీవితఖైదుగా మార్చారు. విచిత్రం ఏమిటంటే వీరిద్దరికీ కూడా 1998లో క్షమాభిక్ష ప్రసాదించారు. కేవలం రెండేళ్ల మాత్రమే జైలుశిక్ష పూర్తిచేసిన వీరికి అప్పటి ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది. ఇక 1979లో నియంతగా ఉన్న పార్క్ చంగ్‌హీని అదే ఏడాది అక్టోబరులో ఆయన సొంత గూఢచారి చీఫ్ హత్యచేసారు. ఒక ప్రైవేటు విందు కార్యక్రమంలో పాల్గొన్న పార్క్‌చంగ్‌ను వ్యూహాత్మకంగా స్పైచీఫ్ మట్టు బెట్టాడు. అప్పటి ఆర్మీ జనరల్స్ చన్‌దూహ్వాన్, రోహ్‌తేవూ ఇదేసాకుగా తీసుకుని డిసెంబరులో తిరుగుబాటుచేసి 1979లోఅధికారంలోకి వచ్చారు. దక్షిణకొరియా చరిత్రలోనియంత పార్క్ చంగ్ హీకి సుదీర్ఘ చరిత్రేఉంది. 1961లో కూడా అప్పటి అధ్యక్షుడు యూన్‌పోసన్‌ను ఆనాడు ఆర్మీఅధికారిగా ఉన్న పార్క్‌చంగ్‌హీ తిరుగుబాటుతో కూల్చివేసారు. ఆ తర్వాత 1963లో జరిగిన ఎన్నికల్లో గెలిచి అధికారం కైవసంచేసుకున్నాడు. ఇక దక్షిణకొరియా మొట్టమొదటి అధ్యక్షుడి పరిస్థితి అయితే మరీవిచిత్రం. 1948లో సైంగ్‌మాన్‌రీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1960లో ఉవ్వెత్తున ఎగిసిపడిన విద్యార్థి ఉద్యమంతో ఆయన పదవినుంచి దిగిపోవాల్సి వచ్చింది. పదవినుంచి దిగిపోయి తన ప్రాణాలను కాపాడుకునేందుకు సైంగహామాన్‌రీ హవాయీ దీవులకు వెళ్లిపోయాడు. అక్కడ నివసిస్తూనే 1965లో చనిపోయాడు. ఇపుడు యూన్‌సుక్ ఇయోల్ కూడా రెండోసారి పదవీచ్యుతి అభిశంసన తీర్మానం ఎదుర్కొంటున్నారు. అదే జరిగితే ఆయన కూడా గద్దెదిగిపోవాల్సిందే. ప్రతిపక్షం పట్టులో ఉంటే ఎంత వ్యూహాలుపన్నినా అవన్నీ కూడా తేలిపోతాయనడానికి యూన్‌సుక్ ఇయోల్‌ను ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ●

# మహిళల సాధికారతే రాష్ట్రాభివృద్ధికి బాట

**బండ్రు శోభారాణి**

స్త్రీలు అన్ని రంగాల్లో సాధికారత సాధిస్తేనే సమాజం అభివృద్ధి సాధిస్తుంది. దాని వలన మెరుగైన జీవనోపాధి, కుటుంబ శ్రేయస్సు సాకారమవుతాయి. దీనికోసం మహిళలకు వృత్తి ఉపాధుల్లో పెద్దఎత్తున శిక్షణనిచ్చి ప్రోత్సహించాలి. ఆర్థిక కార్యకలాపాల్లో వారు పాలుపంచుకొనేలా మరిన్ని కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలి. ఇంటికే పరిమితమైన మహిళలను బయటకుతెచ్చి వ్యాపారరంగంలో అవకాశాలు కల్పించటం ద్వారా దేశ ఆర్థికపురోగతికి సాధ్యమవుతుంది. దానిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల శక్తి సామార్థ్యాలను ఉపయోగించుకోవటానికి విస్తృత కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చింది. ఈసంవత్సర కాలంలో మహిళాభివృద్ధి కోసం లెక్కలేనన్ని కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలులోకి తెచ్చారు. మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తిపేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని సుమారు 64లక్షల మంది స్వయం సహాయక బృందాల సభ్యులకు మరిన్నిబాధ్యతలు అప్పగించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో దాదాపు 1050మీ సేవా కేంద్రాలు, ఆధార్ కేంద్రాల అవసరం ఉన్నదని అధికారులు గుర్తించారు. వీటిని మహిళా సంఘాలకు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మహిళల శక్తి సామర్థ్యాలను వెలికితీసి వ్యాపారాలు స్థాపింపచేసి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేటట్లు చేయడం కోసమే మహిళా శక్తి ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. వచ్చే ఐదేళ్లలో మహిళా సంఘాల సభ్యుల సంఖ్యను 64లక్షల నుంచి కోటి వరకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా లక్షకోట్లరుణాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ఏటా 5వేల గ్రామ సంఘాలకు రూ.కోటి చొప్పున రూ. 5వేల కోట్ల లోన్లు ఇవ్వనున్నారు. వీటితోపాటు బ్యాంకుల నుంచి వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నారు. అలాగే మహిళా సంస్థలు తయారు చేస్తున్న వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్, బిగ్‌బాస్కెట్ లాంటి ఈ కామర్స్ సైట్లలో అందుబాటులో ఉంచుతారు. ట్రేడ్‌ఎగ్జిబిషన్‌లలో సైతం పాల్గొనేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 151మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటుచేయాలనిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మొదటగా మహిళాశక్తి క్యాంటీన్‌ను సచివాలయంలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్లలో మహిళలు తయారుచేసిన అనేక వంటలను విక్రయిస్తున్నారు. ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేవారికి ఆహారపదార్థాల తయారీ, శుచీ శుభ్రతపై గ్రామీణాభివృద్ధిపై అధికారులు శిక్షణను ఇప్పించారు. కేరళలో కుదుంబశ్రీ, నిదమ్ హైదరాబాద్ సంస్థలకు తీసుకువెళ్లి అత్యాధునిక పద్ధతుల్లో ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, ప్యాకింగ్ వంటి అంశాలపై శిక్షణను ఇప్పించారు. మహిళ సంఘాలతో పిండివంటలు తయారు చేయించారు. యంత్రాలతో మిఠాయిలు, కారప్పూస తయారీపై అవగాహన కల్పించారు. ఈ క్యాంటీన్లు రాష్ట్ర సచివాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, ఆసుపత్రులు, జిల్లాకోర్టులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, పారిశ్రామిక వాడలు, ఆర్టీసీ బస్టాండ్లలో ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకైన రూ.25లక్షల పెట్టుబడిలో 10శాతం పెట్టుబడిమాత్రమే లబ్ధిదారులు సమకూర్చుకోవాలి. మిగిలిన 90శాతంలో 70 శాతం బ్యాంకు రుణం, 20శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వనున్నాయి. తెలంగాణలో మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ (ఈవెంట్ మేనేజ్‌మెంట్) బాధ్యతలను మహిళ స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా సంఘాల వారికిప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సభలు, సమావేశాల నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించింది. వీరికి స్టేజ్ అలంకరణ, ఆతిథ్యం, స్క్రీన్‌లు, సౌండ్ బాక్సులు, వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ, కేటరింగ్ తదితర అంశాలలో నిపుణులు శిక్షణనిస్తారు. అనంతరం అవసరమైన సామాగ్రి సమకూర్చుకునేందుకు రూ.15 లక్షల వరకు సాయం అందిస్తారు. ఇవేగాక, రాష్ట్రంలోని




4.32లక్షల సంఘాల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ని తయారు చేశారు. శాశ్వత ప్రాతిపదికన మహిళ సంఘాలకు నిరంతరం ఆదాయం సమకూరేలా పథకాలను రూపొందించారు. ఈ ఏడాది స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ఈ మహిళ సంఘాలకే అప్పగించారు. వీరు మొత్తం 63,44,985 జతల స్కూల్ యూనిఫామ్‌లు స్టిచ్చింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వం వారికిఅప్పగించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కుసుమ్ అనే పథకం కింద మహిళ సంఘాల ఆధ్వర్యంలో సోలార్ యూనిట్లను కూడా నడపనున్నారు. ఎకరం, రెండు ఎకరాల స్థలంలో కోటి, రెండు కోట్ల ఖర్చుతో సోలార్ యూనిట్లు స్థాపించనున్నారు. ఇక్కడ తయారయ్యే విద్యుత్‌ను పవర్‌గ్రిడ్‌కు అమ్ముతారు. తద్వారా వచ్చే ఆదాయంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నది ఈ పథకం ఉద్దేశం. నల్గొండ జిల్లాలోని దేవరకొండ, నాగార్జునసాగర్, నల్గొండలో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్లాన్‌చేస్తున్నారు. అదేవిధంగా మహిళ సంఘాల్లోని మహిళల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాలను, బ్యాంకు లింకేజ్ కిందపొందిన రుణాలపై 10లక్షల ప్రమాద బీమాను స్త్రీ నిధి ద్వారా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌లో రూ.2520 కోట్లు లోన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందిరా జీవిత బీమాపథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 63.86 లక్షల మంది మహిళా సభ్యులకు జీవిత బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ఇందిరా జీవిత బీమాపథకం ద్వారా రూ.10లక్షలు అందించడం జరుగుతుంది. ఇందిరా మహిళాశక్తి పథకంలోభాగంగా, రుణబీమా పథకాన్ని 2024మార్చినెలలో ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. ఈ పథకంక్రింద సభ్యురాలు మరణించినపుడు ఆమె పేరున ఉన్న రుణాన్ని గరిష్టంగా రెండులక్షల రూపాయల వరకు మాఫీ చేయడం జరుగుతుంది. ఇందుకోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)కు 3.20 ఎకరాల భూమిలో ఏర్పాటు చేసిన 106 దుకాణాలతో కూడిన గ్రనెట్ బజారు కాంప్లెక్స్‌ను అప్పగించడం జరిగింది. స్వయం సహాయక మహిళలకు మహిళా శక్తి పథకం కింద పాడి పశువులు, దేశవాళి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు రూ.450కోట్లతో 500మంది మహిళాసమాఖ్యల సభ్యురాళ్లకు పాడి పశువుల యూనిట్లు ఇస్తారు. రూ.90వేల రుణసాయంతో ఒక్కోసభ్యురాలికి ఒకటి లేదా రెండు పాడి పశువులను కొనుగోలుచేసి ఇస్తారు. ఒక్కో జిల్లాలో రూ.3కోట్లతో 2వేలమందికి నాటుకోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేస్తారు. ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రుణసాయం చేస్తారు. ప్రతిజిల్లాలో మండలానికి ఒకటి చొప్పున కోళ్లఫారాలు మంజూరుచేస్తారు. యూనిట్‌కు రూ.2.91లక్షల రుణంఇస్తారు. ఒక్కో మండల యూనిట్‌కు సంచార చేపల విక్రయకేంద్రాల కోసం రూ.10లక్షలచొప్పున మండలానికి ఒకటి ఇస్తారు. దీనికి కేంద్రప్రభుత్వ ప్రధాన మంత్రి మత్స్యసంపత్ యోజన కింద 60శాతం సబ్సిడీ లభిస్తుంది. గ్రూప్ సభ్యులను మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు డెయిరీసహకారరంగంలో మహిళలనుప్రోత్సహించేందుకు మధిర నియోజకవర్గంలో ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. ఈ దశల్లో 40 వేల మంది స్వయం సహాయక సభ్యులకు ఈ ప్రాజెక్టు కింద శిక్షణ ఇవ్వనున్నారు. మహాలక్ష్మి పథకం లో భాగంగా ఆర్టీసీలఉచిత ప్రయాణంతో రూ.3,747కోట్లమొత్తాన్నిమహిళలు ఆదాచేసుకున్నారు. 44,10,816 కుటుంబాలకు రూ. 500కే గ్యాస్ సిలిండర్‌ను మహిళల పేరుమీద అందజేస్తున్నారు. రుణబీమా పథకం ద్వారా నవంబర్ నాటికి 1730 దరఖాస్తులకు రూ.10.38కోట్లు చెల్లించడం జరిగింది. ప్రమాద బీమాద్వారా 156 దరఖాస్తులకు 15.55 కోట్లు చెల్లించడం జరిగింది. రూ.20కోట్ల వ్యయంతో 22 జిల్లాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. జనాభాలో సగభాగం ఉన్న మహిళల శ్రమశక్తిని వాడుకుంటే అదిసమాజాభివృద్ధికి, కుటుంబ ఆర్థిక పరిపుష్టికి దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టింది. ●

# రాజ్యాంగాన్ని విమర్శించిన సావర్కర్

## లోక్‌సభలో రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** రాజ్యాంగంలో భారతీయత లోపించిందని హిందుత్వ సిద్ధాంతకర్త వీడి సావర్కర్ గతంలో చేసిన వ్యాఖ్యలను శనివారం రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక చర్చలో మాట్లాడుతూ అధికార ఎన్డీయే ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాజ్యాంగం మనుస్మృతి మధ్య వైరుధ్యాన్ని వివరించారు.మనుస్మృతి సిద్ధాంతాలను అనుసరించి రాజ్యాంగం ఉండాలని సావర్కర్ విశ్వసించారని, రాజ్యాంగాన్ని తెరచినపుడు అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్ లాల్‌నెహ్రూ ఆలోచనలు వారి మాటలు అందులో కనిపిస్తాయన్నారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడుతూ చారిత్రకలోపాలను దాచిపెట్టి అప్పటి



కాంగ్రెస్ రాజ్యాంగ అంశాలను ఎంపిక చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరును విమర్శిస్తూ శనివారం చర్చను ప్రారంభించారు. దీనిపై రాహుల్ తీవ్రంగా మండిపడ్డారు.

రాజ్యాంగం ఆధునిక భారతావనికి సంబంధించిన ఒక తాత్విక గ్రంథం లాంటిదని, కానీ ప్రాచీన భారత విలువలు అందులో ఉన్నాయి.సావర్కర్ రాజ్యాంగాన్ని విమర్శిస్తే మీరు రాజ్యాంగ రక్షణ గురించి మాట్లాడుతున్నారు. మీ ఆత్మలు ధువును అవహేళన చేసినట్లు అనిపించడంలేదా అని రాహుల్ చురకలు వేసారు. గడచిన పదేళ్ల లో ఎన్డీయే ప్రభుత్వ చర్యలవల్ల వేలాదిమంది ఉద్యోగార్థులు తీవ్రనష్టం వాటిల్లిందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేసారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ సుమారు 70సార్లు పేపర్లు లీకయ్యాయి. దీనితో ప్రతిభావంతులైన వేలాదిమంది ఉద్యోగాలు సాధించలేకపోయారు. దీనికిబాధ్యులెవరు? హత్రాస్ సామూహిక అత్యాచార బాధితురాలి ఇంటికివెళ్లి పరామర్శించానని నేరానికి పాల్పడినవారు నిర్భయంగా వీధుల్లో తిరుగుతున్నారని బాధితులు మాత్రం ఇంటినుంచి బయటికి రాలేని పరిస్థితి ఉందని రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పిస్తోందని, బిజెపి మాత్రం దాడిచేస్తూనే ఉందని రాహుల్ ఆరోపించారు. భారత్‌లో ప్రస్తుతం యుద్ధం జరుగుతోందని చెపుతూ ద్రోణాచార్యుడికి ఏకలవ్యుడు తనబొటన వేలిని గురుదక్షిణగా ఇచ్చిన కథను రాహుల్ ప్రస్తావించారు. అదానికి ధారావి ప్రాజెక్టును అప్పగించినపుడే అక్కడి చిన్న మధ్యతరహా వ్యాపారుల బొటనవేళ్లను ప్రధానిమోదీ కోసేసినట్లయింది. తాజాగా గిట్టుబాటు ధర అడిగిన రైతులపై బాష్పవాయువు ప్రయోగించారు. ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా అని రాహుల్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా కులగణన చేపడతామని పునరుద్ఘాటించారు.



# 'డే లైట్ సేవింగ్ టైమ్'ను రద్దు చేస్తా: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, డిసెంబరు 14:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ మరి కొన్ని రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో బాధ్యతలు చేపట్టకముందే పలు విషయాలను ముందుగానే వెల్లడిస్తున్నారు. తాజాగా డే లైట్ సేవింగ్ టైమ్ (డీఎస్‌టీ)ను రద్దు చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'రిపబ్లికన్ పార్టీ డే లైట్ సేవింగ్ టైమ్‌ను రద్దు చేయనుంది. ఈ పద్ధతిని అనుసరించడం ఎంతో అసౌకర్యంగా ఉంది. దీని వల్ల అమెరికన్లపై చాలా భారం పెడుతుంది' అని పేర్కొన్నారు. ఈ డీఎస్‌టీ రద్దుకు 2021లో 'న్యూ స్టాండర్డ్ టైమ్' అనే బిల్లును సెనేటర్ మార్కో రూబియో తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన ట్రంప్ కార్యవర్గంలో స్టేట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ డీఎస్‌టీ ద్వారా ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే, అప్పట్లో ఆయన తీసుకొచ్చిన బిల్లును ఆమోదం రాకపోవడంతో అధ్యక్షుడు జో బైడెన్ ముందుకు రాలేదు. తాజాగా తాను దీన్ని రదునద చేస్తానని ట్రంప్ ప్రకటించడం గమనార్హం.మొదటి ప్రపంచ యుద్ధకాలం నుంచి ఈ డే లైట్ సేవింగ్ టైమ్‌ను (డీఎస్‌టీ) అమెరికన్లు పాటిస్తున్నారు. దీని ప్రకారం వసంతకాలంలో ఒక గంట ముందుకు, శరదృతువులో ఒక గంట వెనక్కి గడియారాలలో సమయాలను అమెరికన్ ప్రజలు మార్చుకుంటున్నారు. అయితే, ఇది 'ఇది కాలం చెల్లిన పద్ధతి'గా పలువురు అభిప్రాయపడుతున్నారు.



# క్షీణిస్తున్న శాంతిభద్రతలపై అమిత్‌షాకు కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో నేరాలు నానాటికీ పెరుగుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో నెలకొన్న పరిస్థితిని గురించి కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. శాంతి భద్రతల సమస్యను వివరించేందుకు తనకు సమయం ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే అత్యధికంగా మహిళలపై నేరాలు జరుగుతున్నది ఢిల్లీలోనే. ఆ విషయంలో తొలి స్థానంలో ఉంది. హత్యలు, దోపిడీలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. నేర గణాంకాలను పరిశీలిస్తే నేర రాజధానిగా మన దేశం, ఢిల్లీ మారేలా ఉన్నాయి. పాఠశాలలు, విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు తరచూ వస్తున్నాయి. డ్రగ్స్ సంబంధిత నేరాలు 300 శాతానికి పైగా పెరిగాయి అని కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత భయపడుతున్నారో ఊహించారా? నిత్యం వారంతా భయంభయంగా బతుకుతున్నారు. పట్టపగలే హత్యలు, కాల్పులు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయి. రాజధానిలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ఈ వైఫల్యాల కారణంగా ఢిల్లీకి రేప్ క్యాపిటల్, క్రైం క్యాపిటల్ అనే కొత్త పేర్లు వస్తున్నాయి. రాజధానిలో నెలకొన్న పరిస్థితి గురించి మరింత స్పష్టంగా వివరించేందుకు సమయం ఇవ్వాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు. కాగా ఇటీవల ఈశాన్య ఢిల్లీలోని షహదారాలో మార్నింగ్‌వాక్‌కు వెళ్లిన సునీల్ జైన్ అనే వ్యాపారిని బైక్‌పై వచ్చిన దుండగులు తుపాకీతో కాల్చిచంపారు. మరో ఘటనలో దక్షిణ ఢిల్లీలోని గోవింద్‌పురిలో మరుగుదొడ్డి పరిశుభ్రతపై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి కత్తిపోట్లకు గురై ప్రాణాలు కోల్పోయాడు. కుమారుడు తల్లిని దారుణంగా హత్య చేసిన సంగతితెలిసిందే. ఈ ఘటనపై మరోసారి స్పందించిన కేజ్రీవాల్ కేంద్రమంత్రికి లేఖ రాశారు.

# రైతుల ఢిల్లీ చలో మార్చ్ మళ్లీ ఉద్రిక్తం

## 16న పంజాబ్ బయట ట్రాక్టర్ల ర్యాలీ 18న రైల్‌రోకోకు పిలుపునిచ్చిన రైతునేతలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పంజాబ్ హరియానా సరిహద్దుప్రాంతం శంభు వద్ద మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. శనివారం మధ్యాహ్నం ఢిల్లీచలో మార్చ్ ప్రారంభించిన రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు జలఫిరంగులనుప్రయోగించారు. కనీస మద్దతుధర సహా 11 డిమాండ్ల సాధనకోసం 101 మంది అన్నదాతలు ఈ మార్చిలో పాల్గొన్నారు. డిసెంబరు 6 నుంచి ఢిల్లీవైపుగా వెళ్లేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. కానీ ఈరోజుతో కలిపి మూడోసారి వారి ప్రయత్నాన్ని పోలీసులు భగ్నంచేసారు. కాగా తాజా మార్చ్‌ని దృష్టిలో ఉంచుకుని హర్యానా ప్రభుత్వం ముందస్తు చర్యలుచేపట్టింది. మొబైల్ ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసింది. ఇవాళ ఉదయం ఆరు గంటలనుంచి 17వ తేదీ అర్ధరాత్రివరకూ సేవలను నిలిపివేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది. ఒకవైపు రైతులనుఅడ్డుకోవడంలేదని ప్రభుత్వం చెపుతోంది. మరోపక్క వారిపై జలఫిరంగులు, భాష్పవాయుగోళాలను ప్రయోగిస్తోందని, పాకిస్థాన్ సరిహద్దు అన్నట్లుగా వ్యవహరిస్తోందని న్యాకులు ఢిల్లీకివెళ్లి నిరసన తెలపాలనుకుంటే అనుమతి తీసుకుంటారా అని అన్నారు. రైతులు తమ పంటలకు కనీస మద్దతుధర కావాలనిమాత్రమే అడుగుతున్నారని వారికి మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని స్టార్ రెజ్లర్ కాంగ్రెస్‌నేత బజరంగ్‌పూనియా శంభుసరిహద్దు ఉద్రిక్తతపై స్పందించారు. లాఠీఛార్జి టియర్‌గ్యాస్ ప్రయోగాల్లో 17 మంది రైతులు గాయపడ్డారు. పలువురిపరిస్థితి తీవ్రంగా ఉందని తేలింది. పోలీసుల తీరుపై రైతు నాయకుడు సర్వాన్‌సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈనెల 16న పంజాబ్ బయట ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తామని, ఈనెల 18న రైల్‌రోకోకు పిలుపునిచ్చామని తెలిపారు. రైల్‌రోకోలో పంజాబీ రైతులంతా పాల్గొని జయప్రదంచేయాలని సర్వాన్‌సింగ్ కోరారు. ప్రతిపక్షాలు తమ పాత్రను సక్రమంగా నిర్వహించాలనిసూచించారు. రైతులకు మద్దతుగా కేవలం ప్రకటనలతో సరిపెట్టుకోవద్దని హితవు పలికారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలనికోరారు. ఇతర అంశాలపై పార్లమెంటును స్తంభింపచేసినట్లే రైతు సమస్యలపై కూడా పార్లమెంట్‌ను స్తంభింపచేయాలని డిమాండ్‌చేసారు. లోక్‌సభలో రైతు సమస్యలపై తన గళం వినిపిస్తానని చెప్పిన రాహుల్ గాంధీ ఇంకా తన హామీని నిలబెట్టుకోలేదని సర్వాన్ సింగ్ వ్యాఖ్యానించారు.

# దక్షిణ కొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి ఆమోదం

## యూన్ సుక్ యోల్ అధికారాల్లో కోత

**సియోల్, డిసెంబరు 14:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై నేషనల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానానికి మరోసారి ఓటింగ్ నిర్వహించారు. తాజాగా జరిగిన ఓటింగ్‌లో అధ్యక్షుడికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 204-85 ఓట్ల తేడాతో జాతీయ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. తాజా పరిణామాలతో ఆయన అధికారాలకు కోత పడే అవకాశం ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీలో 300 మంది సభ్యులు ఉన్నారు. యూన్ సుక్ యోల్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం 204-85 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. ఈ తీర్మానానికి సంబంధించిన పత్రాలను రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానానికి పంపుతారు. వాటిని పరిశీలించేందుకు కోర్టుకు 180 రోజుల గడువు ఉంటుంది. ఆలోగా అధ్యక్షుడిగా అతడిని కొనసాగించాలా? లేదా తొలగించాలా అన్న అంశంపై న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఆయనను పదవి నుంచి తొలగిస్తే 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

అప్పటివరకు ప్రధానమంత్రి అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తారు. కాగా దక్షిన కొరియాలో ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ అధ్యక్షుడు యూన్ సుక్



యోల్ ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించిన విషయం తెలిసిందే. ఆయన నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను వెనక్కు తీసుకున్నారు. అయినప్పటికీ ఆయన చర్యను ప్రతిపక్షాల తీవ్రంగా తప్పుపట్టాయి. అధ్యక్షుడు పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

ఈ నేపథ్యంలోనే ఇటీవల 'మార్షల్ లా' ప్రకటనను వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. తర్వాత మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. అధ్యక్షుడిపై విపక్ష నేత అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. అధికార పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) బాయ్‌కాట్ చేయడంతో ఆయనకు పదవీగండం తప్పిందని ఊపిరి పీల్చుకునేలోపు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాజా ఓటింగ్‌లో తీర్మానాన్ని సభ ఆమోదించింది. దీంతో ఆయన మళ్లీ చిక్కుల్లో పడ్డారు.

# జమిలి ఎన్నికల బిల్లుకు అంత తొందర దేనికి?

## ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ,డిసెంబరు 14:** సమాజ్‌వాదీ పార్టీ అధినేత ఎంపి అఖిలేష్‌యాదవ్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుతం కొనసాగుతున్న శీతాకాల సమావేశాల్లో వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఆమోదించాలని కేంద్రం భావిస్తోందన్నారు. అత్యవసరంగా జమిలి ఎన్నికల బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోడీకి అంత తొందర ఉంటే వెంటనే ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈనెల 16న లోక్‌సభ ముందుకు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కేంద్రన్యాయశ్శాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లుకింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలోప్రవేశపెట్టనున్నారు. అయితే ఈప్రతిపాదనపై ప్రతిపక్షనేతలు



తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి దిగ్విజయ్‌సింగ్‌మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలను చర్చించారు. జమిలి ఎన్నికలు జరిగిన ఆరునెలల అనంతరం ఏదైనా రాష్ట్రంలో వివిధపరిస్థితుల వల్ల మెజార్టీని కోల్పోతే రాబోయే నాలుగేళ్లపాటు రాష్ట్రాన్ని ఎవరు పరిపాలిస్తారని ప్రశ్నించారు. ఈవిధానం ఆచరణకు అసాధ్యమన్నారు. బిల్లు ఫెడరలిజం, ప్రజాస్వామ్య సూత్రాలకు విఘాతం కలిగిస్తోందని, కావున జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించాలని కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ డిమాండ్‌చేసారు. ఈ ఏడాది ప్రారంభంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు తమ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే పంపిన వివరణాత్మక లేఖను ఉటంకిస్తూ ఈ ఆలోచనను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నదని పునరుద్ఘాటించారు. దేశంలో జమిలి ఎన్నికలకు రెండు బిల్లులను ముందు రోజు కేంద్రకేబినెట్ ఆమోదించింది. అజెండాలో ఈ బిల్లులు లేకపోయినా ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల సూచనతో ఇవి ఆమోదం పొందాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 16న లోక్‌సభముందుకు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు ప్రకటించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లుకింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

# పార్లమెంట్‌లో అవసరమైన అంశాలపై చర్చ వారికి ఇష్టం లేదు

## బిజెపిపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ విసుర్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంట్‌లో అసలైన అంశాలు లేవనెత్తడం ఎన్డీఎ సర్కారు ఇష్టం లేదని కాంగ్రెస్‌పార్టీ జాతీయ కార్యదర్శి, ప్రియాంకగాంధీ వాద్రా విమర్శించారు. శుక్రవారం లోక్‌సభలో చేసిన తొలి ప్రసంగంలోనే ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. శనివారం మరోసారి కేంద్ర సర్కారు వైఖరిని తప్పుపట్టారు. నిజాలు మాట్లాడితే కేంద్రానికి నచ్చడం లేదని అన్నారు. శుక్రవారం లోక్‌సభలో తాను చేసిన ప్రసంగం నుంచి అదానీ అనే పదాన్ని తొలగించారని ప్రియాంకా గాంధీ ఆరోపించారు. ఆ పదాన్ని ఎందుకు తొలగించాల్సి వచ్చిందని ఆమె ప్రశ్నించారు. వాళ్లు పార్లమెంటులో ఎవరి పేరైనా ఎత్తవచ్చు, కానీ తాము మాత్రం ఆదానీ పేరు ఎత్తకూడదా..? అని మండిపడ్డారు. బిజెపి నేతలు తరచూ నెహ్రూ, ఇందిర, రాజీవ్ పేర్లు ప్రస్తావించడంపై ఆమె ఈ విధంగా స్పందించారు.

# జార్జియా అధ్యక్షుడుగా మాజీ సాకర్ ఆటగాడు కెవలాష్విలి

**తిబ్లిసీ,(జార్జియా), డిసెంబరు 14:** ఐరోపా యూనియన్‌లో జార్జియాను విలీనంచేయాలనే తీవ్ర నిరసనల మధ్య జార్జియా అధ్యక్షుడుగా మాజీ సాకర్ ఆటగాడు మైకేల్ కవెలాష్విలి(53) ఎన్నికయ్యారు. 1990 ప్రాంతంలో ఇంగ్లీష్ సాకర్ టీమ్ మాంచెస్టర్ సిటీకి ప్రాతినిధ్యం వహించిన కవెలాష్విలి తాజాగా అధ్యక్షుడుగా ఎన్నికయి సంచలనం సృష్టించారు. రష్యాచేతిలో పావుగా మారే అధికార పార్టీ ఈయూలో జార్జియాను కలపడానికి నిరాకరిస్తున్నదనే తీవ్ర నిరసనల అనంతరం ఆదేశంలో చోటుచేసుకున్న కీలకపరిణామం సాకర్ ఆటగాడు అధ్యక్షుడుగా ఎన్నికవడమే. అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కవెలాష్విలి ఒక్కరే అధ్యక్షుడుగా నామినేషన్ వేసారు. మొత్తం 300 ఎంపిలు స్థానిక ప్రభుత్వాలప్రతినిధులు మంది సభ్యులకుగాను 225 మంది సభ్యులు పార్లమెంటుకు హాజరయ్యారు. ఈమేర 224 మంది కెవలాష్విలి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడానికి అనుకూలంగా ఓటేయడం విశేషం. దాంతో కెవలాష్విలి ఏకగ్రీవడం ఎన్నికయినట్లుప్రకటించారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఎన్నికలు నిర్వహించిందని ఆరోపిస్తూ ఈ ఏడాది అక్టోబరునుంచి నాలుగు ప్రధానప్రతిపక్ష పార్టీలుసైతం పార్లమెంట్‌ను బహి



ష్కరించడం కూడా కెవలాష్విలి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి కీలకంగా దోహదం చేసింది. పశ్చిమదేశాల ఆధిపత్యంపై తీవ్రస్థాయిలో మండిపడే కెవెలాష్విలికి రానున్న కాలం మరింత గడ్డుకాలమే. ఒకవైపు రష్యా అనుకూల శక్తులు, మరోకవైపు యూరోపియన్ యూనియన్ అనుకూల నిరసనకారుల మధ్య ఉద్రిక్తపరిస్థితులను కవెలాష్విలి ఎలా నియంత్రిస్తారన్నది అంతుబట్టకుండా ఉంది. ప్రస్తుత అధ్యక్షురాలు సలోమ్ జొరాబిచివిలి మాత్రం ఎన్నికయిన ఫలితాలను తిరస్కరించారు. పార్లమెంటు చట్టబద్ధతను గుర్తించేందుకు నిరాకరించారు. దేశాన్ని ఐరోపానుంచి రష్యావైపు తీసుకెళ్లేందుకు జరిగిన తిరుగుబాటుగా వర్ణించారు. దేశభవిష్యత్తుపై పాలకపక్షంయుద్ధంచేస్తోందని ఆరోపించారు. తాను ఇక్కడే ఉంటానని మళ్లీవ స్తానని యూరోపియన్ యూనియన్ నిరసన కారులకు మద్దతిస్తూ ఆమె చెప్పారు. ఐరోపా కూటమిలో జార్జియాచేరిక ప్రతిపాదనలను నాలుగేళ్లపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రస్తుత అధ్యక్షురాలు ప్రకటించడం దేశంలో ఆగ్రహావేశాలను పెంచింది. ఐరోపా కూటమి సిఫారసులను వెంటనే నెరవే ర్చాలన్న షరతుతో ఈయూ 2023 డిసెం బరులో జార్జియాకు అభ్యర్థిహోదా ఇచ్చింది. అయితే విదేశీ ప్రభావచట్టాన్ని ఆమోదించిన తర్వాత విలీనాన్ని నిలిపివేసింది. ఆర్థికమద్దతు కూడా ఈయూ తగ్గించింది. ఈక్రమంలోనే జార్జియాలో గత అక్టోబరులో ఎన్నికలు జరి గాయి. అధికార జార్జియన్ డ్రీమ్ పార్టీనే ఎన్ని కల్లో విజయం సాధించింది. అయితే జార్జియాను తనతోనే ఉంచాలన్న రష్యా ప్రభావంతో ఓటింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ ఎన్నికలపై యూరో పియన్ యూనియన్ కూడా అధికార పార్టీపైనే విమర్శలు చేసింది. జార్జియాపై ఆంక్షలు విధించాలని, ప్రభుత్వంతో అధికారిక సంబంధాలు పరిమితం చేయాలని, సభ్యులు పిలుపునిచ్చారు.

# ఢిల్లీస్కూళ్లకు బాంబు బెదిరింపులు

## కాల్స్ చేసింది 12 యేళ్ల విద్యార్థిగా గుర్తించిన పోలీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో వరుస బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. పశ్చిమ విహార్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, కేంబ్రిడ్జ్ పాఠశాలతో సహా పలు విద్యాసంస్థలకు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ కాల్స్ చేసింది 12 ఏళ్ల విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపు వస్తున్నాయని మీడియాలో కథనాలు చూసి తాను మెయిల్ చేసినట్లు బాలుడు వెల్లడించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు పట్టుకోవడం లేదన్న ఆవేదనతో తాను ఆ పని చేశానని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో అధికారులు బాలుడితో సహా అతడి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. మరో శనివారం సైతం ఆర్కేపురంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌తో సహా పలు విద్యాసంస్థలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్యదళంతో అక్కడకు చేరుకుని తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తు



న్నారు. కాగా ఢిల్లీలో ఇలా పాఠశాలలకు బెదిరింపు రావడం వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. డిసెంబర్ 9న కూడా 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలను అమర్చామని, వాటిని పేల్చకుండా ఉండాలంటే 30 వేల డాలర్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించారు. అయితే అది నకిలీదని ఆ తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ యేడాది ఆరంభంనుంచి ఢిల్లీ, ఇతర ప్రాంతాల్లో పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అక్టోబర్‌లో రోహిణి ప్రాంతంలోని ఓ సిఆర్పీఎఫ్ స్కూల్ బయట బాంబు పేలుడు చోటుచేసుకోవడం తీవ్రకలకలం రేపింది.



# నా రాజీనామా వార్తలు కేవలం పుకార్లే..

## మహారాష్ట్ర పిసిసి చీఫ్ నానా పాటోల్

**ముంబయి, డిసెంబరు 14:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు నానాపాటోల్ రాజీనామాచేశారంటూ వచ్చిన వార్తలను ఆయన కొట్టివేసారు. తాను ఎలాంటి రాజీనామా చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తన పదవీకాలం మూడేళ్లు మాత్రమేనని కానీ తాను నాలుగేళ్లుగా అధ్యక్షపదవిలో కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. అయినా తాను పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవికి పోటీచేయడం,చేయకపోవడం అనేది తమ పార్టీ అంతర్గత వ్యవహారమని పాటోల్ వ్యాఖ్యలుచేసారు. ప్రతి ఒక్కరికీ పార్టీకోసం పనిచేసే అవకాశం రావాలని ఆయన అన్నారు. మా పార్టీ గెలిచిన క్రెడిట్ తాను ఎన్నడూ తన ఖాతాలో వేసుకోలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా ప్రతి ఒక్కరూ బాధ్యులేనని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహావికాస్ ఆగాడి కూటమి విజయం సాధిస్తుందని అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మళ్లీ బిజెపి మహాయుతి కూటమికే మరాఠా ప్రజలు పట్టం కట్టారు. దేవేంద్ర ఫడ్నవిస్ సీఎంగాను అజిత్‌పవార్, ఏక్‌నాథ్‌షిండేలు డిప్యూటి సిఎంలుగాను ప్రమాణాలు చేసిన సంగతి తెలిసిందే.

# ఇస్రోలో సరికొత్త సాంకేతిక పరికరాలు

## వర్క్‌షాప్‌లో మాట్లాడిన చైర్మన్ సోమనాథ్


**శ్రీహరికోట (తడ), డిసెంబరు 14 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు భవిష్యత్‌లో ఇస్రో చేసే సరికొత్త సాంకేతిక వ్యవస్థల గురించి బెంగళూరులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఇస్రోతో పాటు ఇన్‌స్పేస్ అధికారులు పాల్గొన్నారు. అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు, సాంకేతిక వ్యవస్థలు తదితర వాటిని ఉపయోగించే విధానంపై ఈ సెమినార్‌లో చర్చించారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయింక, వివిధ ఆటోమొబైల్



పరిశ్రమల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆటోమొబైల్ పరిశ్రమల్లో ఇస్రో ఉపయోగించే కెమెరాలు, సెన్సార్లు వంటివి ఉపయోగించే విధానాన్ని చర్చించారు. భారత పరిశ్రమలను మరింత బలోపేతం చేసే దిశగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పలువురు పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల కారణంగా ఇప్పటికే వైద్యరంగంలోనూ విస్తృతంగా సేవలు అందిస్తున్నామని, అదేవిధంగా పారిశ్రామిక, వివిధ రంగాలకు అంతరిక్ష పరిశోధనల ఉపయోగించుకోగలమన్నారు. ముఖ్యంగా అంతరిక్ష విజయాలు, భవిష్యత్ టెక్నాలజీని అభివృద్ధి చేసేందుకు పరస్పర సహకారాల అవసరాల గురించి మాట్లాడారు.

# గోవా నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి

## వారిపై క్యాసినో డైరెక్టర్, అనుచరులు దాడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులపై జరుగుతున్న వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఓ కేసు నేపథ్యంలో క్యాసినో నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి అధికారులపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గోవాలోని ఆఫ్‌షోర్ క్రూయిస్ ఫ్రైడ్ క్యాసినో నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ పోలూరి చెన్నకేశవరావు, ఇద్దరు సిబ్బందిపై క్యాసినో డైరెక్టర్, అతడి అనుచరులు దాడికి పాల్పడినట్లుగా గోవా పోలీసులు వెల్లడించారు. మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి తాము స్వాధీనం చేసుకున్న ఆధారాలను సైతం ధ్వంసం చేశారని అధికారులు ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదుచేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని నిందితులు బెదిరించారన్నారు. గత నెలలో ఢిల్లీలోని బిజ్వాసన్ ప్రాంతంలో ఓ సైబర్ మోసం కేసును ఇడి అధికారులు దర్యాప్తు చేస్తున్నసమయంలో పలువురు దుండగులు వారిపై దాడులకుపాల్పడ్డారు.

జనవరిలోనూ పశ్చిమబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో కేసు దర్యాప్తుకు వెళ్లిన అధికారులపై అక్కడి వారు దాడి చేయడంతో ముగ్గురు అధికారులు గాయ పడ్డారు.

దీంతో కేంద్ర దర్యాప్తు సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# అద్వానీకి అస్వస్థత

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** బిజెపి అగ్రనాయకుడు మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వానీ అస్వస్థతకు గురయ్యారు. చికిత్సనిమిత్తం ఆయనను ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా



ఉందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. రెండు రోజులక్రితమే ఆరోగ్యం క్షీణించడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించినట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. 97యేళ్ల వయసులో ఉన్న ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ ఏడాది ఆగస్టులో కూడా అపోలోలో చికిత్స తీసుకున్నారు. 1927 నవంబరు 8న అవిభక్త భారత్ లోని కరాచిలో జన్మించిన అద్వానీ సుదీర్ఘకాలం బిజెపిలో పనిచేసి వివిధ హోదాల్లో సేవలందించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నతో సత్కరించింది.

## కార్ రేసింగ్‌లో కెటిఆర్ అక్రమాలు రుజువైతే చట్టరీత్యా చర్యలు




**చట్టం ముందు అందరూ సమానులే**
**సిఎం రేవంత్ బంధుప్రీతి ప్రదర్శించలేదు**
**తెలుగు చిత్రసీమకు, కాంగ్రెస్‌కు విడదీయరాని బంధం**
**పిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాత వార్త:** కార్ రేసింగ్ స్కామ్‌లో కెటిఆర్ అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడి యాతో మాట్లాడుతూ కార్ రేసింగ్‌లో నిధులు గోల్‌మాల్ జరిగినట్లు అధికారులు గుర్తించారని ఆయన వివరిం చారు. పదేళ్ల కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు, కవితలు అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ధ్యాస ఎందుకు పెట్టలేదని ఆయన నిల దీశారు. ఇచ్చిన మాటకు నిలబడి కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొ న్నారు. చట్టం ముందు అందరు సమానులే చట్టానికి ఎవరూ అతీతులు కాదు, సిఎం రేవంత్‌రెడ్డికి అల్లు అర్జున్ కుటుం బంతో బంధుత్వం ఉందని మహేష్‌కుమార్ గుర్తుచేశారు. అల్లు అర్జున్ మామ మా పార్టీకి చెందిన నాయకుడే సిఎం రేవంత్‌రెడ్డి బంధుప్రీతి ప్రదర్శించలేదని ఆయన చెప్పుకొచ్చారు. పుష్ప-2 సినిమా ప్రదర్శన థియేటర్‌లో అల్లు అర్జున్ కారణంగా తొక్కి సలాటలో సామాన్యురాలు ప్రాణాలు కోల్పోయింది. ఆమె కొడుకు చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నారని టిపిసిసి చీఫ్ తెలిపారు. తెలుగు చిత్రసీమకు కాంగ్రెస్‌కు విడదీయరాని బంధం ఉందని ఆయన చెప్పారు. ఫిల్మ్ స్టుడియోలు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇచ్చి వెసులుబాటు కల్పించడం వల్లే చిత్రసీమ మద్రాసు నుంచి హైదరాబాదకు వచ్చిందని ఆయన తెలిపారు. చరిత్ర తెలుసుకొని బిజెపి నేతలు మాట్లాడాలని ఆయన హితవు చెప్పారు. బిఆర్ఎస్ ఎందుకు రౌండ్ టేబుల్ సమావేశం పెడుతోందని ఆయన నిలదీశారు.



## సాంకేతిక ఆలంబనగా ముందుకు సాగండి

**యువ వాయుసేన అధికారులకు**
**ఎయిర్ చీఫ్‌మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్ పిలుపు**

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 14, ప్రభాతవార్త:** భారతీయ రక్షణ దళాలు విలువలను కాపాడుతూనే సాంకేతికత ఆలంబనగా యువ అధికారులు సేవలు అందించాలని ఎయిర్ చీఫ్‌మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్ పిలుపు నిచ్చారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో గ్రాడ్యుయేషన్ పెరేడ్ జరిగింది. ఆరు నెలలుపాటు శిక్షణ పొందిన 204 మంది ఫ్లైయింగ్ క్యాడెట్స్‌లో 178 మంది యువకులు 26 మంది మహిళలు నేవీ, కోస్ట్‌గార్డ్ విభాగాలకు చెందిన వారితోపాటుగా వియత్నాం దేశానికి చెందిన అధికారులు ఉన్నారు. ముఖ్యఅతిథి ఎయిర్ చీఫ్ మార్షల్ వాయుసేనలోకి అడుగు పెడుతున్న యువఅధికారులకు వింగ్స్‌ను ప్రదానం చేశారు. అంతకు ముందు ఫ్లైయింగ్ ఆఫీసర్ పారాగ్ ధన్‌కర్ నేతృత్వంలో జరిగిన పెరేడ్ హైలెట్‌గా నిలిచింది. ఎయిర్‌చీఫ్ వారి నుంచి గౌరవవందనం స్వీకరించారు. శిక్షణలో బాగంగా ఫ్లైయింగ్ బ్రాంచిలో ఉత్తముడిగా ఫ్లైయింగ్ ఆఫీసర్ పారాగ్ ధన్‌కర్ నిలవగా ప్రెసిడెంట్ ఫ్లాగ్‌తో పాటుగా స్వోర్డ్ ఆఫ్ హానర్‌ను అందుకున్నారు. గ్రౌండ్ డ్యూటీ బ్రాంచ్‌నందు ఫ్లైయింగ్ ఆఫీసర్ రామ్ ప్రసాద్ గురజార్ ఉత్తముడిగా ఎంపిక కాగా ఆయన ప్రెసిడెంట్ ఫ్లాగ్‌ను స్వీక రించారు. ఎయిర్ చీఫ్‌మార్షల్ మాట్లాడుతూ దేశరక్షణ కోసం అహర్నిశలు శ్రమించాలని కోరారు. గ్రాడ్యుయేషనే పెరేడ్ సందర్భంగా నిర్వహించిన వాయు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిలాటిస్, హాక్, కిరణ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు పెరేడ్ సందర్భంగా ఫ్లైపాస్ట్‌ను నిర్వహించాయి. యుద్ధవిమానమైన సుఖోయ్ 30 ఎంకెఐ నీలాకాశంలో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

## గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందజేత

**మంత్రి కొండా సురేఖ**

**హత్నూర, డిసెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో నేటి నుంచి నూతన మెనూ అమల్లోకి తీసుకు వచ్చిందని అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంచరీ జూనియర్ కళాశాల ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ కార్యక్ర మాన్ని మంత్రి కొండా సురేఖ ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో వసతిగృహాలలో ఈరోజు నూతన మెనూ ప్రకారం భోజనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములు అయ్యారన్నారు. గురుకుల విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆడపిల్లలకు మంచి డైట్ ఇవ్వాలి, కానీ గత ప్రభుత్వం వారికి ఇవ్వలేద న్నారు. దీంతో బాలికలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరికొత్త నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. 16 పెరగని పెరుగని డైట్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం పెంచిందన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే భోజనంలో నూతన మెనూ ప్రకారం చికెన్, గుడ్డు, మటన్‌లలో ఏదో ఒకటి ఉండేలా మెనును రూపొందించినట్లు మంత్రి తెలిపారు. మెనూ ప్రకారం తప్పనిసరి భోజనాలు అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## తెలంగాణ అభివృద్ధికి కేంద్ర వ్యయం రూ.10లక్షల కోట్లు

**కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పనితీరుతో ప్రగతి, ప్రతిష్ట తిరోగమనం :**
**మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్**



**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధి కోసం గత పదేళ్లలో నరేంద్ర మోడి ప్రభుత్వం దాదాపు రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వ హించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పని తీరుతో తెలంగాణ ప్రగతి, ప్రతిష్ట తిరోగమనంలో నడుస్తున్నదన్నారు. కాంగ్రెస్ వస్తే మోసపోయి గోసపడతామని 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనే చెప్పామని, మాటల గారడీ, కల్లబొల్లి మాటలు, 6 అబద్ధాలు, 66 మోసా లతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో తెలంగాణ అభివృద్ధి మసకబారి ప్రమాదంలో పడింద న్నారు. గల్లీలో తిట్లు, ఢిల్లీలో మెట్లు, దేవుడి మీద ఒట్లు అన్న చందంగా ఉంది రేవంత్ రెడ్డి పాలన తీరు ఉందన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంపై, బిజెపిపై విమర్శలు, ఢిల్లీలో వివిధ ఆఫీసుల మెట్లు ఎక్కడం, దేవుళ్ల మీద ఒట్లు పెట్టి హామీలివ్వడం, ఇదే రేవంత్ రెడ్డి పనితీరు అన్నారు. యేడాది పాలనలో 24 సార్లు ఢిల్లీకి వెళ్లి గిన్నిస్ రికార్డ్ సృష్టించారని అన్నారు. ఇప్పుడేమో తాము పబ్లిసిటీ చేసుకునేందుకు పైసలివ్వాలని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని అడుగుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.2 లక్షల 40 వేల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు కావాలని రేవంత్‌రెడ్డి అడుగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి పదేపదే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగు తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఇప్పుడు తెలంగాణలో బిజెపి సభ్యత్వ పర్వం, సంఘటన పర్వం నడుస్తోందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వందకు వందశాతం తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుంది. ఈ మీడియా సమావేశంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమత, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థినికి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శ

**హైదరాబాద్ (పంజగుట్ట), డిసెంబరు 14, ప్రభాతవార్త:** నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లీలావతి అనే గురుకుల విద్యార్థినిని మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈనెల 10న కిచిడి తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లోనే ఉంచి వారికి చికిత్సను అందించారన్నారు. నాలుగురోజులైనా వారింకా పూర్తిగా కోలుకోలేదన్నారు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్సను అందిస్తున్నారన్నారు. తోటి విద్యార్థులతో ఆడుతూ పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి మౌనంగా ఇలా ఆసుపత్రి బెడ్‌పై ఉండడం చూస్తే మనసు కలచి వేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**


నూతన మెనూను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

**మరిపెడ, డిసెంబరు 14, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌తో కలసి నూతన మెనూను ప్రారంభించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విద్యార్థిని విద్యార్థులకు చాలీచాలని మెస్ చార్జీలు ఇచ్చి నాసిరకమైన భోజనాన్ని అందించారన్నారు. కాంగ్రెస్ హయాంలో పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు మెస్ చార్జీలను 40శాతం పెంచామన్నారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామిలతో పాటు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నూతన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి, నాయకులు రఘువీరారెడ్డి, తాజుద్దీన్, రవినాయక్, యుగంధర్‌రెడ్డి, అంబరీష, అభినవరెడ్డి, విజయనాయక్, అప్జల్, బట్టునాయక్, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.


## సహకార బ్యాంకుల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

**సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం మహాసభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సహకార బ్యాంకుల బలోపేతం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రభుత్వ శాఖలకు చెందిన నిధులను కొంత శాతం సహకార బ్యాంకులలో డిపాజిట్ చేసి .. కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. అలాగే సెంట్రల్ బ్యాంకుల్లోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ సహకార సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం 4వ మహాసభలో కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయ రంగానికి, రైతుకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న సహకార బ్యాంకుల బలోపేతం కోసం ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమానికి టిసిసిబిఇఎ అధ్యక్షులు, ఎపిటిబిఇఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టిఎస్కాబ్) అధ్యక్షులు మార్నేని రవీందర్ రావు, ఎఐసిబిఇఎఫ్ చైర్మన్ తపన్ కుమార్ బోస్ తదితరులు పాల్గొన్నారు. సహకార బ్యాంకుల యాజమాన్యం, సహకార బ్యాంకుల వ్యవ స్థలో రెండంచెల వ్యవస్థను అమలు చేయాలనే ఉద్యోగుల డిమాండ్ న్యాయమైనదని, దీని వల్ల వ్యవస్థాపరమైన ఖర్చులు, వడ్డీ తగ్గి ప్రధాన లబ్ధిదారులైన రైతులకు మేలు జరుగుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు.

## దేశాభివృద్ధికి ఐదు సూత్రాలను ప్రకటించిన దార్శనికుడు సంజయ్ గాంధీ

**గాంధీభవన్‌లో సంజయ్‌గాంధీ 44వ వర్ధంతి, నేతల నివాళులు**



**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాత వార్త:** దేశాభివృద్ధికి ఐదు సూత్రాలను ప్రక టించిన దార్శనికుడు సంజయ్‌గాంధీ అని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ కొని యాడారు. సంజయ్ గాంధీ 44వ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్‌లో శనివారం ఆయన చిత్రపటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. దేశంలో క్షేత్రస్థాయి నుంచి యువత రాజకీయాల్లోకి తీసుకొచ్చి కొత్త ఆలోచనలు చేయడమే కాకుండా గ్రామ గ్రామన యువజన సంఘాలను ఏర్పాటు చేసి రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు ఆయన కృషిచేశారని అన్నారు. జనతాపార్టీ వైఫల్యం చెందాక ఇందిరాగాంధీని తిరిగి ప్రధాన మంత్రిగా దేశంలో చూపించేందుకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయమైందని అన్నారు. విమాన ప్రమాదంలో ఆయన మృతి దేశంకు మరో మంచి నాయకత్వం లేకుండా చేసిందని ఆవేదన చెందారు.

## ఇరిగేషన్ అధికారులపై దాడిచేసిన మెడికల్ కాలేజీ యాజమాన్యాన్ని శిక్షించండి

**ఎఇఇ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్**

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** అబ్దుల్లాపూర్ మెట్ జఫర్ గూడలో బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళ్ళిన ఇరిగే షన్ అధికారులపై నోవా మెడికల్ కాలేజి యాజమాన్యం బౌన్సర్లతో దాడి చేయిం చారని ఆ కళాశాల యాజమాన్యం దాడిలో పాల్గొన్న బౌన్సర్లను శిక్షించాలని తెలంగాణ ఎఇఇ అసోసియేషన్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్ సెక్రటరీ నాగ రాజులు సంయుక్తంగా డిమాండ్ చేశారు. తెలంగాణ ఎఇఇ అసోసియేషన్ సమావేశం శనివారం ప్రత్యేకంగా జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీర్లు సోమవారం నుంచి నల్లబ్యాడ్జ్‌లు ధరించి నిరసన తెల పాలని ఆయన కార్యాచరణ ప్రకటించారు. ప్రభుత్వం దాడిచేసినవారిని చట్ట రీత్యా అరెస్టు చేయకపోతే దశలవారిగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మొదటిదశలో నోవా మెడికల్ కాలేజి ముందు ధర్నా చేస్తామని తెలిపారు.

## గురుకులాల్లో పౌష్టికాహారానికి యేటా రూ.470 కోట్లు

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ వాసవి గృహాలతో పాటు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం రూ.470 కోట్లు నిధులు కేటాయిం చిందని రాష్ట్ర నీటి పారుదాల, పౌర సరఫ రాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం సికిందరాబాద్ మహేంద్ర హిల్స్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల రెసిడెన్షియల్ హైస్కూల్, జూనియర్ కళాశాలలో నిర్వ హించిన డైట్‌మెను ప్రారం భోత్సవ, విద్యార్థులు నిర్వహించిన సహపంతి భోజన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 40 శాతం మెస్ ఛార్జీలను పెంచిందన్నారు. రాష్ట్రంలో 10,25 రెసిడెన్షియల్, 313 ఆశ్రమ పాఠశాలలు, 495 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, 2,100 సాంఘీక సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయన్నారు. వీటికి ప్రతి ఏటా 470 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను, పౌష్టి కాహారాన్ని అందిస్తున్నా మన్నారు.

అదే విధంగా కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తనకు రాజకీయంగా ప్రోత్సాహాన్ని అందించారన్నారు. మహేంద్రహిల్స్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు చల్లటి నీటితో స్నానం చేయాలంటే వణికి పోతున్నారని, మంత్రి దృష్టికి ప్రిన్సిపాల్ ఈ విషయాన్ని తీసుకొనిరాగా సోలార్ వాటర్ హిటర్, ఇన్‌వేటర్, ల్యాబ్ సౌకర్యాల కోసం తక్షణమే రూ.25 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటులో కెసిఆర్ పొరపాటే సిఎం కూడా చేశారు

**ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ**

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో మాజీ సిఎం కెసిఆర్ చేసిన పొరపాటునే సిఎం రేవంత్‌రెడ్డి చేశారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆరోపించారు. గతంలో కెసిఆర్ తన కుమార్తె కల్వకుంట్ల కవిత రూపంలో తెలంగాణతల్లి విగ్రహాన్ని రూపొం దిస్తే, రేవంత్‌రెడ్డి తన తల్లి రూపంలో ఊరు, పేరులేని మరో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారన్ని ఆయన దుయ్యబట్టారు. ఇలాంటి తల్లి విగ్రహాలను తాము ఎందుకు అమోదించాలన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూలీకి వెళ్లే తల్లి కొడవలి పట్టుకుంటుందని, కంకులు పట్టుకోదని, తలకు కిరీటం, నడుముకు వడ్డాణం, పట్టుచీర ఉండద న్నారు. పేదవర్గాల కోసం జీవితాలను త్యాగం చేసిన చాకలి ఐలమ్మ, సదాలక్ష్మి వంటి తల్లుల రూపాలను ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. తెలంగాణ తొలి ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ మంత్రి పదవికి రాజీనామా చేశారని, మలిదశ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్, గాదె ఇన్నయ్య, ననుమాస స్వామి తదితరులు ఎంతో మంది ప్రముఖులు ఉన్నారని వీరంతా ప్రముఖులు కాదా? అని ప్రశ్నించారు.

## కొంతమంది కోసం రాజ్యాంగం తాకట్టు

**ఆ అంశం చర్చకు రాకుండా లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ ప్రయత్నం: ఎంపి చామల**

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని కొంత మంది వ్యక్తులకోసం ఎన్‌డిఎ ప్రభుత్వ పెద్దలు తాకట్టుపెట్టే కుట్రలు చేస్తున్నదని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై మీద చర్చ జరుగాలని శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయినరోజే మేము ఇండియా కూటమి పట్టుపట్టాము కానీ ఎన్‌డిఎ పాలకులు అడ్డుకొంటున్నారని ఆవేదన చెందారు. బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఎన్‌డిఎ పాలకులు అడుగడుగున ఉల్లంఘిస్తున్నారని ఆయన ఆరోపించారు. 400 మంది ఎంపిలు బిజెపి గెలిచి వుంటే రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేసే ఆలోచన ఉండేదని ఆయన భాష్యం చెప్పారు. దేశప్రజలు సహకరించలేదని ఆయన వివరించారు. నేను పార్లమెంట్ సభ్యుడిగా కొత్తగా ఎన్నికైనాను ఉభయ సభల్లో కూడా ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం అంశంపై చర్చ రాకుండా లోక్‌సభలో స్పీకర్, రాజ్యసభలో చైర్మన్ ప్రయత్నం చేశారు.

## చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఏమైంది?

**బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్**

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు ఇచ్చిందని, అలా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంశాలు బడ్జెట్‌లోనూ కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులను దారిమళ్లిస్తోందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు అధ్యయనం చేసేందుకు తనిఖీల పేరుతో తూతూమంత్రంగా రాష్ట్ర మంత్రులు మూకుమ్మడిగా బయల్దేరారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 8 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తుందన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతమేర దొడ్డుబియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాలు నరకకూపాలుగా మారిపోయాయన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆహారం వికటించి తొమ్మిదిమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. నాణ్యమైన భోజనం పెట్టాలని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ మంత్రులేమో ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక కుట్ర దాగి ఉందంటూ ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు.

రాష్ట్రంలో హాస్టళ్లు, గురుకులాల్లో అనేకమంది అభశుభం తెలియని విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడం, అనారోగ్యం పాలవ్వడం, ప్రాణాలు కోల్పోవడం ఇలాంటి ఘటనలతో ఆవేదన కలుగుతుందన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో తప్పిదాలను సరిదిద్దుకోకుండా చోద్యం చూస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ వైఖరితో మాసబ్‌ట్యాంక్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖలో నిధుల్లేకుండా వెలవెలబోతున్నదని అన్నారు. విద్యార్థుల కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల సంఖ్యను పెంచుతామంటూ హామీలు గుప్పించిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. టార్గెట్లేమో వందలు అమలు మాత్రం పదుల సంఖ్యలోనా అంటూ ప్రశ్నించారు.

విద్యార్థుల తల్లిదండ్రులేమో అప్పులు చేసి పిల్లలను విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు పంపించగా, ఆర్థిక భారంతో సతమతమవుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు, అత్యంత వెనుకబడిన తరగతుల వారికి రూ. 400 కోట్లు, గిరిజన సబ్సిడీ పథకాలకు రూ. 300 కోట్లు కేటాయిస్తామని చెప్పారు, కానీ ఖర్చు చేసింది అరకొర మాత్రమే అన్నారు.



## సంబరాల మధ్య ప్రారంభమైన సంతోష్ ట్రోఫీ

### సర్వీసెస్ టీమ్‌పై 10 స్కోర్‌తో గెలిచిన మణిపూర్ జట్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 14:** దాదాపు 57 సంవత్సరాల తర్వాత హైదరాబాదులో జరుగుతున్న సంతోష్ ట్రోఫీ ఫుట్ బాల్ పోటీలు శనివారం శ్రీనిధి ఫుట్ బాల్ క్లబ్‌లో ప్రారంభం అయ్యాయి.ప్రారంభ మ్యాచ్లో సర్వీసెస్ టీం పై 10 స్కోర్ తో మణిపూర్ జట్టుగెలిచింది. మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ వర్సెస్ రాజస్థాన్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లను స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి ప్రారంభించారు.ఫుట్‌బాల్ క్రీడకు జాతీయస్థాయిలో అతిపెద్ద టోర్నమెంట్ అయిన సంతోష్ ట్రోఫీ 57 సంవత్సరాల తర్వాత హైదరాబాదు నగరంలో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. హైదరాబాద్ ఫుట్ బాల్‌కు పునర్ వైభవం తీసుకొచ్చేందుకు ఇంటర్ కాంటినెంటల్ కప్ 20,24 ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ తోపాటు సంతోష్ ట్రోఫీని నిర్వహించామని మరిన్ని జాతీయ అంతర్జాతీయ పోటీలకు తెలంగాణ వేదికగా మారనుందని శివసేనారెడ్డి అన్నారు.జరిగిన మ్యాచ్ లు వివరాలు: మణిపూర్ వర్సెస్ సర్వీసెస్ 10 స్కోర్‌తో మణిపూర్ జట్టు విజయం సాధించగా, తెలంగాణ వెర్సెస్ రాజస్థాన్ మ్యాచ్లో 11తో మ్యాచ్ డ్రా అయింది. సాయంత్రం 7:30 కు వెస్ట్ బెంగాల్ వర్సెస్ జమ్మూ కాశ్మీర్ జట్ల మధ్య మరో పోటీ జరిగింది. 3-1 స్కోర్‌తో జమ్మూ కాశ్మీర్ జుట్టుపై వెస్ట్ బెంగాల్ జట్టు గెలిచింది. ఆదివారం మ్యాచ్‌ల వివరాలు :గ్రూపు బి1)కేరళ వర్సెస్ గోవా (ఉదయం 9 గంటలకు )2) తమిళనాడు వర్సెస్ మేఘాలయ (మధ్యాహ్నం 2.30 గంటలకు)3) ఢిల్లీ వెర్సెస్ ఒడిస్సా (సాయంత్రం 7:30కు)క్వార్టర్స్ ఫైనల్స్ వరకు మ్యాచ్ లన్ని శ్రీనిధి ఫుట్ బాల్ క్లబ్ అజీజ్ నగర్ లో జరుగుతుండగా, డిసెంబర్ 29న సెమీఫైనల్స్, డిసెంబర్ 31న ఫైనల్స్ గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్నాయి.

## అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు 14 రోజులు గడిచినా జీతాలు లేవు: మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 14:** అంగన్‌వాడీ, ఆయాలకు 14 రోజులు గడిచినా జీతాలు ఇవ్వకలేదని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు అంటూ రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. డిసెంబర్‌లో 14వ తేదీ వచ్చినా 39,568 మంది అంగన్‌వాడీ టీచర్లలు, ఆయాలు జీతాలు రాక ఆవేదన చెందుతున్న పరిస్థితి ఉందన్నారు. పది నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు కూడా చెల్లించని దుస్థితి నెలకొందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు సాధించిన ఘనత ఇదేనని ఎద్దేవా చేశారు. విశ్రాంత ఉపాధ్యాయులను, ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నావంటూ మండిపడ్డారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇలా లక్షల మంది సకాలంలో జీతాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తున్న డబ్బా ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని.. ఉద్యోగులందరికీ సకాలంలో జీతాలు చెల్లించి మాట నిలుపుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## మూడు నెలలైనా.. జీతాలు రావా?

>> దర్శి రాహుల్‌బొజ్జ ఈ అంశం తేల్చాలని జిఎడికి లేఖ రాశారు. పే అండ్ అకౌంట్ డైరెక్టర్ ఫైనాన్స్ కార్యదర్శికి ఈ వివాదం పరిష్కరించాలని లేఖరాయగా.. వారు కూడా చేతులు ఎత్తేసి నిర్ణయంతీసుకోకుండా విషయాన్ని జిఎడి కోర్టులోకి నెట్టేశారు. దీంతో ఈ వివాదం ఇప్పట్లో తీరేనా? జనవరి నూతన సంవత్సరం కూడా జీతాలు అందుకోలేమేమోనని నూతనంగా నియామకమైన యువ ఇంజనీర్ల ఆందోళన చెందుతున్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు భిన్నంగా పోస్టింగ్ ఇచ్చారని తొలుత నిజామాబాద్ పే అండ్ అకౌంట్ అధికారులు పొరుగు జోన్ అభ్యర్థులకు అక్టోబర్ నెల జీతాలు నిలిపివేశారు. అది క్రమంగా గజ్వేల్, కామారెడ్డి, ఖమ్మం, ములుగు, కరీంనగర్, వరంగల్, కొత్తగూడెం, ఆదిలాబాద్ సిఇల పరిధిలో పనిచేస్తున్న పొరుగు జోనల్ ఎఇఇల జీతాలు నవంబర్‌నెలలో ఇవ్వకుండా నిలిపివేశారు. సుమారు 103 మందికిపైగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు పనిభారం రీత్యా పొరుగు జోన్‌లో పోస్టింగ్ ఇవ్వడంతో వారి జీతాలు చెల్లించకుండా నిలిపివేశారు. మల్టిజోన్ -2కు సంబంధించిన ఉద్యోగులను రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా మల్టీజోన్-1లో పోస్టింగ్ ఇచ్చారని నిజామాబాద్ సిఇ పరిధిలోని పే అండ్ అకౌంట్స్ అధికారి తొలుత అభ్యంతరం తెలుపుతూ .. అక్టోబరు జీతాలు నిలిపివేశారు. మల్టీజోన్-1లో ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలు ఉంటాయి. ఆయా సిఇల పరిధిలోని పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్లు నవంబరు నెల జీతాలు చెల్లించకుండా డైరెక్టర్ వర్క్స్ అండ్ అకౌంట్స్ పణీభూషణ్ ఉత్తర్వులు జారీచేయడంతో ఇప్పుడు పొరుగు జోన్‌లో పనిచేస్తున్న ఎఇఇల జీతాలు నిలిపివేశారు. మల్టీజోనల్ -2లో సుమారు 10 మందికిపైగా మల్టీజోన్-1 చెందిన వారు పనిచేస్తున్నట్లు తెలిసింది. అదే విధంగా మల్టీజోన్-2కు చెందిన వారు సుమారు 93 మంది మల్టీజోన్ -1లోఎఇఇలుగా నియమించబడినారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 120 మందికిపైగా జోనల్‌పేచితో జీతాలు నిలిపివేయబడ్డాయి. జోనల్‌వ్యవస్థకు భిన్నంగా పొరుగుజోన్‌లో నియామకమైన వారికి జీతాలు చెల్లింపుపై చట్టబద్ధతను వివరించాలని ఇరిగేషన్ శాఖ ఇఎన్‌సి అడ్మిన్ ఓవైపు ఫైనాన్స్ డిపార్టుమెంట్‌కు అనుమానం నివృత్తికోసం లేఖను కూడా రాశారు. ఫైనాన్స్ నుంచి ఎలాంటి సూచనలు రాకముందే నవంబరు నెల జీతం చెల్లించకుండా ఉత్తర్వులు జారీచేశారు. నిజామాబాద్ పేఅండ్‌అకౌంట్ పరిధిలో కొత్తగా నియామకమై విధుల్లో చేరి రెండు నెలల గడుస్తున్నా కూడా ఎఇఇలకు తొలిజీతం తీసుకోలేదు.

# ప్రతినెల 10నే డైట్ చార్జీల చెల్లింపు

### సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించిన సిఎం రేవంత్, డి.సిఎం భట్టి

### 140 మంది ప్రజాప్రతినిధులు, 450 మంది ఐఎఎస్, ఐపిఎస్‌లచే ప్రారంభం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 14:** రాష్ట్ర విద్యారంగ చరిత్రలో శనివారం అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో ఒకేసారి కామన్ మెనూ శనివారం విజయవంతంగా అమలు ప్రారంభమైంది. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిల్కూరులోని టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం బోనకల్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రారంభించారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, గ్రంధాలయ ఛైర్మెన్లు ఇతర ప్రజాప్రతినిధులు, ఐఏఎస్,ఐపిఎస్,ఐఎఫ్ఎస్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కామన్ డైయిట్ ను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం చదువుతోపాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఒకే రకమైన పౌష్టిక ఆహారం అందించే విధంగా డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నది. పెంచిన డైయిట్ చార్జీల కనుగుణంగా నేడు కామన్ డైయిట్ అమలులోకి వచ్చింది. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు తదితర దాదాపు 140 మంది ప్రజాప్రతినిధులు కామన్ డైయిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు, 450 మంది సీనియర్ ఐఏఎస్,ఐపిఎస్,ఐఎఫ్ఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా సీనియర్ అధికారులు రాష్ట్రంలోని అన్ని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యారులు, తల్లితండ్రుల సమక్షంలో కామన్ డైట్ ను ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఇక నుండి ప్రతి నెలా 10 వ తేదీనే డైట్ చార్జీల బిల్లులను గ్రీన్ ఛానెల్ లో చెల్లించనున్నట్లు ప్రకటించారు.వికారాబాద్ పట్టణంలోని మైనారిటీ సంక్షేమ హాస్టల్లో రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కామన్ డైట్‌ను ప్రారంభించారు. తిరుమలాయ పాలెం మండలం మహ్మదాపురం గ్రామంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల(బాలురు)లో విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ షేక్ పేట సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బాయ్స్ కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమమే, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. గణపురం మండలం, గాంధీనగర్‌లో మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో నూతన డైట్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు ప్రారంభించారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంచరీ జూనియర్ కళాశాల (బిఆర్ఎసి,టిఎస్‌డబ్ల్యూఆర్) ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు. హైదరాబాద్ జిల్లా మహేంద్ర హిల్స్ గర్ల్స్ సంక్షేమ హాస్టల్ లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కామన్ డైయిట్‌ను ప్రారంభించారు.

### సిరియాలోని అసద్ పాలనలో మరో ఘోరం..

## పెంపుడు సింహానికి ఆహారంగా ఖైదీలు!

### నరరూప రాక్షసుడు దక్కాక్‌కు బహిరంగ ఉరి అమలు

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** సిరియాలో నియంత అల్ బషర్ పాలనలో జరిగిన ఘోరాలు, అకృత్యాలలో మరో దారుణం తాజాగా వెలుగు చూసింది. బషర్ హయాంలో అసద్ టైగర్ ఫోర్స్ అనే సాయుధ విభాగానికి అధిపతిగా పనిచేసిన తలాల్ దక్కాక్ సర్కారుపై తిరుగుబాటు చేసిన ఖైదీలను సైద్నాయా జైలులో వున్న పెంపుడు సింహానికి ఆహారంగా వేసే వాడని తాజాగా తెలుగు చూసింది. అప్పట్లో సిరియాలో తిరుగుబాటు చేసిన వారు, ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలకు దిగిన వారు, గిట్టనివారుగా ముద్రపడ్డ వారిని అసద్ టైగర్ ఫోర్స్ రాత్రికి రాత్రి ఎత్తుకుపోయేది. అనంతరం వారి ఆచూకీ ఎవరికి తెలిసేది కాదు. వీరందరిని మానవ వధశా ల సైద్నాయ జైలుకు తరలించేవారు. ఇందులో మాట వినని వారిని చిత్ర హింస లకు గురిచేసేందుకు ప్రత్యేకంగా వున్న రెడ్ బిల్డింగ్‌లో తరలించి అక్కడ దారుణంగా హింసించేవారని తాజాగా తేలింది. కాగా ఇదే జైలులో అసద్ టైగర్ ఫోర్స్ అధినేత తలాల్ దక్కాక్‌కు ఓ పెంపుడు సింహం వుండేది. ఈ సింహం నరమాంసం రుచి మరిగినదిగా చెబుతున్నారు.

తలాల్ దక్కాక్ తనకు ఎదురు తిరిగిన వారితో పాటు అసద్ సర్కారును దిక్కరించిన వారిని చిత్ర హింసలకు గురిచేసి తన పెంపుడు సింహానికి ఆహారంగా వేసేవాడని తాజాగా తేలింది. సిరియాను తిరుగుబాటుదారులు హస్తగతం చేసుకున్న తరువాత నరరూప రాక్షసుడుగా పేరొందిన తలాల్ దక్కాక్‌ను ఉరితీసినట్లు తెలుస్తోంది. సిరియా పశ్చిమ ప్రాంతంలోని హయా పట్టణంలో తలాల్ దక్కాక్‌ను బహిరంగంగా ప్రజలందరూ చూస్తుండగానే తిరుగుబాటు దారులు ఉరితీసినట్లు తెలుస్తోంది. కాగా దక్కాక్ వద్ద 1500 మంది ఉగ్రవాద సైనికులు పనిచేసేవారని తెలిసింది. వీరి అండదండలతో దక్కాక్ సొంతంగా నేర సామ్రాజ్యాన్ని స్థా పించాడు. కిడ్నాపులు, దౌర్జన్యాలు, బలవంతపు వసూళ్లు, హత్యలు, దోపిడిలకు ఇతని ముఠా పెట్టింది పేరుగా చెబుతున్నారు.

2005లో సిరియా జైలు నుంచి ఒక సి ంహాన్ని తీసుకుని సైద్నాయ జైలుకు తరలించి దీనికి నరమాంస రుచిని చూపినట్లు తాజాగా తేలింది. అనంతరం దీనిని ఖైదీలను చంపేందుకు సాధనంగా వాడుకున్న ట్లు తేలింది.

### ఫుడ్‌పాయిజన్ ఘటనలో ఎస్టీ బాలిక హాస్టల్ సిబ్బంది సస్పెన్షన్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అయిన సంఘటనలో సంబంధిత సిబ్బందిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మంగళవారం జరిగిన ఈ ఘటన వివాదాస్పదమైంది. దీంతో ప్రభుత్వం స్పందించింది. గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్‌లో మంగళవారం ఫుడ్ పాయిజన్ ఘటనకు సంబంధించి వార్డెన్, ముగ్గురు వంటవాళ్లను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా అధికారులు ఈ బాలికల హాస్టల్‌ను సందర్శించిన అధికారులు విద్యార్థినులు అస్వస్థత నుంచి పూర్తిగా కోలుకున్నట్లు ధ్రువీకరించారు. సస్పెండ్ అయిన సిబ్బంది స్థానంలో కొత్త సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు.

కాగా ఈ జిల్లాలోని పాఠశాలల్లో తాగునీరు మరియు వంటలో దాని వినియోగాన్ని నిర్ధారించడానికి, నీటి నాణ్యతను తనిఖీ చేయడానికి 12,000 హెచ్2ఎస్ టెస్ట్ వైల్స్‌ను సేకరించినట్లు అధికారులు తెలిపారు.

# కురుమల అభ్యున్నతికి పూర్తి సహకారం అందజేస్తాం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### కోకాపేట్‌లో దొడ్డి కొమురయ్య భవనం ప్రారంభం

### దేశంలో కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

### ఉన్ని పరిశ్రమ ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తా : బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (నార్సింగి), డిసెంబరు 14, ప్రభాతవార్త :** కురుమల ఆరాధ్య దైవమైన దొడ్డి కొమురయ్య పేరు శాశ్వతంగా నిలిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, కురుమల అభ్యున్నతికి పూర్తి సహకారం అందజేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో "దొడ్డి కొమురయ్య కురుమల ఆత్మ గౌరవ భవనంను" హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం సభా వేదిక పైనుంచి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి పీడిత జనాలకు విముక్తి కలిగించేందుకు, రజాకర్లకు వ్యతిరేకంగా, సాయుధ రైతాంగ పోరాటంలో కొదమ సింహంలా పోరాడి ప్రాణాలు వదిలిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. దొరల ఆధిపత్యంను ఎదురించిన వీరుడు కొమురయ్య అన్నారు. ఆయన జాతికి చెందిన కురుమలు కష్టాన్ని నమ్ముకుంటారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారన్నారు. మీ కురుమల బిడ్డలు గొర్రెలు, బర్రెలు కాయడం కాకుండా పిజిలు, పీహెచ్‌డీలు చదువాలని, డాక్టర్లు, ఇంజనీర్లు, ఐపీఎస్,ఐఏఎస్‌లుగా ఎదుగాలని తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మా ప్రభుత్వం కోరుకుంటుందని, అందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాంగణం విద్యా వేదికగా మారాలని, భవిష్యత్తు తరాలకు విజ్ఞానంను పంచాలని ఆశిస్తున్నామన్నారు. చదువు విజ్ఞానం, చదువే అన్నింటిని తెచ్చిస్తుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు.



కోకాపేట్‌లో దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనాన్ని ప్రారంభిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు

వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు డైట్ చార్జీలను గత సర్కారు పదేళ్ల నుంచి పెంచలేదని, ఇప్పుడు మా ప్రభుత్వం 40.శాతం పెంచిందని, కాస్మోటిక్ చార్జీలను 200.శాతానికి పెంచామని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారంను అందించేందుకు మా సర్కారు కృషి చేస్తుందన్నారు. రైతు రుణమాఫీలో అత్యధికంగా బలహీన వర్గాలకు మేలు జరిగింది. నేడు రూ.500.బోనస్ ఇస్తున్నది కూడా పేద రైతులకు న్యాయం జరిగింది. 200.యూనిట్లు ఉచిత కరెంటు, 500.లకు సిలిండర్ ఇచ్చినా, రూ.10.లక్షల ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యంను అందించినా పేదలకు, బహుజనులకు మేలు జరుగుతుందన్నారు. మా సర్కారు జమీందార్ల తెలంగాణ తల్లి కాదు, బహుజనుల తల్లి ఉండాలని, మన అమ్మవలే తెలంగాణ తల్లి ఉండాలని, మన అమ్మకు, అక్కలకు ప్రతిరూపంగా ఉండేలా ఏర్పాటు చేసుకున్నందుకు గర్వంగా ఉందన్నారు. నేడు తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కుల గణనలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

ఇప్పటికే 98.శాతం కుల గణన పూర్తి చేశామని, 2.శాతం పూర్తి చేసి తీరుతామన్నారు. పక్కా లెక్కల ఆధారంగా వచ్చే అన్ని ఎన్నికలలో కురుమల ప్రాతినిథ్యం పెంచేందుకు తోడ్పాటును అందిస్తామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో యాదవులకు 2.కురుమలకు 2. సీట్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, కర్నాటక రాష్ట్ర మాజీ మంత్రి రేవణ్ణ, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, షబ్బీర్‌అలీ, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, బసవరాజు సారయ్య, శంకర్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీలు దయానంద్, క్యామ మల్లేషం, మహేదర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ గోపాల విజయ్ బాబు, డిసిపి శ్రీనివాస్, ఏసీపీ రమణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్‌పై నిరసనలు

**కోల్‌కతా, డిసెంబరు 14:** మహిళా డాక్టర్ హత్యాచారంకేసులో ఆర్జీకర్ మెడికల్‌కళాశాలమాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌కి బెయిల్ ఇవ్వడంపై కోల్‌కత్తాలోనిరసనలు వెల్లువెత్తాయి. బాధిత ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులు,పలు వైద్యసంఘాలు, రాజకీయ పార్టీలు శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బాధితురాలికి న్యాయంచేయాలని డిమాండ్‌చేసారు. సిబిఐ ఏం ప్లాన్‌చేస్తుందోమాకు తెలియదని, అయినప్పటికీ మే ఆశ కోల్పోవడంలేదని న్యాయంకోసం చివరివరకూ పోరాడతామని న్యాయపోరాటం వీధుల్లో పోరాటం కొనసాగుతాయని బాధితురాలి తండ్రి అన్నారు.కాగా పశ్చిమబెంగాల్‌జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ శనివారంమధ్యాహ్నం కరుణామోయినుంచి సాల్ట్‌లేక్‌లోని సిబిఐ కార్యాలయం వరకూ నిరసన ర్యాలీ నిర్వహించింది. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరుచేయడంపై జూనియర్ డాక్టర్లు మండిపడ్డారు. ఘోష్ వంటి వ్యక్తులకు బెయిల్‌మంజూరుచేసారని, రేపు ప్రసిద్ధ వైద్యకాలేజీలో తిరిగి నియమిస్తారని, మాకు న్యాయం జరిగేంతవరకూ మేమంతా రోడ్లపైనే ఉంటామని సిబిఐపై మాకు నమ్మకం ఉందని కానీ ఆ సంస్థ ఏంచేస్తోందని ఆందోళన వ్యక్తంచేసారు. మరో వైపు కాంగ్రెస్ వామపక్ష అనుబంధ విద్యార్థిసంఘాలుకూడా పలుచోట్ల నిరసనప్రదర్శనలునిర్వహించారు. సందీప్‌ఘోష్‌కు బెయిల్‌మంజూరుచేయడంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. 90 రోజుల వ్యవధిలో చార్జిషీట్ దాఖలుచేయడంలో సిబిఐ విఫలం అయిందని ఆరోపించారు.

## వయనాడ్‌కు ప్రత్యేక ప్యాకేజీ కోసంన ప్రతిపక్ష ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** కేరళకు చెందిన ప్రతిపక్ష ఎంపిలు శనివారం పార్లమెంటు వద్ద నిరసన తెలిపారు. కొండచరియలు విరిగిపడిన ప్రకృతి




విలయంలో భారీగా నష్టం వాటిల్లిన వాయనాడ్‌కు సహాయ ప్యాకేజికోసం కేంద్రాన్ని డిమాండ్‌చేసారు. వాయనాడు ఎంపి ప్రియాంకగాంధీ వాద్రాతోసహా ప్రతిపక్ష ఎంపిలు పార్లమెంటులోని మకర్‌ద్వార్‌వద్ద నిరసనచేపట్టారు. జస్టిస్ ఫర్ వాయనాడ్, వాయనాడ్‌కు రిలీఫ్ ప్యాకేజి అందించండి అన్న బ్యానర్‌నుప్రదర్శించారు. వాయనాడుకు న్యాయంచేయాలి. వివక్ష వద్దంటూ నినాదాలుచేసారు. వాయనాడుకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం నిరాకరిస్తున్నదని ఆరోపించారు. వాయనాడుతోపాటు హిమాచల్‌ప్రదేశ్‌లోని బాధితులను రాజకీయాలకారణంగా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవడం లేదని విమర్శించారు. ఈనెల 3వ తేదీ కేరళ ప్రతిపక్ష ఎంపిలతోకలిసి కేంద్రహోంమంత్రి అమిత్‌షానుకలిసారు. తక్షణ సాయం అందించాలనికోరారు. జులై30న భారీ వర్షాలకు వాయనాడులో కొండచరియలు విరిగిపడి భారీగా ప్రాణ ఆస్తినష్టంజరిగింది. 300 మందికిపైగా మరణించారు. అనేక ఇళ్లు,భవనాలు

## 17 నుండి 33వ 'నేషనల్ సింపోజియం ఆఫ్ వెటర్నరీ పారాసిటాలజీ'




సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్‌చంద్ర, డిఎన్ ప్రొఫెసర్ ఉదయకుమార్ తదితరులు

### జంతు, మానవ ఆరోగ్యం కొత్త మార్పులు, ఆవిష్కరణలపై చర్చ

### మూడు రోజులు జరుగనున్న సమావేశాలు

### రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్‌చంద్ర, డిఎన్ ప్రొ. ఉదయకుమార్

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 14, ప్రభాతవార్త:** పశువులకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు పరిశోధనలను చేయడం లక్ష్యంగా 33వ నేషనల్ కాంగ్రెస్, నేషనల్ సింపోజియం ఆఫ్ వెటర్నరీ పారాసిటాలజీ-2024ను ఈ నెల 17 నుండి 19 తేదీల వరకు ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్ర మాన్ని రాజేంద్ర నగర్‌లోని పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో పశు పరాన్నజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.శనివారం పివి నరసింహా రావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్‌చంద్ర మాట్లా డుతూ.. కాంగ్రెస్ మరియు సిం పోజియం ప్రధాన లక్ష్యం జంతు, మానవ ఆరోగ్యం కోసం పరాన్నజీవుల నియంత్రణ వ్యూ హాలలో చేసిన కొత్త మార్పులు మరియు ఆవిష్కరణలపై చర్చించను న్నట్లు పశువైద్య విశ్వవిద్యాలయ పశువైద్య పరిశోధనలో నూతనంగా అభివృద్ధి చెందుతున్న విధానాల గురించి ఈ కార్యక్రమం శాస్త్రవేత్తలు, పరి శోధనా విద్యార్థులు, పీజీ విద్యార్థులు మరియు ఈ రంగంలోని నిపుణులకు ఈ శాస్త్రీయ చర్చా ఘోష్ఠి ఒక వేదికగా ఉంటుందని, ఇది పరిశోధన ఫలితాలు, సాంకేతిక అభివృద్ధి మరియు ఆవిష్కరణలను పంచుకోవ డానికి అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు.అనంతరం కళాశాల అసోసియేట్ డియన్ ప్రొఫెసర్ ఉదయకుమార్ మాట్లాడుతూ ఈ సింపోజియం పరిశోధకులు, వెటర్నరీ డాక్టర్లు, మరియు ఇతర నిపుణుల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తూ, పరాన్నజీవుల వల్ల వచ్చే వ్యాధుల నియంత్రణలో తాజా ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తుందని. ఈ కార్యక్రమం రైతులకు, ప్రత్యేకంగా పశు ఆరోగ్యాన్ని మరియు ఉత్పత్తిని మెరుగుపరచడంలో, పరాన్నజీవుల వ్యాధుల ఆర్థిక నష్ట ప్రభావాన్ని తగ్గించడంలో ఉపయోగకరమైన ఫలితాలు ఇవ్వనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువులలోని పర్న్నజీవులకు సంభదించిన కొత్త చికిత్స మరియు నివారణ విధానాలు, ముఖ్యమైన ఉపన్యాసాలు, సాంకేతిక సెషన్లు మరియు సమకాలీన అంశాలపై చర్చలు జరుగుతున్నాయని వాటిలో సమగ్ర పరాన్నజీవుల యాజమాన్యం (ఇంటిగ్రేటెడ్ పారాసైట్ మేనేజ్‌మెంట్), పరాన్నజీవుల వల్ల వచ్చే వ్యాధుల నియంత్రణకు సంబంధించి స్థిరమైన నిర్దిష్టమైన ఆచరణ యోగ్యమైన నూతన చికిత్స, నివారణ విధానాలను అభివృద్ధి చేయడం వంటి అంశాల పై శాస్త్రీయ చర్చలు ఉంటాయన్నారు. ముఖ్యంగా ల్యాండ్ టు ల్యాబ్ సెషన్ పరాన్నజీవుల వల్ల రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను నేరుగా రైతుల నుంచి తెలుసుకొని భవిషత్ లో ఎలాంటి పరిశోదనలు చేయాలో ఈ సింపోసియం దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, అసోసియేట్ డీన్ ల తో పాటు ఆచార్యులు సి.హెచ్.సత్యనారాయణ రాజు, సహాయ ఆచర్యులు ఏ.సురేష్, కె.విజయ్, ఏ.విజయ కుమార్, రమేష్ తదితులు పాల్గొన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' సెకండ్ సింగిల్ మీను ప్రోమో

విక్టరీ వెంకటేష్ చాలా సినిమాల్లో పోలీసు పాత్రలు పోషించినప్పటికీ ఆయన హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంలో క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సినిమాలోని మేజర్ పార్ట్ ఎక్స్ పోలీసుగా, ఫ్యామిలీ మ్యాన్‌గా కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ రోజు, వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ సెకండ్ సింగిల్ మీను ప్రోమో రిలీజ్ చేశారు. ప్రోమోలో వెంకటేష్ తన ఎక్స్ లవర్ మీను (మీనాక్షిచౌదరి)ని సరదాగా ఆటపట్టిస్తూ, అతని భార్య (ఐశ్వర్య రాజేష్) కూడా ఉల్లాసంగా ఉండే ఇంటి వేడుకను ప్రజెంట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ ఇద్దరూ సాంప్రదాయ దుస్తులలో కనిపిస్తుండగా, మీనాక్షిట్రెండీ ఎటైర్ కనిపిస్తుంది. స్టైలిష్ కాప్‌గా వెంకటేష్ అద్భుతమైన ట్రాన్స్ ఫర్మేషన్ ప్రోమోలో వండర్ ఫుల్ మూమెంట్. ఖాకీ యూనిఫామ్‌లో సన్ గ్లాసెస్‌తో ధరించి, వెంకటేష్ క్లాసిక్ కాప్ లుక్‌లో కనిపించారు. సీక్వెన్స్‌లోని గ్లింప్స్ కథాంశంలోని బ్రెత్ టేకింగ్ పార్ట్‌ని సూచిస్తుంది, అతని డైనమిక్ ప్రజెన్స్ అభిమానులని కట్టిపడేసింది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ పాట ఫస్ట్ సింగిల్ లాగానే క్యాచీగా ఉంటుందని హామీ ఇచ్చింది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్‌కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు.



# 'గేమ్ ఛేంజర్'లో రామ్ చరణ్ పాత్ర భేష్

సంచనాలకు కేరాఫ్‌గా మారిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో ముఖ్య పాత్రను పోషించిన శ్రీకాంత్ మీడియాతో చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..

**గేమ్ చేంజర్‌లో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

శంకర్‌తో పని చేయాలని ప్రతీ ఒక్క ఆర్టిస్ట్‌కు ఉంటుంది. గేమ్ చేంజర్ కథ ఆయన ఫస్ట్ హాఫ్ చెప్పినప్పుడు ఈ పాత్రను నాకు ఎందుకు చెబుతున్నారా? అని అనుకున్నాను. సెకండాఫ్ చెప్పిన తరువాత ఈ పాత్రను కచ్చితంగా నేనే చేయాలని అనుకున్నాను. నా కారెక్టర్ అంత బాగా ఉంటుంది. గెటప్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఈ ప్రోస్థటిక్ మేకప్‌కే నాలుగు గంటలు పట్టేది.




**ప్రోస్థటిక్ మేకప్‌లో నటించడం ఎలా అనిపించింది?**

నేను ఇంత వరకు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని నటించలేదు. కానీ అలాంటి మేకప్ ధరించి నటించడం చాలా కష్టం. చెమటలు పట్టినా మేకప్ మారిపోతుంది.

**శంకర్ గారి వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంది?**

శంకర్ పనితనం గురించి నేను కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఆయన చాలా సహనంతో ఉంటారు. అనుకున్నది అనుకున్నట్టు వచ్చే వరకు టేక్స్ తీసుకుంటూనే ఉంటారు. ప్రతీ కారెక్టర్‌ను ఆయన నటించి చూపిస్తారు.

**గేమ్ చేంజర్‌లో మీ పాత్ర నెగెటివ్ షేడ్స్‌లో ఉంటుందా? పాజిటివ్‌గా ఉంటుందా?**

నా పాత్రలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. చాలా సస్పెన్స్‌లు ఉంటాయి. అవన్నీ చెప్పొద్దని అన్నారు. గెటప్ వేసిన వెంటనే ఆ క్యారెక్టర్ తాలుకా షేడ్స్ అన్నీ వచ్చేస్తాయి. నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. సినిమాకు చాలా ముఖ్యమైన క్యారెక్టర్. ఇంత మంచి అవకాశం రావడం అదృష్టం.

**ఎవరితో ఎక్కువ కాంబినేషన్ సీన్స్ ఉంటాయి?**

ఎస్ జే సూర్య, జయరాం, సముద్రఖని, రామ్ చరణ్ ఇలా అందరితోనూ సీన్లు ఉంటాయి. ఎస్ జే సూర్య పాత్రచాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సరిపోదా శనివారం పాత్రను మించేలా ఉంటుంది.

**గెటప్ చాలా కొత్తగా ఉంది కదా.. ఈ లుక్‌ను ఎలా ఫైనల్ చేశారు?**

మా తండ్రి గెటప్‌ను చూసే నాకు ఈ క్యారెక్టర్ లుక్‌ను ఫిక్స్ చేశారు. గెటప్ వేసుకుని నేరుగా ఇంటికి వెళ్లాను. మా అమ్మ నన్ను చూసి షాక్ అయ్యారు. అప్పుడు నా గెటప్ సరిగ్గా సెట్ అయిందని అనుకున్నాను.

**రామ్ చరణ్ మళ్లీ వర్క్ చేశారు? అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమైనా గమనించారా?**

గోవిందుడు అంద రివాడేలే చిత్రం టైంలో రామ్ చరణ్ చాలా యంగ్. ఇప్పుడు చాలా ఎదిగాడు. గ్లోబల్ స్థాయికి ఎదిగాడు.

# మీడియా ఫండ్ కోసం విల్ స్మిత్‌తో చర్చలు

నటుడు, నిర్మాత విష్ణు మంచు నేతృత్వంలోని మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ టెక్ ఫండ్ అయిన తరంగ వెంచర్స్‌లోకి హాలీవుడ్ స్టార్ విల్ స్మిత్‌ను దించాలని ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు విల్ స్మిత్‌ని కీలక భాగస్వామిగా చేరడానికి చివరి దశ చర్చలు జరుగుతున్నాయి. 50 మిలియన్ల ఫండ్, మరో 50 మిలియన్ల పొటెన్షియల్ ఎక్స్ టెన్షన్ కోసం పెట్టుబడిగా పెట్టనున్నారు. మీడియా, వినోద రంగంలో ఆవిష్కరణలను పెంచడం లక్ష్యంగా ఈసంస్థ పని చేస్తుంది. మారుతున్న సాంకేతికతలు, వీగిగి ప్లాట్‌ఫారమ్‌లు, యానిమేషన్, గేమింగ్, బ్లాక్‌చెయిన్, ఎఆర్, విఆర్, ఎఐ వంటి అధునాతన సాంకేతి కత వంటి పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నారు. ఇది ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో మద్దతు ఇవ్వడానికి కూడా ప్రయత్నిస్తుంది. ఈ తరంగ వెంచర్స్‌లో భారతీయ నటుడు, నిర్మాత, వ్యవస్థాపకుడు మంచు విష్ణు, దశాబ్దాల అనుభవం ఉన్న ఆర్థిక నిపుణురాలు అదిశ్రీ, రియల్ ఎస్టేట్ అండ్ పెన్షన్ ఫండ్స్‌లో కెనడియన్ పెట్టుబడిదారు ప్రద్యుమన్ ఝులా, భారతీయ మీడియాలో అనుభవజ్ఞుడైన వినయ్ మహేశ్వరి, హాలీవుడ్ స్టార్ విల్ స్మిత్, పెట్టుబడిదారుల సంబంధాలు మరియు ఫండ్ కార్యకలాపాలలో నిపుణులైన దేవేష్ చావ్లా, సతీష్ కటారియా భాగస్వాములుగా ఉండనున్నారు. భారతదేశం, డెలావేర్‌లో రిజిస్టర్ చేయబడిన ఈ ఫండ్ వినోద పరిశ్రమలో స్టార్టప్‌లకు ఆర్థిక మద్దతును మాత్రమే కాకుండా వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది. ఈ ఫండ్ మీడియా, వినోదం భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఒక ముఖ్యమైన అడుగ్గు అని విష్ణు మంచు చెప్పారు. సృజనాత్మకతను సాంకేతికతతో కలపడమే దీని ప్రాముఖ్యత అని చెప్పారు. వచ్చే వారం ప్రత్యేకమైన ఇన్వెస్టర్ బ్రీఫింగ్ ఫండ్ ప్రారంభానికి వేదికను ఏర్పాటు చేస్తున్నారు.



## సంజీదా షేక్ నయా లుక్



# 'మెంటల్ మనదిల్' ఫస్ట్ లుక్ రిలీజ్

సెన్సేషనల్ కంపోజర్ ట్యాలెంటెడ్ యాక్టర్ జివి ప్రకాష్ కుమార్, క్రియేటివ్ ఫిల్మ్ మేకర్స్ సెల్వరాఘవన్ దర్శకత్వంలో కంటెంట్ బేస్డ్ మూవీ మెంటల్ మనదిల్‌లో హీరోగా నటిస్తున్నారు. సూపర్ స్టార్ ధనుష్ సోషల్ మీడియా ద్వారా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేసి సినిమా గొప్ప విజయం సాధించాలని టీంని విష్ చేశారు. ఈ చిత్రంలో మాధురీ జైన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్ర పోషిస్తున్నారు. అరుణ్ రామకృష్ణన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. బాలాజీ ఎడిటర్,



ఆర్.కె. విజయ్ మురుగన్ ఆర్ట్ డైరెక్టర్. దినేష్ గుణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ప్యారలల్ యూనివర్స్ ప్రొడక్షన్ హౌస్ కోసం జివి ప్రకాష్ కుమార్ దీనిని నిర్మిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ కంటెంట్ డ్రివెన్ హీరోగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. 7జి రెయిన్‌బో కాలనీ, ఆడవారి మాటలకు అర్థాలే వేరు లాంటి క్లాసిక్స్ అందించిన సెల్వరాఘవన్ నుంచి వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు వున్నాయి. సెల్వరాఘవన్, ఇసై అరసన్ జివి ప్రకాష్ కుమార్ లది క్రేజీ కొలబారేషన్. మెంటల్ మనదిల్ ఫస్ట్ లుక్ అభిమానులు, సినీ వర్గాల్లో అంచనాలను పెంచింది.

# 'ప్రొడక్షన్ నం3' కి చియాన్63 వర్కింగ్ టైటిల్

వెర్సటైల్ హీరో చియాన్ విక్రమ్, మండేలా, మావీరన్ (తెలుగులో మహావీరుడు)చిత్రాలతో ప్రశంసలు అందుకునన్న క్రియేటివ్ డైరెక్టర్ మడోన్ అశ్విన్‌తో కొలాబరేట్ అవుతున్నారు. ఈ చిత్రానికి చియాన్63 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు, శాంతి టాకీస్ ప్రొడక్షన్ నంబర్ 3గా నిర్మాత అరుణ్ విశ్వ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు, ఈ కొలాబరేషన్ అశ్విన్ క్రియేటివిటీ, విక్రమ్ పవర్‌హౌస్ పెర్ఫార్మెన్స్ బ్లెండ్ చేసి మరపురాని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. మడోన్ అశ్విన్ విక్రమ్‌కు సరిపోయే సబ్జెక్ట్‌తో సరికొత్త అవతార్‌లో చూపించ బోతున్నారు. ఈ చిత్రం త్వరలో ప్రారంభమవుతుంది. నిర్మాత అరుణ్ విశ్వ మాట్లాడుతూ, దేశంలోని అత్యుత్తమ నటులలో ఒకరైన చియాన్ విక్రమ్ సర్‌తో కలిసి మా ప్రొడక్షన్ నంబర్ 3ని ప్రకటించడం మాకు చాలా సంతోషంగా వుంది. అతని ప్రయాణం ఎందరికో స్ఫూర్తినిస్తుంది. మనకు ఎన్నో చిరస్మరణీయమైన పాత్రలు, సంచలనాత్మక చిత్రాలను అందించిన నటుడితో చేతులు కలపడం మాకు గౌరవం. ఈ చిత్రానికి మండేలా, మావీరన్‌లను అందించిన అత్యుత్తమ డైరెక్టర్ మడోన్ అశ్విన్ దర్శకత్వం వహించనున్నారు. ప్రొడక్షన్ హౌస్‌గా, మేము రెండవసారి మడోన్‌తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. మేమంతా కలిసి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే చిత్రాన్ని అందించబోతున్నాం అన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: చియాన్ విక్రమ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: మడోన్ అశ్విన్



నిర్మాత: అరుణ్ విశ్వ, బ్యానర్: శాంతి టాకీస్ పీఆర్వో: వంశీ శేఖర్.

# సెన్సేషనల్ కంటెంట్‌తో 'యుఐ మూవీ'

సూపర్ స్టార్ ఉపేంద్ర మచ్ ఎవైటెడ్ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌ట్రావగంజా యుఐ ది మూవీతో అలరించడానికి సిద్ధంగా వున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులోగ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా సూపర్ స్టార్ ఉపేంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**యుఐ కాన్సెప్ట్, ఐడియా ఎలా మొదలైంది?**

మన ఎడ్యుకేషన్ సిస్టంలో ఏ ఫర్ ఆపిల్.. బి ఫర్ బ్యాట్.. ఇలా నేర్పించారు. వాళ్లు ఏం చెప్తే అది బైహార్ట్ చేసుకుని దాన్నే నేర్చుకున్నాం. అదొక సిస్టంలాగా మారిపోయింది. దీనివలన మన థింకింగ్ కెపాసిటీ తగ్గిపోయింది. అప్పుడే ఏ ఫర్ ఆపిల్ తో ఇంకొన్ని వర్డ్స్ చెప్పుంటే మన ఆలోచన మరోలా ఉండేది. నా కథల్లో కూడా అలాంటి ఏదైనా ఒక కొత్త ఆలోచననే చెప్పాలనే ప్రయత్నం చేస్తుంటాను.

**అమీర్ ఖాన్‌ని కూడా మీ సినిమా కదిలించింది కదా?**

అమీర్ ఖాన్ చాలా బిగ్ స్టార్. ఆయనకి మా సినిమా నచ్చడం చాలా ఆనందంగా ఉంది. అదంతా ఆయన గొప్పతనం. ఆయన సినిమా గురించి మాట్లాడారు. అది మాకు చాలా హెల్ప్ అయింది.

**మీ సినిమాల్లో ఒక ఆవేశం ఉంటుంది. అలాంటి కథలు చెప్పాలనే ధైర్యం మీకు ఎలా వచ్చింది?**

ఏమో నాకే తెలియదండి. నాకు చెప్పాలనిపించింది సినిమా ద్వారా చెప్పేస్తాను. ఏంజెల్స్ వెళ్లడానికి భయపడే దారిలో.. ఒక ఫూల్ వెళ్తాడని సామెత ఉంది. బహుశా ఆ గట్ ఫీలింగ్‌తో వెళ్తున్నానేమో (నవ్వుతూ).

**ఈ సినిమా వార్నర్ వీడియోలో కల్కి లాంటి కాంప్లెక్స్ కనిపించింది.. దాని గురించి చెప్పండి?**

అందులో మైథిలాజికల్ కల్కి చూశారు. ఇందులో సైకలాజికల్ కల్కి చూస్తారు (నవ్వుతూ)

**మీ క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంది. లుక్ పరంగా ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

నిజానికి లుక్ విషయంలో ఇందులో చాలా పెద్ద ప్రాసెస్ ఉంటుంది. ఏడాది స్క్రిప్ట్‌కి పడితే మరో ఏడాది లుక్, క్యారెక్టర్ డిజైన్‌కే పడుతుంది.

**యూ ఐ టెక్నికల్ వాల్యూస్ గురించి?**

ఆర్ట్ డైరెక్టర్ శివకుమార్ ఒక సర్రియల్ వరల్డ్ క్రియేట్ చేశారు. చాలా డిఫరెంట్ సెట్స్ డిజైన్ చేశాం. ఇందులో ఉండే సెట్స్ మొదట్లో చూసినప్పుడు చాలా విచిత్రంగా ఉంటాయి. తర్వాత డీకోడ్ చేసినప్పుడు దాని వెనుక ఉన్న మీనింగ్ అర్థం అవుతుంది. అజ్నీస్ లోక్ నాథ్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ ప్లస్ పాయింట్. తను పాన్ ఇండియా మోస్ట్ సక్సెస్ఫుల్ మ్యూజిక్ డైరెక్టర్. నాకు చాలా టైం ఇచ్చి చాలా వండర్ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు.



# తెరపైకి 'తెలియదు.. గుర్తులేదు..మర్చిపోయా'

చెన్న క్రియేషన్స్ బ్యానర్‌పై "తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా" అనే సినిమా నిర్మించడం అయినది.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉండగా డైరెక్టర్ వెంకటేష్ వీరవరపు మీడియాతో మాట్లాడుతూ, ఎజె కథలు సంస్థ ద్వారా నాకు ఈ సినిమా అవకాశం వచ్చింది. జంద్యాల స్లాప్‌స్టిక్ కామెడీకి పునాది వేశారు ఆ రోజుల్లో.. అలాంటి స్లాప్‌స్టిక్ కామెడీని మళ్ళీ మీ ముందుకు తీసుకువస్తున్నాను అని ధైర్యంగా చెప్పున్నాను.. ఈ చిత్రంలో మెయిన్ లీడ్‌గా చేస్తున్న నివాస్ కూడా పక్కనే ఉండి తన ఈ సినిమా ప్రస్థానం కూడా తెలియచేసారు. ఎజె కథలు సంస్థ ద్వారా తనకి మెయిన్ లీడ్‌గా అవకాశం వచ్చిందని చెప్పారు. వైజాగ్‌లో స్టడీస్ కంప్లీట్ అవ్వగానే.. ఈసినిమాలో సీనియర్ ఆర్టిస్టులుతో పని చెయ్యడం చాలా ఆనందంగా ఉందని.. చెప్పారు.. చిత్రం: తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా.. డైరెక్టర్: వెంకటేష్ వీరవరపు కథ: ఎ.జె.కథలు, సంగీతం: అజయ్ పట్నాయక్.



# 'సూర్య 45' హీరోయిన్‌గా సౌత్ క్వీన్ త్రిష

హీరో సూర్య మెగాఎంటర్‌టైనర్ సూర్య 45 ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. మల్టీ ట్యాలెంటెడ్ ఆర్జే బాలాజీ ఈ మాగ్నమ్ ఓపస్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. జోకర్, అరువి, ధీరన్ అధిగారం ఒండ్రు, ఖైదీ, సుల్తాన్, ఒకే ఒక జీవితం, ఫర్హానా వంటి బ్లాక్‌బస్టర్‌లను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్‌పై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రొడక్షన్ హౌస్ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో సౌత్ క్వీన్ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ప్రాజెక్ట్‌లోకి వెల్ కం చెబుతూ రిలీజ్ చేసిన పోస్టర్‌లో త్రిష చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు హై బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2025 సెకండ్ హాఫ్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలోని మిగతా నటీనటులు, టెక్నిషియన్స్ వివరాలని త్వరలో మేకర్స్ తెలియజేస్తారు.



# ఆత్మవిశ్వాసం ఆమె అందం..

**మోడలింగ్ రంగంలో అడుగు పెట్టే ప్రతి ఒక్కరి కల వేదిక ఖిమిస్ యూనివర్స్ఖి పోటీల్లో భాగంగా అందరినీ పరిచయం చేస్తున్నారు. అలా ఆమె పేరు వినబడగానే ఒయ్యారంగా వేదికపైకి వచ్చింది. బొల్లివ్యాధితో ఉన్న తనను చూసి అవాక్కయ్యారంగా, అంతలోనే ఆమె కళ్లనిండా కనిపించిన ఆత్మవిశ్వాసాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ప్రపంచ అందాల పోటీలో బొల్లి వ్యాధితో తొలి పోటీదారురాలిగా చరిత్ర సృష్టించింది. 34 ఏళ్ల లొజీనా సలా.**



సంకల్పం, సానుకూల దృక్పథంతో ఏదైనా సాధ్యమే అనే లొజీనా ఈజిప్ట్ తరపున మిస్ యూనివర్స్ పోటీలో ఉంటుంది. ఖిఇది ప్రారంభం మాత్రమే... భవిష్యత్తులో మరిన్ని విజయాలు. సాధిస్తాఖినని గర్వంగా చెబుతున్న బొజీనాకు బాల్యం మాత్రం ఓ పీడకల. ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో పుట్టిన ఈమె తన ఎనిమిదేళ్ల వయసులో బొల్లి వ్యాధికి గురైంది. ఈమె ముఖం చేతులు, కాళ్లపై పెరిగిన తెల్లమచ్చలు చూసి అంటరాని వ్యాధి అంటూ భయంతో తోటిపిల్లలు స్నేహం చేసేవారు కాదు. మైదానంలోనూ అవే అవమానాలు, ఆత్మన్యూనతతో స్కూల్ నుంచి రాగానే తన గదికే పరిమితమయ్యేది.

**అంగీకరించా....** 15 ఏళ్ల వయసులో నన్ను నేను అంగీకరించడం మొదలు పెట్టా. ఇది శారీరకంగా వచ్చే వ్యాధి అని అర్థమైంది.



ఏ అందమైతే వాడు లేదని విమర్శిం చారో.. వారెదుటే ఏదైనా సాధించి చూపించాలనిపించేది. న్యూయార్క్ ఇంటర్నేషనల్ బ్యూటీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ చేసి ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్య మోడలింగ్ రంగంలోనూ కెరియర్ ప్రారంభించడంతో పాటు మహిళలు, పిల్లల సంక్షేమం కోసం సేవలను అందించడానికి దుబాయిలో బియాండ్ ద సర్ఫేస్ మూవ్మెంట్ ప్రారంభించబడింది. మహిళాసాధికారత, సమగ్రతను ప్రోత్సహించడానికి దీన్ని వేదికగా చేశా. బెదిరింపులు, వేధింపుల నుంచి బయటపడొచ్చంటూ పిల్లలకు అవగాహన కలిగించడానికి దుబాయ్. విద్యాశాఖ సహకారంతో పాఠశాలలన్నీ సందర్శి స్తున్నా. యూనిసెఫ్, ఫోర్బ్స్ కలిసి పనిచేస్తున్నానని చెబుతున్న లొజీనా కృషికి ద మోస్ట్ ఇన్‌స్పిరేషనల్ ఉమన్ వంటి అవార్డులు వచ్చాయి.

**అందాల పోటీ..** మోడల్ కావాలనుకుంటున్నానని చెప్పినప్పుడు లొజీనాను అంతా హేళన చేశారు. అదే ఈమెకు భవిష్యత్తులో ప్రపంచవేదికపై అందాల పోటీల్లో పాల్గొనాలనే లక్ష్యాన్నిచ్చింది మనసు చెప్పింది. వినండి. ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే విజయం దక్కుతుందంటుంది. మోడలింగ్‌లో తొలిసారి వేదికపైకెక్కినప్పుడు అంతా అవమానించినా వెనకడుగు వేయలేదు. తానేంటో నిరూపించి అందరిలో స్ఫూర్తినింపింది. ఖిఅందమంటే శరీరానికి సంబంధించినది మాత్రమే కాదు, సేవందించే మనసు కూడా అందమైనదే. టాప్10లో నిలవడం గర్వంగా ఉంది అంటోంది. □

# కూరగాయల పొడులతో భారీ వ్యాపారం..

**రెండెకరాల్లో వేసిన ఎండుమిర్చి పంటను చూసి ఆ రైతు సంబరపడిపోయాడు. తీరా పంట కోయించడానికి కూలీలకిచ్చే డబ్బు కూడా రాదని పొలంలోనే వదిలేశాడు. అప్పుడా తండ్రి పడిన ఆవేదనను దగ్గర నుంచి చూసి ఆలోచనల్లో పడింది ఒడపల్లి కీర్తిప్రియ. అప్పట్నుంచి సేద్యాన్ని బరువుగా కాకుండా ఆదాయ వనరుగా సాగు చేసే మార్గాలను అన్వేషించింది. చివరికి కూరగాయలు, ఆకుకూరల పొడులు, డ్రై వెజిటబుల్స్ తయారుచేసి దేశవిదేశాలకు విక్రయిస్తోంది. తన ప్రయాణాన్ని తెలుసుకుందాం..**



మాది సూర్యాపేటజిల్లా, తొండ తిరుమలగిరి. నాన్న ఒడపల్లి వెంకన్న, అమ్మ విజయలక్ష్మి ృ. ముగ్గురం ఆడపిల్లలం. హెడ్కానిస్టేబుల్గా పనిచేస్తూనే నాన్న వ్యవసాయం కూడా చేసేవారు. నేను 8వ తరగతిలో ఉన్నప్పుడు రెండెకరాల్లో మిరప వేశారు. బాగా పండింది. రోజులు గడుస్తున్నా కోయించకపోవడం చూసి కారణం అడిగాను. మార్కెట్ ధర... కోయించడానికి ఇచ్చే కూలి డబ్బులకు కూడా సరిపోదని వృదాగా వదిలేశానని చెప్పారు. అప్పుడు నాన్న పడిన బాధ చూశా, అప్పుడే అనుకున్నా...



సాగుని లాభసాటిగా మార్చడానికి నేనేదైనా చేయాలని, అది మొదలు ఎక్కడైనా మిర్చి, కారం ప్యాకెట్లను చూస్తే చాలు నాన్న గుర్తొచ్చేవారు. వేసవిసెలవుల్లో పెద్దనాన్న వాళ్లూరు వెళ్లినప్పుడు రైతులను గమనించేదాన్ని, ఎప్పటికైనా ఆహారోత్పత్తులకు సంబంధించి వినూత్నంగా ఏదైనా వ్యాపారం చేయాలని భావించా,

**అమ్మ చేసేవి వచ్చి..** బిటి పిలానీలో బీఫార్మసీ చేశా. ఆపై హైదరాబాద్‌లోని ఓ ఇంక్యుబేటర్‌కెళ్లి ఆలోచన చెబితే ఎంఎ చదవమని సలహా ఇచ్చారు. ఐఐఎం కోల్కతాలో ఎంబీఏ చేశా. అక్కడే రకరకాల బిజినెస్ మోడ్ స్టార్టప్స్ పై అవగాహన పెరిగింది. ఆ తర్వాత ఓ ప్రముఖ బ్యాంకు సిఈఓ ఆఫీసులో ఉద్యోగం చేసినప్పుడు సంస్థనెలా నిర్వహించాలనేది నేర్చుకున్నా. ఆపై ఓ స్టార్టప్లో పనిచేశా. ఈ క్రమంలో కొన్నాళ్లు బెంగళూరు, ముంబైలో ఉండేదాన్ని. అప్పుడు వంట చేయడానికి సమయం దొరికేది కాదు. దీనితో అమ్మ నాకోసం టొమాటో, క్యారెట్, మామిడి వంటివన్నీ ఎండబెట్టి ఒరుగులు, పొడులుగా పంపించేది. వాటితో రుచిగా వంట క్షణాల్లో పూర్తయ్యేది. దాంతో అమ్మ చిన్నతో స్టా ప్రారంభించేలా చేశా. నాకు పంపించే ఒరుగులు, పొడుల్లాంటివే ఆన్‌లైన్‌లో విక్రయిం చడం ఎలానో నేర్పాను. ఆహారంలో అందరికీ పోషకాహారంపై అవగాహన పెరిగిన సమయంలో ఉద్యోగం మానేసి, వ్యాపారంలోకి అడుగుపెట్టా.

**15 రకాల్లో....** తొండ తిరుమలగిరిలో 6వేల చదరపుటడుగుల్లో ఫ్యాక్టరీ కట్టాం. మరో పరిశోధన కూడా చేశా. అక్కడ ఏయే పంటలు పండు తాయి, మట్టి సారం వంటివన్నీ పరీక్షి ంచాం. ఇక్రిశాట్ వంటి పరిశోధనాప్రాంతాలకెళ్లి సలహాలు, సూచనలు తీసుకున్నా. స్థానిక హార్టీకల్చర్ ప్రభుత్వ విభాగం అధికారులు, చుట్టుపక్కల రైతులను సంప్రదించారు. ప్రపంచవ్యాప్తంగా మునగాకు, బీట్రూట్ పొడులకు డిమాండ్ ఉందని గుర్తించింది. ఆ తర్వాతే 'కో ఫుడ్స్' ప్రారంభించా. ఆకుకూరలు సహా బీట్రూట్, మునగ, టొమాటో, క్యారెట్, పసుపు, గోంగూర 15 రకాల పొడులు, టొమాటో, పచ్చిమిర్చి, కరివేపాకు స్థానిక డీహైడ్రేట్ మొదలుపెట్టా. ఈ ఉత్పత్తుల న్నింటికీ ఎఫ్ఎస్ఎస్ఐ ముద్ర ఉంది. తక్కువ సమయంలో వంట పూర్తి చేయడంతో పాటు వంట కాల రుచినీ మా పొడులు పెంచుతాయి. ఇవి రెండేళ్ల పాటు నిల్వ ఉంటాయి. నెలకు 25 టన్నుల ఉత్పత్తులను వినియోగిస్తున్నాం. బీ2 సీ, బీ2బీలోనూ ఆర్డర్లు వస్తాయి. 20మందికిపైగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నా. ఇలా రైతులకూ చేయూతనిస్తున్నా. బ్యూటీ, ఇతర ఫుడ్ బ్రాండ్స్ కలిసి పనిచేస్తున్నాం. త్వరలో పండ్ల పొడులు, ఇన్‌స్టెంట్ ఆహారోత్పత్తులు చేయనున్నాం. □

# పిల్లల్లో గురక పెట్టే అలవాటు..



మా బాబు చెప్పినట్లు వినడంలేదు... మా పాపకి కోపమెక్కువ... చాలామంది తల్లిదండ్రుల ఫిర్యాదులు ఇవే ఉంటాయి. మా పిల్లలు ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నారు? అని దిగులుపడేవారు ఎక్కువ అయితే, వారికి నిద్రలో గురక పెట్టే అలవాటు ఉందేమో ఒకసారి చెక్ చేయండి. ఎందుకంటే, గురక కూడా పిల్లల్లో ప్రవర్తనలోపాలు తలెత్తడానికి కారణమవుతోందని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్: సుదీర్ఘకాలం పరిశోధించింది. అందుకోసం 910 ఏళ్లున్న 12 వేలమంది పిల్లలను ఎంపిక చేస్తారు. వాళ్ల యవ్వనంలోకి వచ్చేదాకా ప్రతిఏడాది గురక, కాగ్నిటివ్ సామర్థ్యం, ప్రవర్తన వంటి వాటిని అనేక కోణాల్లో పరీక్షి ంచారు. వారానికి మూడు కంటే ఎక్కువసార్లు గురకపెడుతోన్న వాళ్లలో... తరగతులు శ్రద్ధగా వినకపోవడం, ఇతరులతో కలవకపోవడం, భావోద్వేగాలనూ, పంచుకోలేకపోవడం... వంటి లక్షణాలను గుర్తించారట. అయితే జ్ఞాపకశక్తిలోనూ, కాగ్నిటివ్ సామర్థ్యాలలోనూ ఎలాంటి మార్పులూ లేవట. కాబట్టి, పిల్లల ప్రవర్తనలోపాలు ఉంటే వైద్యులను సంప్రదించి గురకకు కారణాలను తెలుసుకోవాలని సూచిస్తున్నారు శాస్త్రవేత్తలు. కొందరు తల్లిదండ్రులు ఈ లక్షణాలను ఏడీహెచ్ అనుకొని పొరబడుతున్నారట కూడా. అందుకే పిల్లల గురకను నిర్లక్ష్యం చేయకుండా నిద్రవేళలు సరిచేయాల్సిన అవసరం లేదని సూచిస్తున్న నిపుణులు. □

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి
★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
★ ముగ్గులు క్లీయర్‌గా, రంగులతో కనిపించాలి.
★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త,
నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన,
హైదరాబాద్- 80.
Gmail: cheli@vaartha.com

# దేవుడి ప్రేమ గొప్పది..



'యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు..ఆయన యందు భయభక్తులు ఉంచువానికి ఏమియు కొదువలేదు, సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు' (కీర్తన 36: 8,9,10). సువార్త పేరుతో క్రైస్తవులు ఇతర మతస్తులను మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తుంటారు. ఆరోపణలే కాదు, దౌర్జన్యాలు, దాడులు, హింసలకు పాల్పడుతున్నారు. చర్చిలపై దాడులు చేస్తూ, వాటిని తగులబెట్టి, ధ్వంసం చేస్తున్నారు. అయినా క్రైస్తవులు దాడులకు ప్రతిదాడులు పూనుకోవడం లేదు. తమపై జరుగుతున్న దాడులను శాంతియుతంగా ఖండిస్తూ, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. సరే, దేవుడి గురించి బోధిస్తూ, ఎవరూ ఎవరినీ బలవంతంగా మతమార్పిడులకు పాల్పడలేరు. తాము నమ్మిన దేవుడిని, మతాన్ని మార్చడం ఎవరితరం కాదు. అయితే యెహోవా దేవుడు, యేసుక్రీస్తు నిజమైన దేవుడని, ఆయన సర్వమానవాళి కోసం మరణించాడని, దృఢంగా విశ్వసించేవారు తప్పనిసరిగా ప్రభువును వెంబడిస్తారు. యేసుక్రీస్తును వెంబడించడం అంటే మతాన్ని స్వీకరించడం కాదు, ఆయనను వెంబడించడం. ఎందుకంటే యేసుప్రభువే మార్గం, సత్యం, జీవమని స్వయంగా ప్రభువే చెప్పారు. యెహోవా ఉత్తముడని రుచి చూడమని దావీదు తన అనుభవాన్ని చెబుతున్నాడు. దేవుడంటే గుడ్డిగా నమ్మడం కాదు. ఆయన ప్రేమను, రక్షణను రుచిచూడమని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. ఆయనను ఆశ్రయిస్తే ఏ కొరత ఉండదు, సమస్యలు ఏవైనా వాటన్నింటిలో నుండి దేవుడే పరిష్కారం చూపుతాడు. ఆయన పరిష్కరించలేని సమస్య అంటూ ఏవీ లేవు. అన్నింటికంటే ఆయన తన ప్రాణాల్ని మనకోసం ఇచ్చాడు. ఈ త్యాగం ఎంతో గొప్పది. మనం సదా తనతో కూడా రాజ్యం ఏలాలని, తనతో ఉండేందుకు మనల్ని తీసుకునేపోయేందుకు మళ్లీ రానై ఉన్నాడు. కాబట్టి దేవుడు ప్రేమ, త్యాగాన్ని రుచి చూడాలి. దేవుడి రాకడ చాలా సమీపంగా ఉంది. ఆయన రాకడకు అన్ని సూచనలు కనిపిస్తున్నాయి. కాబట్టి వ్యర్థమైనవాటిపై మనస్సు ఉంచుకోకుండా, దేవుడిపై మనసు, దృష్టిని పెట్టి, ఆయనను సేవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# నాన్‌వెజ్ బిర్యానీ రుచులు

వేడుక.. పార్టీ.. సంతోష సందర్భం ఏదైనా సందడంతా బిర్యానీదే..కొత్తిమీర, పుదీనా పరిమళాలు.. కమ్మని నెయ్యి సువాసనలు, ఘాటైన మసాలాలు.. ఘుమఘుమలాడే రుచులతో.. వావ్ అనిపించే మటన్, చికెన్, ఫిష్, ప్రాన్స్, బిర్యానీలు మీ కోసం సిద్ధంగా ఉన్నాయి. లాగించేయండి మరి.



## మటన్ బిర్యానీ

**కావాల్సినవి :** మారినేషన్ కోసం: మటన్-కేజీన్నర, అల్లంవెల్లులి ముద్ద-ఒకటిన్నర చెంచా, పసుపు-అర చెంచా, నిమ్మరసం, కారం, పెరుగు-రెండు చెంచాల చొప్పున, గరంమసాలా-చెంచా, ఉప్పు-తగినంత, తరగిన పచ్చిమిర్చి-రెండు, వేయించిన ఉల్లిపాయ ముక్కల కోసం... నూనె-నాలుగు పెద్ద చెంచాలు, ఉల్లిపాయలు-ఏడెనిమిది (సనననగా ముక్కలుగా)

**దమ్ బిర్యానీ కోసం :** బాస్మతి బియ్యం-కెజి, నూనె-చెంచా, నెయ్యి-మూడు పెద్ద చెంచాలు, మసాలాదినుసులు (దాల్చిన చెక్క, ఇలాచీ, బిర్యానీ ఆకులు), కుంకుమపువ్వు కలిపిన పాలు- కొన్ని .



**తయారీ :** వెడల్పాటి గిన్నెలో మటన్, అల్లం వెల్లుల్లి ముద్ద, నిమ్మరసం, పసుపు, కారం, గరం మసాలా, ఉప్పు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి బాగా కలపాలి. దీనికి పెరుగు పచ్చిబొప్పాయి తురుము జత చేయాలి. ఇందులోనే కొత్తిమీర, పుదీనా ఆకులు, వేయించిన ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని దాదాపు ఏడెనిమిది గంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి కాస్త నూనె వేసుకోవాలి. అది వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలను వేసి కరకరలాడే వరకు వేయించాలి. మరోవైపు బియ్యానినన అరగంట నానబెట్టాలి. పొయ్యి వెలిగించి గిన్నె పెట్టి ఎక్కువ మొత్తంలో నీళ్లు పోయాలి. అవి మరిగేటప్పుడు బియ్యం వేసుకోవాలి. కొద్దిగా ఉప్పు జత చేయాలి. మరో పొయ్యి మీద మందమైన అడుగు ఉండే పెద్ద పాత్ర పెట్టి నూనె, నెయ్యి వేసికోవాలి. దీంట్లో గరంమసాలా దినుసులు, మారినేట్ చేసిన మటన్ వేసి అయిదు నిమిషాలు ఉడికించాలి. కొత్తిమీర, పుదీనా, మూడొంతులు ఉడికించిన బియ్యంతోపాటు, కుంకుమపువ్వుపాలు జత చేయాలి. దీనిపై మరోపొర బియ్యం, కుంకుమపువ్వు పాలు పోసి, కొత్తిమీర, పుదీనా, వేయించిన ఉల్లిపాయ ముక్కలు వేసి మూత పెట్టాలి. మూత అంచును గోదుమ పిండితో పూర్తిగా మూసేయాలి. మూతపై ఏదైనా బరువు పెట్టాలి. ఈ గిన్నెను చిన్నమంటపై 45 నిమిషాల నుంచి గంటపాటు ఉడికించాలి. ఆ తర్వాత సర్వింగ్ బౌల్‌లోకి తీసుకుని మరిన్ని వేయించిన ఉల్లిపాయ ముక్కలు ఉడికించిన గుడ్ల2తో గార్నిష్ చేసుకుంటే టేస్టీ టేస్టీ మటన్ బిర్యానీ రెడీ.

## చికెన్ బిర్యానీ

**కావాల్సినవి :** చికెన్ ముక్కలు-కిలో, బాస్మతి-కిలో, వేయించిన ఉల్లిపాయ ముక్కలు-కప్పు, పచ్చిమిరపకాయలు-ఏడెనిమిది, మసాలా దిను సులు-కొన్ని, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్ద, జీలకర్ర ధనియాల పొడి, బిర్యానీ మసాలా, జీలకర్ర పొడి ధనియాల పొడి.

**తయారీ:** ఇప్పుడువేయించిన ఉల్లిపాయ ముక్కలు, కాస్తంత నూనె వేసి మరోసారి కలియబెట్టాలి. దీన్ని గిన్నెలో సమానంగా పరిచి పెరుగు పోయాలి. దీంట్లో మసాలా దినుసులు (బిర్యానీ ఆకు, మిరియాలు, దాల్చి చెక్క, ఇలాచీ, లవంగాలు, జాపత్రి) వేసి గంటపాటు నానబెట్టాలి. వేరొక గిన్నెలో చూపాల్సి బియ్యాన్ని ఇరవై నిమిషాలు నాన ̃బెట్టాలి. స్టవ్ వెలిగించి గిన్నె పెట్టి నీళ్లు పోసి (కప్పు బియ్యానికి నాలుగు కప్పుల చొప్పున) ఉప్పు వేసి మరిగించాలి. ఇందులో షాజీరా వేసి, కాస్తంత నూనె పోయాలి, నీళ్లు మరుగుతున్నప్పుడు బియ్యం వేసి ఓసారి కలపాలి. మూడొంతులు ఉడికిన తర్వాత మంటను చిన్నగా చేసి చిల్లుల గరిటెతో అన్నాన్ని తీస్తూ చికెన్ మిశ్రమంలో పొరలా వేసుకోవలి. దీనిపై వేయించిన ఉల్లిపాయ ముక్కలు కొత్తిమీర, పుదీనా తరుగు, నిమ్మరసం వేసుకోవాలి. దీంట్లో గులాబీ నీళ్లు పోసుకోవాలి. వీటిపై మరోసారి అన్నాన్ని పొరలా వేసుకోవాలి. చివరగా పుదీనా, ఉల్లిపాయ తరుగు, కుంకుమపువ్వు పాలు, నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి అంచులను గోధుమపిండితో పూర్తిగా మూసి, ఏదైనా బరువును పెట్టాలి. మొదట పద్ది నిమిషాలు మంట పెద్దగా, ఆ తర్వాత మరో పదినిమిషాలు మధ్యస్థంగా, చివరికి చిన్నగా పెట్టుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చికెన్ దమ్ బిర్యానీ రెడీ.

## ఫిష్ బిర్యానీ



**కావాల్సినవి :** చేప ముక్కలు-ఏడెనిమిది, బాస్మతి బియ్యం-అరకిలో, టొమాటో ప్యూరీ-చిన్న కప్పు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచాన్నర, వేయించిన ఉల్లిపాయ ముక్కలు-కప్పు కరివేపాకు-రెండు రెమ్మలు, పెరుగు-రెండు చెంచాలు, కారం-పెద్ద చెంచా, పసుపు-పావు చెంచా, గరంమసాలా-చెంచా, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర కొద్దిగా, పచినచమర్చి అయిదారు, నూనె-నాలుగైదు చెంచాలు, మసాలా దినుసులు-కొన్ని, నిమ్మరసం-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత.

**తయారీ :** చేప ముక్కలను శుభ్రం చేసి నిమ్మరసం, పసుపు, ఉప్పు వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి నీళ్ళు పోసి మరిగించాలి. ఈ నీళ్లలో లవంగాలు, ఇలాచీలు, షాజీరా, దాల్చిన చెక్క, ఉప్పు వేయాలి. ఇందులోనే కడిగిపెట్టుకున్న బియ్యాన్నీ వేసి ముప్పావు వంతు వరకు ఉడికించాలి. మరో పాన్ టొమాటో పేస్ట్, అల్లంవెల్లుల్లి ముద్ద, వేయించిన ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు, పెరుగు, ఉప్పు, కారం, పసుపు, గరంమసాలా, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర, పచ్చిమిర్చి ముక్కలు, నూనె, నిమ్మరసం వేసి కలపాలి. ఈ గిన్నెను పొయ్యి మీద పెట్టి చిన్నమంటపై పది నిమిషాలు ఉడికించాలి. కూర నుంచి నూనె బయటకు వచ్చే వరకు ఉడికించాలి. ఆ తర్వాత చేప ముక్కలను వేసి కొన్ని నీళు పోసి అయిదు నిమిషాలు ఉడికించాలి. దీనిపై ముప్పావు వంతు ఉడికించిన అన్నం నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి పావుగంటపాటు చిన్న మంటపై ఉడికించుకోవాలి. అంతే బిర్యానీ రెడీ.

## ప్రాన్స్ బిర్యానీ



**కావాల్సి నవి :** బాస్మతి బియ్య-కప్పున్నర, రొయ్యలు-రెండు కప్పులు, నక్షత్ర పువ్వు- ఒకటి, లవంగాలు-మూడు, మిరాయాలు- నాలుగైదు చెంచాలు, పచ్చిమిర్చి-మూడు, పుదీనా తురుము-రెండు పెద్ద చెంచాలు, అల్లంముక్కలు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగైదు చొప్పున, కొత్తిమీర-కొద్దిగా, నెయ్యి-అరకప్పు, ఉల్లిపాయలు-మూడు (సన్నగా), కుంకుమపువ్వు పాలు-రెండు చెంచాలు, అల్లం ముక్కలు-కొన్ని.

**తయారీ :** పొయ్యి మీద గిన్నె పెట్టి, నీళ్లు పోసి అవి వేడయ్యాక అందులో బాస్మతి బియ్యం, నక్షత్రపువ్వు, లవంగాలు, మిరియాలు, బిర్యానీ ఆకులు, ఉప్పు వేసి ఉడికించాలి. మరొక గిన్నెలో రొయ్యలు, నిమ్మరసం, ఉప్పువేసి కలిపి పెట్టుకోవాలి. బ్లెండర్‌లో పచ్చి కొబ్బరి తురుము, పచ్చిమిరపకాయలు, పుదీనా, కొత్తిమీర, అల్లం, వెల్లుల్లి ముక్కలు వేసి కాసిన్ని నీళ్లు పోసి మెత్తగా బ్లెండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఓ పెద్ద గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో రొయ్యలు వేయించిన ఉల్లిపాయ ముక్కలను వేసి కలపాలి. ముప్పావవు వంతు ఉడికిన అన్యాన్ని నీళ్లు పారబోసి చిల్లుల గిన్నెలో వేసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్‌లో నెయ్యి వేసి వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలను వేసి వేయించాలి. వీటిపై మళ్లీ అనననం, వేయించిన ఉల్లిపాయలు, సన్నగా చీల్చిన అల్లం ముక్కలు, గరంమసాలా వేసుకోవాలి.దీనిపై రొయ్యల మిశ్రమాన్ని వేయాలి. చివరగా మిగిలిన అన్నాన్ని వేసి..దీనిపై వేయించిన ఉల్లపాయ ముక్కలు,గరంమసాలా , అల్లం ముక్కలు కాస్తంత నెయ్యి, కుంకుమపువ్వు పాలు, పుదీనా వేసి మూత పెట్టేయలి. దీన్ని ఇరవై నిమిషాలు మగ్గించాలి. ఆ తర్వాత పొయ్యి కట్టేసి మరో ఇరవై నిమిషాలు గిన్నెను అలాగే ఉంచాలి. అందులోని ఆవిరికి రొయ్యలు పూర్తిగా ఉడికిపోతాయి. □

## ఇవి దాచుకోవలసినవి..

♦ పలు రకాల గృహోపకరణ వస్తువులను కొంటుంటాం. వీటిలో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ వస్తువులు వుంటాయి. ఇటువంటి వస్తువులకు గ్యారంటీ కార్డులు తప్పనిసరిగా ఉంటాయి.

♦ కొన్ని వస్తువులకు గ్యారంటీకాదు. లేకపోయినా తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. తర్వాత ఆ వస్తువు సరిగా పనిచేయకపోయినా మరమ్మత్తు వచ్చినా గ్యారంటీకార్డు లేదా రశీదు వస్తుంది.

♦ ముఖ్యమైన వస్తువులకు వాటిడిజైన్, పనితీరును వివరించే మాన్యువల్స్ కూడా ఇస్తారు. వీటిని వేరేదాచి వుంచాలి. మరమ్మత్తులకు అవసరమైనప్పుడు ఇవి పనికివస్తాయి. □

# ఛాంపియన్స్ ట్రోఫీ సస్పెన్స్‌కు తెర



## హైబ్రిడ్ మోడల్‌లోనే మ్యాచ్‌లు

### ఐసిసి, పిసిబి మధ్య కుదిరిన ఒప్పందం

### ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025 నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకూ తలెత్తిన గందరగోళానికి ఎట్టకేలకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) తెరదించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) షరతులకు ఐసిసి అంగీకరించింది. ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించాలని అధికారికంగా నిర్ణయించింది. ఈ మెగా క్రికెట్ టోర్నీ నిర్వహణకు సంబంధించి ఐసిసి, పిసిబి మధ్య ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం 2026లో భారత్‌లో జరిగే టి20 ప్రపంచ కప్ ఆడేందుకు పాక్ జట్టు భారత్‌కు రావడం లేదు. అంటే టీమ్ ఇండియా మ్యాచ్‌లు వేరే చోట నిర్వహించడం వల్ల పాకిస్థాన్ మ్యాచ్‌లు కూడా వేరే చోట నిర్వహించాల్సి వస్తుంది. ఐసిసితో జరిగిన సమావేశంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించింది. దీనిప్రకారం టీమిండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ టీమ్ ఇండియా ఫైనల్ చేరితే ఆ మ్యాచ్ కూడా దుబాయ్‌లోనే జరగనుంది. అంటే భారత్ పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్ జరిగితే ఆతిథ్య దేశం దుబాయ్ వెళ్లాల్సి ఉంటుంది. హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించాలని ఐసిసి పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు షరతు విధించింది. ఆ క్లాజుకు ఐసిసి కూడా ముందుకొచ్చింది. ఆ నిబంధన ప్రకారం 2026లో భారత్, శ్రీలంక వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న టి20 ప్రపంచకప్‌ను శ్రీలంకలోని కొలంబో వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే, పాకిస్థాన్‌లో భారత జట్టు మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాన్ని కోల్పోయినందుకు పిసిబికి ఎలాంటి పరిహారం ఇవ్వడానికి ఐసిసి నిరాకరించింది. అయితే, 2027 తర్వాత ఐసిసి మహిళల ట్రోఫీని నిర్వహించేందుకు ఐసిసి సుముఖత వ్యక్తం చేసింది. నిజానికి ఇప్పటి వరకు ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటించక పోవడానికి ప్రధాన కారణం భారత్‌పాక్ మధ్య జరిగిన టగ్ ఆఫ్ వార్. ఒకవైపు టీమ్ ఇండియాను పాక్ పంపేందుకు భారత ప్రభుత్వం అంగీకరించక పోగా, మరోవైపు పిసిబి కూడా హైబ్రిడ్ మోడల్‌కు మేం సిద్ధంగా లేమని పట్టుదలగా ఉంది. అయితే ఇప్పుడు టోర్నీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించేందుకు పిసిబి అంగీకరించినందున ఈ టోర్నీ షెడ్యూల్ కూడా త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నెలాఖరులో టోర్నీ ప్రారంభమయ్యే అవకాశంఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుండి మార్చి9వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొంటాయి మరియు ఆ 8 జట్లను 4 జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీస్‌లో గెలిచిన జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది.



## వర్షంతో భారత్, ఆసిస్ మూడో టెస్టు బ్రేక్

### 13.2 ఓవర్ల వద్ద అర్ధంతరంగా ముగిసిన తొలి రోజు మ్యాచ్

**న్యూఢిల్లీ:** టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టుకు వర్షం ఆటంకం కలిగించింది. వరణుడి కారణంగా బ్రిస్బేన్‌లో తొలి రోజుఆట అర్థం తరంగాముగిసిపోయింది. ఇరు జట్లమధ్య గబ్బా మైదానంలో శనివారం మూడో టెస్టు ప్రారంభమైంది. వర్షం కారణంగా టాస్ అలస్యమైంది. తర్వాత కాస్త తెరిపినివ్వడంతో అట మొదలైంది. టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నేపథ్యంలో ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కొత్త బంతితో బరిలోకి దిగాడు. మరో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ సిరాజ్, అకాశ్ దీప్ కూడా వరుస ఓవర్లలో బౌలింగ్ చేశారు. అయితే అస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో 13.2 ఓవర్ల అట ముగిసిన తర్వాత మరోసారి వర్షం అంతరాయం కలిగించింది. దీంతో భోజన విరామం వరకూ అటను వాయిదా వేశారు. కానీ వర్షం మాత్రం తగ్గకపోవడంతో రెండో సెషన్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే అ తర్వాత కూడా ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పేశారు. వర్షం వల్ల మ్యాచ్ కొనసాగే పరిస్థితి లేనందువల్ల అంతటితో తొలి రోజు అటను ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో శనివారం నాటి అట పూర్తయ్యే సరికి అస్ట్రేలియా 13.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా 19 పరుగులు, నాథన్ మెక్స్వీనీ 4పరుగులతో క్రీజులోఉన్నారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామున రెండో రోజు ఆట మొదలు కానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5.20 నిమిషాలకు మొదలై కనీసం 98 ఓవర్ల పాటు, మ్యాచ్ సాగనుంది. ఇక బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా అస్ట్రే లియాతో 5 టెస్టులు అడేందుకు టీమిండియా అక్కడకు వెళ్లింది. ఇందులో కనీసం 4 మ్యాచ్‌లు గెలిస్తేనే రోహిత్ సేన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 ఫైనల్‌కు నేరుగా అర్హత సాధిస్తుంది. ఈ క్రమంలో పెర్త్ టెస్టులో విజయంతో సిరీస్ మొదలు పెట్టిన భారత్, అడిలైడ్లో మాత్రం ఆసీస్ ముందు తలవంచింది. పింక్ బాల్ టెస్టులో మరోసారి కంగారూ జట్టు చేతిలో ఓడిపోయింది. ఫలితంగా ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది.

## వరల్డ్ టూర్ నుండి భారత్ ఔట్

### లీగ్‌తోనే ముగిసిన గాయత్రి-ట్రెసా పోరు

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్-2024 ఫైనల్స్ నుంచి భారత జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ లీగ్ దశలోనే ఇంటి దారిపట్టింది. మొదటిసారి ఈటోర్నీకి అర్హత సాధించిన గాయత్రి-ట్రెసా జంట సెమీ ఫైనల్స్ చేరాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయింది. గ్రూప్ ఎలో భాగంగా చైనాలోని హాంగ్జౌలో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో గాయత్రి-ట్రెసా ద్వయం 17-21, 13-21తో ప్రపంచ నాలుగో ర్యాంక్ జంట, జపాన్‌కు చెందిన నామి మసుయామా-చిహారు షిడా చేతిలో ఓడిపోయింది. గ్రూప్ ఎలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన చెనాకు చెందిన లియు షెంగ్ షు-టాన్ నింగ్, నామి మసుయామా-చిహారు షిడా జోడీలు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మూడో స్థానంలో నిలిచిన గాయత్రి-ట్రెసా జాలీ జోడీకి 32,500 డాలర్లు (భారత్ కరెన్సీలో 27 లక్షల 56 వేల రూపాయల ప్రైజ్ మనీ లభించింది.

## టి20 సిరీస్ ప్రోటీన్ జట్టు కైవసం



### దక్షిణాఫ్రికా చేతిలో 7వికెట్ల తేడాతో పాకిస్థాన్ చిత్తు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో రెండో టి20లో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. పర్యాటక జట్టును 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ క్రమంలో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే పాక్‌తో టి20సిరీస్‌ను 2-0తో ప్రొటీస్ జట్టు కైవసం చేసుకుంది. కాగా మూడు టీ20, మూడు వన్డే, రెండు టెస్టులు ఆడేందుకు పాకిస్థాన్ క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా దర్బన్ వేదికగా జరిగిన తొలి టి20లో దక్షిణాఫ్రికా 11 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై గెలిచింది. ఈ క్రమంలో సెంచూరియన్ వేదికగా రెండో టి20లో ఇరుజట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లలో కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 11 పరుగులు చేసి విఫలం కాగా, సయీమ్ ఆయుబ్ అద్భుత ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. మొత్తంగా 57 బంతులు ఎదుర్కొన్న ఆయుబ్ 11 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 98 పరుగులు సాధించి ఆఖరి వరకూ అజేయంగా నిలిచాడు. మిగతా వాళ్లలో వన్‌డౌన్ బ్యాటర్ బాబర్ ఆజం 20 బంతుల్లో 31 పరుగులు, ఆరోస్థానంలో వచ్చిన ఇర్ఫాన్‌ఖాన్ 16 బంతుల్లో 30 చేసి రాణించారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో పాకిస్థాన్ 5 వికెట్లు నష్టపోయి 206 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మన్ 2 వికెట్లు, డయాన్ గాలియెమ్ 2 వికెట్లు తీయగా, జార్జ్ లిండే ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఇక పాక్ విధించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. పాక్ యువపేసర్ జహన్‌బాద్ ఖాన్ ఓపెనర్ రియాన్ రికెల్టన్‌ను రెండు పరుగుల వద్ద పెవిలియన్‌కు పంపాడు. వన్‌డౌన్ బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్ 12 పరుగులను కూడా తక్కువ స్కోరుకే పరిమితం చేశాడు. అయితే, మరో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ విధ్వంసం ముందు పాక్ బౌలర్లు తలవంచకతప్పలేదు. రీజా 63 బంతుల్లోనే 7 ఫోర్లు, 10 సిక్స్‌ల సాయంతో ఏకంగా 117 పరుగులు సాధించాడు. ఇక రీజాకు తోడుగా రాసీ వన్ డెర్ డసెన్ మెరుపు ఇన్నింగ్స్ 38 బంతుల్లో 66 పరుగులతో అజేయంగా నిలిచాడు. ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్ రీజా విధ్వంసకర సెంచరీ, డసెన్ ధనాధన్ బ్యాటింగ్ కారణంగా దక్షిణాఫ్రికా 19.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

## హైదరాబాదీ స్టార్ పేసర్‌పై వేటు


### భారత టి20, వన్డేలో చోటు దక్కని అరుంధతీ రెడ్డి



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ నేపథ్యంలో భారత మహిళల జట్టు ఎంపికలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నిలకడగా ఆడుతున్న హైదరాబాద్ పేసర్ అరుంధతీరెడ్డిపై సెలక్షన్ కమిటీ వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది. కాగా సొంతగడ్డపై భారత్-వెస్టిండీస్ మహిళల జట్టుతో టి20, వన్డే సిరీస్ ఆడనున్న తరుణంలో అనుభవజ్ఞురాలైన అరుంధతీరెడ్డిని తప్పించారు. రెండు ఫార్మాట్లలోనూ ఆమెకు ఉద్వాసన పలకడం గమనార్హం. నిజానికి జట్టులో చోటు కోల్పోయేంత పేలవంగా ఆమె ప్రదర్శన అయితేలేదు. కుదురుగా బౌలింగ్ చేస్తున్న ఆమె వికెట్లు లేదంటే పరుగుల కట్టడితో ఆకట్టుకుంటోంది. అయినప్పటికీ వేటు వేయడం గమనార్హం. ఇక విండీస్ సిరీస్ నేపథ్యంలో భారత జట్టులో ముగ్గురు కొత్త ముఖాలకు చోటిచ్చారు. ప్రతిక రావల్, తనూజ కన్వర్‌లను తొలిసారి వన్డే జట్టులోకి తీసుకోగా, నందిని కశ్యప్, రాఘవి బిస్త్‌లను తొలిసారి టి20 జట్టులోకి ఎంపిక చేశారు. ఈ రెండు జట్లకు రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ముందుగా భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ జరుగుతుంది. నవీ ముంబైలోని డీవైపాటిల్ స్టేడియంలో ఈ నెల 15, 17, 19 తేదీల్లో టి20 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం వడోదరలో ఈ నెల 22, 24, 27 తేదీల్లో మూడే వన్డేల సిరీస్ జరుగుతుంది. ఇక ఈ రెండు సిరీస్‌లకు షఫాలీ వర్మను కూడా ఎంపిక చేయలేదు.

## గ్లోబల్ రిచ్ ఫ్యామిలీస్ వీళ్లే !

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రపంచంలోని 25 సంపన్న కుటుంబాల లిస్టును బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసింది. ఈ యేడాది వీరి సంపద రూ.34.5 లక్షల కోట్లు పెరిగింది. కన్స్యూమర్ రిటైల్ కంపెనీ వాల్‌మార్ట్ నడుపుతున్న వాల్టన్ కుటుంబం ఈ లిస్టులో టాప్లో ఉంది. అయితే గతేడాది రెండో స్థానంలో ఉండగా ఈ కుటుంబం మొత్తం సంపద విలువ రూ.36.7 లక్షల కోట్లు. గతేడాది కంటే రూ.14.6 లక్షలకోట్లు ఎక్కువ. యుఎఇ, ఖతార్ రాజ కుటుంబాలు ఈ లిస్టులో రెండు ఇంకా మూడోస్థానాల్లో ఉన్నాయి. ఈ లిస్టులో 8.45 లక్షల కోట్ల మొత్తం సంపద విలువతో భారతీయ వ్యాపార వేత్త, బిలియనీర్, అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుటుంబం 8వస్థానంలో ఉంది. ఇండియాకి చెందిన మిస్త్రీ కుటుంబం రూ.3.5లక్షల కోట్లతో 23వ స్థానంలో నిలిచింది. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఈ కుటుంబానికి చెందిందే. ప్రపంచంలోని టాప్ 25 సంపన్న కుటుంబాల మొత్తం సంపద రూ.211 లక్షల కోట్లు. గత కొన్ని సంవత్సరాలుగా 70 కంటే ఎక్కువ కుటుంబాలు ఈ లిస్టులో టాప్ 25 కుటుంబాలలో చేరాయి. వాల్టన్ కుటుంబం: 1950లో సామ్ వాల్టన్ అమెరికాలో ఫైవ్ అండ్ డైమ్ స్టోర్లను ప్రారంభించాడు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 10,600స్టోర్స్ ఉన్నాయి. వాల్‌మార్ట్‌లో46వాటా ఉంది. ఫ్రాన్స్‌కు చెందినహెర్మేస్ కుటుంబం: ప్రపంచంలో నాల్గవ అత్యంత సంపన్న కుటుంబం.



వీరికి ఒక ఫ్రెంచ్ లగ్జరీఫ్యాషన్ కంపెనీఉంది. 1837లో థియరీ హెర్మేస్ గుర్రపు బ్రీడల్స్ తయారు చేసే వ్యాపారాన్ని ప్రారంభించారు. మార్స్ కుటుంబం: పోలియోతో బాధపడుతున్న ఫ్రాంక్ మార్స్ 1902లో క్యాండీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ బిజినెస్ మిల్కీ వె, స్నికర్స్ బార్‌కు ప్రసిద్ధిచెందింది. ఇప్పుడు ప్రపంచంలోని ఈ 7వ అత్యంత సంపన్న కుటుంబం దృష్టి పెంపుడుజంతువుల ఉత్పత్తులపై ఉంది. అంబానీ కుటుంబం: ధీరూభాయ్‌అంబానీ 1955లో రిలయన్స్ కమర్షియల్‌కార్పొరేషన్ కంపెనీని స్థాపించారు. వెస్టర్న్ దేశాలకు సుగంధ మసాలాలు ఎగుమతి చేసే వ్యాపారాన్ని ప్రారంభించారు. నేడు రిలయన్స్‌కి టెలికాం, పెట్రోలియం, రిటైల్ సహా ఇతర వ్యాపారాలు ఉన్నాయి. అంబానీ కుటుంబం సంపద భారతదేశ జిడిపి 10%, కుటుంబ వ్యాపారాలు 2024 సెప్టెంబర్‌లో విడుదల చేసారు. దీని ప్రకారం అంబానీ కుటుంబం మొత్తం విలువ రూ.25.75 ట్రిలియన్లు, అంటే భారతదేశ జిడిపిలో 10%. బార్‌క్లేస్‌హురున్ ఇండియా నివేదిక ప్రకారం, రిలయన్స్ఇండస్ట్రీస్ కుటుంబ వ్యాపార సామ్రాజ్యం ఇంధనం, రిటైల్ అండ్ టెలికాం రంగాలలో విస్తరించి ఉంది.

## ఆధార్ గడువు మరోసారి పొడిగింపు

**ముంబై, డిసెంబరు 14:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగియనున్న వేళ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరో మారు పెంచుతున్నట్లు ఉదయ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 2025 జూన్ 14 వరకు అంటే ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. దీనితో ఆధార్ కార్డులో చిరునామాను వెంటనే మార్చుకునే వారు ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోండి. యూఐడీఏఐ నిబంధనల ప్రకారం ప్రతి పదేళ్లకో సారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. దీని కోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు మై ఆధార్ పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచిత గడువు ముగిశాక ముందులాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీతో లాగిన్ అయిన వెంటనే మీ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అందులోని వివరాలన్నీ సరైనవో, కాదో చెక్ చేసుకోండి. ఒకవేళ వీటిలో సవరణ ఉంటే



చేయాలి. లేదా ఉన్న వివరాలను వెరిఫై చేసుకొని నెక్స్‌పై క్లిక్ చేయాలి. తర్వాత కనిపించే డ్రాప్ డౌన్ జాబితా సాయంతో డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్ చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేయాలి. 14 అంకెల అప్డేట్ రిక్వెస్ట్ నంబర్ వస్తుంది. దీని ద్వారా అప్డేట్ స్టేటస్ ఎక్కడివరకు వచ్చిందో దానికి చెక్ చేసుకోవచ్చు.

## ఎస్‌బిఐ వడ్డీరేట్ల సవరణ

**ముంబై, డిసెంబరు 14:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. వివిధ రుణాలకు ప్రామాణికంగా తీసుకునే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెంటింగ్ (ఎంసిఎల్ఆర్) రేట్లను సవరించినట్లు తెలిపింది. సవరించిన కొత్త రేట్లను డిసెంబర్ 15, 2024 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఈ కొత్త రేట్లు జనవరి 15, 2025 వరకు అమలులో ఉంటాయని తెలిపింది. వడ్డీరేట్లలో కీలక మార్పులు వివిధ రుణాలపై వడ్డీ రేట్లలో మార్పులకు కారణం కావచ్చు. అందులో హోమ్ లోన్స్, పర్సనల్ లోన్స్ వంటివి సైతం ఉంటాయి. ఆ వివరాలు తెలుసుకుందాం. ఎస్‌బీఐ లెండింగ్ రేట్లను అన్ని టెన్యూర్లపై ఎలాంటి మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగిస్తోంది. ఎస్‌బిఐ ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్, నెలరోజుల ఎంసీఎల్ఆర్ రేటు ప్రస్తుతం 8.20 శాతంగా ఉంది. ఇక మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.55 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.90 శాతంగా ఉన్నాయి. ఆటో రుణాలకు లింక్ అయి ఉండే యేడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ రేటు 9 శాతంగా ఉంది. రెండేళ్లు, మూడేళ్ల ఎంసీఎల్ఆర్ రేట్లు వరుసగా 9.05 శాతం, 9.10 శాతంగా ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే పర్సనల్ లోన్లు రెండేళ్ల ఎంసీఎల్ఆర్ రేటుతో లింక్ అయి ఉంటాయి. ఈ ఎంసీఎల్ఆర్ రేటు ఆధారంగానే ఎస్‌బీఐ లోన్ వడ్డీరేట్లను లెక్కిస్తారు. ప్రస్తుతం రెండేళ్ల ఎంసీఎల్ఆర్ రేటు 9.05 శాతంగా ఉంది. ఈ రేటు కన్నా తక్కువకు పర్సనల్ లోన్స్ ఇచ్చేందుకు అవకాశం లేదు. ఆపైన క్రెడిట్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ, రుణమొత్తం, టెన్యూర్ వంటి కీలక అంశా లను పరిగణనలోకి తీసుకుని ఎంత వడ్డీ రేటుకు లోన్ ఇవ్వాలని బ్యాంక్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం ఎంసీఎల్ఆర్ రేటులో మార్పు చేయలేదు కాబట్టి రుణాల వడ్డీ రేట్లలోనూ ఏ మార్పులు ఉండవు. ఇఎంఐలు సైతం పెరగడవు. ప్రస్తుతం చెల్లిస్తున్న ఇఎంఐలనే చెల్లించాల్సి ఉంటుంది.




## ఐపిఒకు ఎన్ఎసిడిఎసి ఇన్‌ఫ్రా

**ముంబై, డిసెంబరు 14:** ఎన్ఏసీడీఏసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఐపీవోకు రానుంది. కొత్తగా ఐపీవోపై బెట్టింగ్ వేయాలనుకుంటున్న వారికి ఇది ఒక శుభ సమయంగా చెప్పుకోవచ్చు. ఎస్ఎమ్ఈ కేటగిరీలో వస్తున్న ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.10.01 కోట్లను కమీకరించాలని చూస్తోంది. ఇందుకోసం కంపెనీ 28.6 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయిస్తోంది. ఈ క్రమంలో షేరుపై దాదాపు 60శాతం ప్రీమియం ధర పలుకుతోంది. అంటే కంపెనీ షేర్లు ఒక్కోటి లిస్టింగ్ రోజున రూ.56 వద్ద జాబితా అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఇష్యూ గరిష్ఠ ప్రైస్ బ్యాండ్ ధరపై ఒక్కో షేరుకు రూ.21 ప్రీమియం పలుకుతోంది.

కంపెనీ ఐపీవో డిసెంబర్ 17 నుంచి డిసెంబర్ 19 వరకు బెట్టింగ్ వేసేందుకు దరఖాస్తుదారులకు అందుబాటులో ఉండనుంది. అలాగే షేర్ల అలాట్మెంట్ డిసెంబర్ 20న, కంపెనీ షేర్ల లిస్టింగ్ డిసెంబర్ 24న ఉండనుందని తెలుస్తోంది. కంపెనీ షేర్లు బీఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో లిస్టింగ్ కోసం వస్తోంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.3335గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 4000 షేర్లుగా ఉంచింది. దీంతో సాధారణ ఇన్వెస్టర్లు కనీసం ఒకలాట్ కొనుగోలు చేయటానికి రూ.1.40 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రేమార్కెట్లో ఐపీవో ఓపెన్ కావటానికి ముందుగానే షేర్ రికార్డు ర్యాలీని చూస్తోంది. ఒక్కో కంపెనీ ప్రమోటర్లుగా ఉన్న హేమంత్ శర్మ, ఉమా శర్మ, ఆశిష్ సక్సేనాకు 95.9 శాతం వాటాను హోల్డ్ చేస్తుండగా.. ఐపీవో లిస్టింగ్ తర్వాత ఇది 67.13 శాతానికి తగ్గనుంది. ఈ క్రమంలో కంపెనీ రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం, క్యూఐబీలకు 50 శాతం, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం షేర్లను రిజర్వు చేసింది.




## వాణిజ్యం

## జెఎస్‌డబ్ల్యూ నుంచి భూషణ్ స్టీల్‌కు వాటాల బదలీ

**ముంబై, డిసెంబరు 14:** సుప్రీం కోర్టు ఆమోదం మేరకు భూషణ్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్‌కు చెందిన రూ.4,025 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్రేట్(ఈడీ) జేఎస్‌ఐబ్ల్యూ స్టీల్‌కు అందజేసింది. దీనికి సంబంధించి ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ తాజా వివరాలు. ఎన్‌సీఎల్ ఆమోదం మేరకే జేఎస్‌క్యూబ్ల్యూ స్టీల్ కంపెనీలో మేజర్ వాటాలు కొనుగోలు చేసినట్లు గుర్తించడంతో ఆస్తులు అందజేస్తున్నట్లు గుర్తించారు. ఏ బ్యాంకు రుణ చెల్లింపుల్లో మోసం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలపై 2019లో భూషణ్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్‌పై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఈ) కింద ఆస్తులను జప్తు చేసింది. అంతకుముందు నెలలో ఆ రుణాలు చెల్లించలేక కంపెనీ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఆ సమయంలో భూషణ్ పవర్ అండ్ స్టీల్ సమస్యకు సంబంధించి జీఎస్ ఐబ్ల్యూ స్టీల్ పరిష్కార ప్రణాళికను ఎస్సీఎల్ ఆమోదించింది. తర్వాత ఈడీ ఆస్తులను జప్తు చేసింది. ఎన్సీఎల్ ఆమోదంతోనే కంపెనీలో వాటాను చేజిక్కించుకునేందుకు బిడ్ వేసినట్లు సుప్రీం కోర్టులో జేసీడబ్ల్యూ స్టీల్ స్పష్టం చేసింది. విచారణ జరిపిన కోర్టు ఇటీవల ఆమోదం తెలిపింది. జీఎస్‌డబ్ల్యూ స్టీల్‌ను 1982లో సజ్జన్ జిందాల్ స్థాపించాడు. జిందాల్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ (జిస్కో), జిందాల్ విజయనగర్ స్టీల్ లిమిటెడ్ (జేవీఎస్ఈఎల్) కలిసి జిందాల్ స్టీల్‌గా ఏర్పడ్డాయి. ఈ కంపెనీ యూఎస్‌లో ఏటా 35.7 మిలియన్ టన్నుల (ఎంటీపీఏ) ఉత్పత్తి కలిగి ఉంది. దీని అతిపెద్ద తయారీ యూనిట్ కర్ణాటకలోని విజయనగరంలో ఉంది. ఇది దేశంలోనే అతిపెద్ద సింగిల్ లొకేషన్ ఉక్కు ఉద్పోత్తి కేంద్రం.



## 3 బైక్‌లకు హీరో మోటోకార్ప్ గుడ్‌బై

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ హీరో మోటోకార్ప్ మూడు మోటార్ సైకిళ్లకు గుడ్‌బై చెప్పింది. 200 సిసి కేటగిరీలో రెండు, కమ్యూటర్ సెగ్మెంట్‌లో ఒక బైక్ ఉత్పత్తిని నిలిపివేసింది. 200సిసి సెగ్మెంట్‌లో ఎక్స్‌ట్రీమ్ 200ఎస్ 4వితో పాటు, హీరో ఎక్స్ పల్స్ 200టి హీరోగుడ్‌బై చెప్పింది. ఒకప్పుడు స్ప్లెండర్‌తో సమానంగా ఆదరణకు నోచుకున్న పాపులర్ బైక్ అయిన ప్యాషన్ ఎక్స్‌టెక్‌ను కూడా ఆపేసింది. మెరుగైన విక్రయాలు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు వెబ్‌సైట్‌లోనూ ఆయా మోడళ్లను తొలగించింది. హీరో మోటోకార్ప్ 200సిసి సెగ్మెంలో ఎక్స్‌పల్స్ 200 4వి, ఎక్స్‌పల్స్ 200టి, ఎక్స్‌ట్రీమ్ 200ఎస్ 4విని విక్రయిస్తోంది. ఇందులో ఎక్స్‌పల్స్ 200 4వి మినహా మిగిలిన రెండు బైక్స్‌ను హీరో నిలిపివేసింది. దీంతో ఈ సెగ్మెంట్‌లో ఎక్స్‌పల్స్ 200 4వి మాత్రమే అందుబాటులో ఉంది. దాన్ని కూడా త్వరలోనే ఆపేసే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దాని స్థానంలో 210 సిసిలో కొత్త ఎక్స్ పల్స్‌తో రీప్లేస్ చేస్తారని తెలుస్తోంది. ఇక కమ్యూటర్ సెగ్మెంట్‌లో ప్యాషన్ ఎక్స్‌టెక్‌ను హీరో నిలిపివేసింది. ఈమోడల్ డ్రమ్, డిస్క్ వేరియంట్లో లభిస్తోంది. 113సిసి ఇంజిన్ కలిగిన ఈ బైక్, 4 స్పీడ్ గేర్‌బాక్స్ లతో బడ్జెట్ ఫ్రెండ్లీ మోటార్ సైకిల్‌గా గుర్తింపు పొందింది. అయితే ప్యాషన్ పేరుతో భవిష్యత్‌లో కొత్తగా ఏవైనా బైక్‌లు తీసుకొస్తారో, లేదో వేచిచూడాలి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.